విద్య సమాజ మార్పుకు, అభివృద్ధికి తోడ్పడుతుంది. విద్య శాస్త్రీయ, లౌకిక, మానవీయ ప్రజాస్వామ్య విద్య అయితే ఆర్థిక అసమానతలతోపాటు సమాజంలోని అన్ని రకాల అసమానతలను వర్గ, కుల, లింగ, ఆధిపత్యం తొలగించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. అంతటి కీలక రంగాన్ని ప్రాధాన్యతరంగంగా గుర్తించి బడ్జెట్ కేటాయింపులు చేయాలి. కానీ ప్రభుత్వాలు విద్యారంగానికి అవసరమైన మేరకు నిధులు కేటాయించడం లేదు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్‌లో ఫిబ్రవరి 8న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగింది. దేశ ప్రగతికి దోహదపడే, అత్యంత కీలకమైన విద్యారంగానికి ప్రాధాన్యతనిచ్చి బడ్జెట్ కేటాయింపులు చేయాల్సిన అవసరం ఉంది. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అట్టి విషయాన్ని విస్మరించి కేటాయింపులు చేయడం ఆశ్చర్యకరం. ముఖ్యంగా విద్యారంగంలో గతప్రభుత్వం పదేళ్లలో ఏఒక్కరోజూ కూడా విద్యారంగంపై సమీక్ష చేయకుండా అలక్ష్యం చేయడంతో విధ్వంసం కొనసాగింది. గతప్రభుత్వం విద్యకు సరైన నిధులు విధానపరంగా కేటాయించకుండా క్రమంగా తగ్గిస్తూ వచ్చింది. రాష్ట్ర బడ్జెట్లో 2014-15లో 10.8శాతం కేటాయింపులు జరగగా 2023-24లో 6.7శాతానికి పడిపోయింది. దీంతో నాణ్యమైన విద్యకొరవడింది. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి కుంటుపడింది. ప్రభుత్వ విద్యపట్ల, ఉపాధ్యాయుల పట్ల ఏవ భావంతో నిరంకుశ వైఖరి ఉండటంవల్ల విద్యారంగంలో సమస్యలు పేరుకుపోయాయి. అటువంటి పరిస్థితుల్లో మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య అని మహాత్మా జ్యోతిబాపూలే చెప్పినట్లు విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని రాష్ట్ర బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన నూతన ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే పయనిస్తూ 2,75,891 కోట్ల ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో కేవలం21,389 కోట్లు కేటాయించి 1.18 శాతం స్వల్పపెరుగుదలతో సరిపెట్టడంతో ఇచ్చినహామీలు తుంగలో తొక్కడమే అవుతుంది. ప్రజలందరికీ నాణ్యమైన విద్యను అందించాలని సమాన విద్యను అందిస్తూ అంతరాలు లేనివిద్య ప్రజల హక్కు, ప్రభుత్వ బాధ్యత అని పోరాడిన మహనీయులు చూపిన వెలుగులో ప్రయాణిస్తామని ఆదర్శాలు వల్లేవేస్తూ, అందుకు తగ్గట్టుగా బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం, గత పది యేళ్ల నుండి పాలకుల నిర్లక్ష్యవైఖరికి గురైన విద్యారంగం అభిమానులను ఉద్యోగులను నిరాశపరిచింది. ప్రాథమిక విద్య నుండి యూనివర్సిటీ విద్యవరకు గల అన్ని విద్యాసంస్థలలోబోధన బోధనేతర, పర్యవేక్షక సిబ్బంది ఖాళీలు ఇబ్బడిముబ్బడిగా ఉండటం, భౌతిక వసతుల లేమితో కొట్టుమిట్టాడుతుండటం, కనీసం టాయిలెట్ వసతులు కూడా కరవవడం మూలంగా విద్యార్థినీలు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కావు. అరకొర వసతులతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదివే సంక్షేమ హాస్టళ్లలో మధ్యాహ్నభోజన పథకంలో యూనివర్సిటీలలో, ప్రతిష్టాత్మకంగా ఏర్పరిచిన బాసర వంటి ఐఐటి సంస్థలలో కూడా, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించకపోవడంతో పలురకాల ఇబ్బందులతో వేలాదిమందివిద్యార్థులు ఆస్పత్రులపాలవడం, అనారోగ్య కారణాలతో దీర్ఘకాలిక వ్యాధుల పాలవడం బాధాకరం. ఇటువంటి ఇబ్బందులన్నీ నూతన ప్రభుత్వరాకతో తొలగిపోతాయని ఆశించిన వారికి ఆశాభంగమే కలిగింది. గతప్రభుత్వం హయాంలో విద్యాభివృద్ధికి అంతగా కృషి జరగకపోగా, అందులో పనిచేసే ఉద్యోగులను పాలక విధానాలు అనేక ఇబ్బందులకు గురిచేశాయి. 317 జీవో తీసుకురావడంతో ఉద్యోగుల స్థానికతకు పాతర వేసి వేలాది కుటుంబాలను విచ్ఛిన్నం చేయడం జరిగింది. దాదాపు 1,20,000 మందిపైగా ఉద్యోగుల జీవితాలను ప్రభావితం చేసిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిస్టంను రద్దు చేసే అవకాశం ఉన్నా చేయకపోవడంవల్ల రిటైర్ అయి,



చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలను వీధిన పడవేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుమేరకు కామన్ సర్వీస్ రూల్స్ అమలుచేసి రెగ్యులర్‌గా బదలీలు పదోన్నతులు చేపట్టకపోవడం మూలంగా, నియామకం పొందినకాలం నుండి రిటైర్ అయ్యేనాటికి కూడా పదోన్నతి పొందకుండా వేలాదిమంది ఉపాధ్యాయులు రిటైర్‌అయ్యారు. ఉపాధ్యాయులకు ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్, సెరెండర్లీ లీవ్, మెడికల్ రియింబర్స్‌మెంట్, టిఎస్‌జిఎల్‌ఐ లోన్లు, రిటైర్ అయిన తర్వాత రావాల్సిన బెనిఫిట్స్, కరవుభత్యం, పిఆర్సీ ఏరియర్స్‌లాంటి చెల్లింపులన్నీ సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉండటం మూలంగా ఆర్థికఇబ్బందులకు గురై మానసిక ఆందోళనలతో పనిచేస్తున్న దుస్థితి నెలకొంది. కాంట్రాక్టు పదమే ఉండొద్దని ఆ పద్ధతిని పూర్తిగా ఎత్తివేస్తామని ప్రగల్బాలు పలికిన గత ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగించి కనీస వేతనం అమలు చేయకుండా, వాటిని కూడా నెలవారీగా అందించకుండా వేతనాల కోసం రోడ్డెక్కిన విధానాన్నిగల పది సంవత్సరాలుగా చవిచూస్తున్నాం. సకాలంలో వేతనాలు చెల్లించడానికి నూతన ప్రభుత్వం ప్రయత్నిస్తుండటం, ప్రజలు ముఖ్యంగా రైతుల సంక్షేమం కోసం, పేదల ఇంటి నిర్మాణం కోసం మేనిఫెస్టోలో చెప్పినవిధంగా ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నవిధానం ఆహ్వానించదగ్గదే అయినా ప్రభుత్వం ఏర్పడి రెండునెలలు పూర్తికావస్తున్నా విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయులు సంక్షేమానికి ఎటువంటి సమీక్ష జరపకపోవడం మూలంగా, నూతన బడ్జెట్లో ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేయకపోవడం మూలంగా ఉపాధ్యాయ వర్గాల్లో ఆందోళన తలెత్తుతుంది. గురుకుల పాఠశాలలు సరైన సిబ్బంది లేకుండా, వసతులు సమకూర్చకుండా ప్రైవేట్ అద్దె బిల్డింగ్లలో నాగమేఘాల మీద దాదాపు వెయ్యి గురుకుల పాఠశాలలు ప్రారంభించామనిగొప్పలు చెప్పుకున్న క్షేత్రస్థాయిలో పడేఇబ్బందులు నివారించడంలో విఫలం చెందింది. లక్షలాదిమంది చదివే ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ప్రయత్నం చేయకుండా కొద్దిమందికే ప్రయోజనం చేకూర్చే గురుకుల పాఠశాలలను ఏర్పరిచినట్టే నూతనప్రభుత్వం కూడా 500తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొనడం అంతరాల విద్యకు ఆజ్యంపోసినట్టే. గత పదిసంవత్సరాలుగా విద్యారంగంపాలక విధానాలతో సంక్షోభంలోకి నెట్టివేయబడింది. ఆ సంక్షోభం నుండి బయటపడవేసేందుకు విద్యారంగ అభివృద్ధికి చిత్తశుద్ధితో ఇచ్చిన హామీ మేరకు నిజంగా ప్రగతిని కాంక్షించే ప్రభుత్వమైతే ప్రజలందరికీ మెరుగైన గుణాత్మక విద్యను అందించాలనుకుంటే తక్షణమే విద్యారంగాన్ని సమీక్షించి భవిష్యత్తు విద్యావిధానాన్ని రూపొందించడానికి విద్యా రంగ మేధావులతో, విద్యార్థి ఉపాధ్యాయసంఘాలతో చర్చించిరాష్ట్ర విద్యాకమిషన్ ఏర్పరచాలి. ఉన్నత విద్యను పటిష్ట పరిచేందుకు 11యూనివర్సిటీల నిర్వహణకు కేవలం 500 కోట్లు కేటాయించడం ఏమూలకు సరిపోవు. గత పాలక ప్రభుత్వం ఒక రకమైన కక్షసాధింపుతో యూనివర్సిటీ విద్యను కునారిల్లింపచేసింది. మేధోమథనం జరిగే విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ఒక్కోయూనివర్సిటీకి కనీసం వెయ్యికోట్లు కేటాయించి పూర్వపు వైభవంతీసుకురావాల్సిన అవసరం ఉంది. పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు 5500 కోట్లు విడుదల చేయాలి. ప్రాథమిక విద్యను, ఇంటర్ విద్యను నాణ్యంగా అందించేందుకు ఖాళీలనుభర్తీచేయాలి. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల సంక్షేమానికి తక్షణచర్యలు తీసుకోవడానికి నిలిచిపోయిన బదలీల పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించి తదుపరి ఖాళీలను భర్తీచేయడానికి చకోరపక్షులలా ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కోసం డిఎస్సీ నిర్వహించాలి. గత ప్రభుత్వ పాలకుల ఆర్థికక్రమశిక్షణ రాయితీతో ఆర్థికవ్యవస్థ విచ్ఛిన్నమవడంవల్ల దానిని గాడినపెట్టే ప్రయత్నంలో నూతనప్రభుత్వంఉన్నను, ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను హామీలను చిత్తశుద్ధితో నెరవేర్చవలసిన బాధ్యత పాలకులపైఉన్నది. రాష్ట్రం ప్రగతిపదంలో నడవాలంటే విద్యారంగ అభివృద్ధి అవశ్యకం. అదేవిధంగా వైద్యం పేదలకు భారంగా మారుతున్నకాలంలో రాష్ట్రబడ్జెట్లో ఎనిమిది శాతం నిధులు కేటాయించాలని వైద్యరంగ నిపుణులు చెబుతుండగా అందుకు విరుద్ధంగా గత యేడాదికన్నా 661కోట్లు తక్కువగా కేటాయించడం ఇబ్బందికరం. ప్రజారోగ్యాన్ని ప్రజావిద్యను బలోపేతం చేయడానికి తక్షణమే నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. విద్యవైద్యాన్ని ప్రాధాన్యతరంగాలుగా గుర్తించి రాష్ట్రబడ్జెట్లో విద్యకు 30శాతం, వైద్యానికి ఎనిమిదిశాతం నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల ఉపాధి కల్పనకు సమగ్ర అభివృద్ధికి పక్కాప్రణాళిక రూపొందించి, హేతుబద్ధంగా అమలుచేసి అందరికీ సమాన అవకాశాలు, సామాజిక న్యాయం అందించే భరోసాను కలిగించినప్పుడే కొందరి కోసం కాదు అందరూ బతకాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ●



ధైర్యం అన్నదే అసలయిన సంపద. ధైర్యం కోల్పోయినట్లయితే అన్నీ కోల్పోతాం.

జేమ్స్ చెర్రీ



నిశ్చయించుకున్న పనికి నీళ్లు నమలడం కార్యవాది లక్షణం కాదు.

రోజర్

# ప్రజావాక్కు



## చట్టబద్ధత కల్పించాలి

**హరిత విప్లవ** పితామహుడుఎంఎస్ స్వామినాథన్ భారత దేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్న అవార్డును కేంద్ర ప్రభుత్వం ఆలస్యంగాప్రకటించడం బాధాకరం. రైతుల కోసం వ్యవసాయరంగంలో అనేక పరిశోధనలు చేసి అధికదిగుబడులు వచ్చేవిధంగా అహర్నిశలు కష్టపడి ఎన్నో సేవలను అన్నదాతలకు అందించాడు. వ్యవసాయ రంగానికిఆయనచేసిన సిఫారసులను, సూచనలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రస్తుతం అమలు చేయడంలేదు. రైతులు పంటలు సాగు చేయడానికి వేసే విత్తనాల దగ్గర్నుంచి మొదలు కూలీలఖర్చు, ఎరువుల ధరలుప్రతియేడూ పెరుగుతున్నాయే కానీ తగ్గడం లేదు. దీనికితోడు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గుర్తింపుకోసం, అవార్డుల కోసం కాకుండా దేశ ప్రజల శ్రేయస్సు కోసం పని చేసిన వారికి పురస్కారాలు ప్రకటించిప్రభుత్వాలు చప్పట్లుకొట్టి చేతులు దులుపుకోకుండావారిఆశయాలు అమలుకుకృషి చేయాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## నిరుద్యోగుల వెతలు తీర్చాలి

**డిఎస్సీ** అంటే డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిషన్. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రిక్రూట్మెంట్‌లు, కాంట్రాక్టు పద్ధతిలో, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తూ ఉన్నాయి. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా లక్షల్లో విలేజ్, వార్డ్ సెక్రటరీ పోస్టులను ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిది. డిఎస్సీ అంటే కేవలం టీచర్ల రిక్రూట్మెంట్ అనుకునే భ్రమలో నిరుద్యోగులు ఉండడం చాలాశోచనీయం. ఆరువేల టీచర్ల పోస్టులకు దాదాపు మూడు లక్షల మంది పోటీపడడం చాలా ఆశ్చర్యాన్ని కలుగచేస్తూ ఉన్నది. ప్రభుత్వం టీచర్ పోస్టులు అంటే అంత క్రేజ్ మరి ఎందుకో అర్థంకావడం లేదు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## గోహింస మహాపాపం

**గోమాత** దైవ స్వరూపం. ఉదయాన్నే గోదర్శనం మిక్కిలి శుభప్రదమైనది. అందువలన పెద్దలు గోసంరక్షణ చేస్తూ ఉదయాన్నేగోవునుచూసి తృప్తిపడుతుంటారు. భూ మాత లాగా ఆవు కూడా ఎంతో శాంతమైనది. మనం దాన్ని కొట్టి సాధించినా పాలుఇవ్వడం మానదు. గోమా త విలువను గ్రహించిన వారెవ్వరూ దానిని హింసించరు.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

## ఐఐటి విద్యార్థుల దాతృత్వం

ఐఐటి మద్రాస్ పూర్వ విద్యార్థులు అర్హులైన బిటెక్ విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం అందచేస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయం. ఐఐటి మద్రాస్‌లో బిటెక్ చదువుతూ తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఉన్న పేద విద్యార్థులకు అక్కడి పూర్వ విద్యార్థులు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ భాగస్వాములు ఆర్థిక సాయం అందచేసి ఆదుకుంటున్నారు. అన్ని రకాల కోర్సులలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు తల్లిదండ్రుల ఆదాయంతో సంబంధం లేకుండా ట్యూషన్ ఫీజు మినహాయింపు ఇస్తున్నట్లు ఐఐటి మద్రాస్ తెలిపింది. గత విద్యాసంవత్సరం 490 మంది విద్యార్థులకు రూ.3.26 కోట్లు, ఈ విద్యాసంవత్సరం 495 మంది విద్యార్థులకూ రూ.3.3 కోట్ల మేర ఈతరహా సాయం అందచేశారు. దీంతో విద్యార్థులు స్వేచ్ఛగా చదువుకోవచ్చు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## పివికి భారతరత్న ప్రకటించడంపై హర్షం

**దేశానికి** ప్రధానిగా ఎనలేని సేవలందించిన తెలుగు బిడ్డ తెలంగాణ బిడ్డ, దేశ చరిత్రను లిఖించిన రాజనీతిజ్ఞుడు అయిన పివి నరసింహారావుకు భారతరత్న అవార్డు ప్రకటించడం హర్షం. పివిని గౌరవించుకోవడం అంటే మనల్ని మనం గౌరవించుకున్నట్లే. కానీ తారక రామారావు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, వృద్ధాప్య పింఛన్, సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని విధించినది ఎన్టీఆర్ ఒక్కరే. రెండు రూపాయల కిలో బియ్యం అందించిన దాతకు తగిన గౌరవం లభించలేదు. అత్యున్నత పురస్కారానికి వారిని ఎంపిక చేయకపోవడం సరికాదు.

-బలుపాల సుధాకర్, పెబ్బేరు గ్రామం, వనపర్తిజిల్లా

## వ్యవసాయ ప్రణాళిక అవసరం

**తెలంగాణ** రాష్ట్రంలో వ్యవసాయ ప్రణాళిక అవసరం. పంటల వైవిధ్యత పాటించడం అవసరం. ఎందుకంటే తెలంగాణలో పెరిగిన నీటి వసతుల వల్ల సాగు విస్తీర్ణం పెరిగినా వరి మాత్రమే ఎక్కువగా సాగు అవుతుంది. ఇది ఎంత మాత్రం మంచిది కాదు. లాభసాటి కూడాకాదు. దానికి తగిన మద్దతు ధర కూడా కల్పించవలసిన అవసరం ఉంది. అయితే రాష్ట్రాన్ని వివిధ జోన్స్‌గా విభజించి దానికి అనుగుణంగా ప్రణాళిక తయారు చేయడం అవసరం. ఘనపూర్ మండలాల్లో పొగాకు సాగు జరిగి రైతులకు లాభసాటిగా ఉన్నది. .

-భారత అవినాష్, జనగామ

# ఆహారం కల్తీపై కఠిన చర్యలేవి?

పూసాల సత్యనారాయణ

స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు పెరిగినట్లు అనేక రకాల ఫుడ్ సెంటర్‌లు రోడ్ల వెంబడి జోరందుకున్నాయి. ఆహార కల్తీలతో రుగ్మతలువచ్చి హాస్పిటల్స్‌కు పరుగులుపెడుతున్నారు. ఇంటికో చెట్టు ఇంకుడు గుంత లేకున్నా వాహనంతో పాటుచేతిలో స్మార్ట్‌ఫోన్ మాత్రం ఇంటింటికీ ఉంది. ఫ్యాషన్ వాహనాలు చిమ్మే విషవాయువులకు ఊపిరి ఆడకుండా చేస్తుంటే మరోదిక్కు ఫుడ్ సెంటర్‌లు కల్తీ ఆహారాలు తయారు చేసి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. నగరంలో నివసించే వారి జీవన శైలి ఆరోగ్యానికి ఎంతో దూరం మృత్యువుకు మరీదగ్గర. భాగ్యనగరంలో హోటల్ వ్యాపారం అత్యంత కీలక పాత్ర వహిస్తుంది. అందరికీ కావలసింది తిండే కదా. నగరంలో దాదాపు 25వేల వరకు హోటళ్లు ఉంటాయి. రోజుకు లక్షలాది మంది వారికి ఇష్టమైనది తింటూనే ఉంటారు. ఆహారంలో కల్తీరోగాలతో కుస్తీ, పర్యవేక్షణాధికారులు తనిఖీచేసిన సంఘటనలు ఉంటే ఒట్టు. వారు కార్యాలయాలం నుండి కదలరు వ్యాపారస్తులు లంచం ఇచ్చి అధికారుల చేతికి కాళ్లకు సంకెళ్లు వేసి కార్యాలయంలోనే బందీ చేసిన వారు పరోక్షంగా ప్రజల చావులకు కారణం అవుతున్నారు. తనిఖీ అధికారులు మామూళ్లమత్తులో మునిగిపోవడంతో కల్తీ ఉగ్రరూపం దాల్చింది. అవినీతి అధికారులు కరోనా కన్న చాలా ప్రమాదకరమైన వారు. మహావృక్షాన్ని చదలు తిన్నట్లు తింటున్నారు. ప్రశ్నించేవాడు లేకుంటే శాసించే వాడు ఉంటాడు. ప్రజలే నిలదీసి అడగాలి. సమయం లేదని, మనకెందుకులే అని ఊరకుండిపోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు తీసుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం కన్నావారి సంపాదనే మిన్నగా చూస్తున్నారు. కల్తీగురించి తెలుసుకుంటే ఒళ్లు గగుర్పొడుతుంది. చిన్నారులు తాగే పాలు, తినే చాక్లెట్‌లలో కల్తీ అధికమైంది. కుళ్లిన మాంసం పాడైన వస్తువులతో వండి వడ్డిస్తున్నారు. తనిఖీలు లేక పోవడంతో లక్షలాదిమంది



నాణ్యతలేని ఆహారాన్ని తినాల్సి వస్తుంది. బల్దీయా పరిధిలో సుమారు 22మంది పర్యవేక్షణా ధికారులున్నా ప్రయోజనం సున్నా. నాణ్యమైన మంచినూనే లేదు. వాడిందే పలుసార్లు వాడినా అడిగే నాథుడే లేడు. బిర్యానీలో ఆకర్షించే రంగులను వాడుతున్నారు. నూడల్స్ రుచిగా ఉండేలా కొన్ని రసాయనిక పదార్థాలు కలుపుతున్నారు. ప్రతి ఆహారపదార్థాలలో కల్తీచేసి అమ్ముతున్నారు. నిఘా అధికారుల జాడలేదు. వేల మంది రోగాలబారిన పడుతుంటే పర్యవేక్షణాధికారులకు చీమ కుట్టినట్లు కూడాలేదు. మార్కెట్లో పలురకాల అప్పడాలు, పచ్చళ్లు, చిప్స్ కారం, పాపడాలు, చిన్నపిల్లలు తినే చిరుతిండ్ల ప్యాకెట్లు అనుమతులు లేకుండా తయారు చేస్తున్నారు. విచ్చలవిడిగా అమ్మి కల్తీలతో పల్టీలు కొట్టిస్తున్నారు. శివారు ప్రాంతంలో కల్తీ నిరోధకశాఖలు ఫుడ్‌సేఫ్టీ అధికారులు వారి సిబ్బంది ఏమీ చేస్తున్నట్లు? ప్రశ్నించేవారు అసలే లేరు. తినడానికి సమయంలేని వారు తన ఆరోగ్యం తాను పట్టించుకోని వారు ఫిర్యాదులు ఇవ్వాలని ఆలోచనకూడా ఉండదు. ఉన్నా అది ఎక్కడ ఇవ్వాలో తెలియదు. అందుకని ప్రతి ఫుడ్ సెంటర్‌లో సంబంధిత పర్యవేక్షణాధికారి పేరు, ఫోన్‌నెంబర్ రాసిఉంటే అందరికీ అందుబాటులోఉంటుంది. వ్యాపారం చేసే వారికి భయం కూడా ఉంటుంది. కుళ్లిన మాంసంఉన్న, బూజు ఉన్న, బొద్దింకలు, ఇతర కీటకాలు ఏమైన కన్పించినా వెంటనే ఫొటోలు, వీడియోతీసి సంబంధిత అధికారులకు పంపాలి. పరిశీలించిన పిదప చర్యలు తీసుకున్నామని మెసేజ్ ఫిర్యాదు దారునికి ఇవ్వాలి. అప్పుడే ఈకల్తీలు అరికట్టవచ్చు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిని అంతమొందించడానికి అన్ని శాఖలలో ప్రక్షాళన చేస్తూఉంది. బయట ఆహారం తినడంలో చాలారోగాలు వచ్చే అవకాశం మెండుగా ఉంది. చాలా మంది ఆర్డర్ పెట్టి ఫుడ్ ఇంటికి తెప్పించుకుంటున్నారు. ప్రమాదకరమైన కవర్లలో ప్యాకింగ్ చేస్తున్నారు. వాడిన నూనె, మళ్లీవాడడంతో కడుపునొప్పి, వాంతులు విరేచనాలు, బరువు పెరగడం, అజీర్ణం, బిపి మధుమేహం శరీరంలో రోగనిరోధకశక్తి తగ్గిపోతుంది. కవర్లలో టీ, కూరలు, పార్సెల్స్ చాలాప్రమాదకరం. కొత్త సర్కార్‌దీనిపై ఫోకస్‌పెట్టి కఠినచర్యలు తీసుకోవాలి. ●

# వారసత్వ సంపద పరిరక్షణలో నిర్లక్ష్యం!

డా.యం.సురేష్‌బాబు

అత్యంత ఉన్నతమైన చారిత్రక శిలాశాసనాలునిర్లక్ష్యం చేయబడి నేడు ఆకతాయి చేష్టలకు మసకబారుతున్నాయి. చాలా ప్రదేశాల్లో సంరక్షణ లేక వెలకట్టలేని సంపద వృధాగా మారుతున్నది. ఆదిమానవుడు గీసిన చిత్రాలు, శిలాశాసనాలపై ఈ మధ్యకాలంలో ఆకతాయిలు బొగ్గుతో పదునైన వస్తువుతో రాతలు రాస్తున్నారు. ఛిద్రం చేసిన పట్టించుకునేవారే లేరు. ఓర్వకల్ మండల కేతవరం వద్ద ఉన్న ఈ గుహలు పురాతన శిలాయుగానికి చెందిన రాతి కళలకు నిలయం. జింకలు, ఎద్దులు, నక్కలు, కుందేళ్లు, మానవుల చిత్రాలను గుహలలోని పురాతన నివాసులు రూపొందించిన చిత్రాలు కొంతకాలంగా స్థానికులలో బాగా ప్రాచుర్యం పొందాయి. కేతవరం రాతిచిత్రాలు ప్రాచీన శిలాయుగం నాటివి. అయితే, కనీస కనెక్టివిటీ లేదు, జిల్లా పర్యాటకంలో సమాచారం లేదు. గుహలకు వెళ్లేందుకు కొత్తరోడ్లు వేయాలని జిల్లా అధికారులు చేసిన ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. సరైన ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు అధికారులు యునెస్కోను ఆశ్రయించడం లేదు. కేతవరం గుహలను ప్రధాన ఆకర్షణంగా తీసుకుని స్థానికులకు ఉద్యోగాలు కల్పించేందుకు సరైన ప్రచారం లేదు. అశోకుని రాతి శాసనాలు 3వ శతాబ్దం బిసిలో చెక్కబడ్డాయి. ఈ ప్రదేశం ఆంధ్రప్రదేశ్ కర్ణాటక సరిహద్దుకు సమీపంలో, ద్వీపకల్ప భారతదేశంలోని గ్రామీణ ప్రాంతంలో అనేక రాతిబండలలో కూడిన కొండను కలిగి ఉంది. శాసనాలు అనేక రాళ్లపై కనిపిస్తాయి. ఇవి ఎడమ నుంచి కుడికి వ్రాయబడ్డాయి. కొన్ని దూరం నుండి స్పష్టంగా కనిపిస్తాయి. మరికొన్ని సహజ కోత కారణంగా కొద్దిగా క్షీణించాయి, వాటిని కనుగొనడానికి దగ్గరి పరిశీలన అవసరం. ఒకసారి ఒక ప్రదేశం చెక్కబడితే, అటువంటి సైట్ల పరిరక్షణ కోసం కార్యకలాపాలకు మద్దప్రపంచ వారసత్వ కమిటీ నుంచి దేశం ఆర్థిక సహాయం నిపుణుల సలహాలను కూడా పొందవచ్చు. తాడిపత్రి లో వెలసిన చింతల వెంటక రమణ స్వామి గుడి, ఎనుగు గుహలు, ఆదిమ మానవుడు గీసిన చిత్రా లు, కనగానపల్లి శాసనం, విడపనకల్లు, గోరంట్లలో వెలసిన దేవాలయాలు, కుందుర్పిలో సమాధుల మీద వెలసిన చిత్రాలు,



కనగానపల్లి శాసనం, విడపనకల్లు, గోరంట్లలో వెలసిన దేవాలయాలు, కుందుర్పిలో సమాధుల మీద వెలసిన 30 అడుగుల బండలు. గుత్తి, పెనుకొండ, రత్న గిరి కోటలు ఇప్పటికీ చెక్కుచెదరక చూపరులను కనువిందు చేస్తున్నాయి. లేపాక్షి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాన శైవ క్షేత్రం, పర్యాటక కేంద్రం. 10,000, 6,000 బిసి మధ్య కాలం నాటి చరిత్ర పూర్వ కేతవరం రాతి కళ, గుహలు, సంబంధిత సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి కోట్ల రూపాయలు ఖర్చుచేసినప్పటికీ, వారసత్వ, సాంస్కృతిక ప్రదేశంగా యునెస్కో గుర్తింపు పొందలేదు. ఓర్వకల్ మండలం కేతవరంలో ఉన్న ఈ గుహలు మధ్యశిలాయుగంలో జింకలు, ఎద్దులు, నక్కలు, కుందేళ్లు, తాబేళ్లు, సీతాకోక చిలుకలు, హైనాలు, మొసళ్లు, మానవుల రాతి కళతో చెక్కబడ్డాయి. దీనిని 2018లో మద్రాస్ విశ్వవిద్యాలయం పురాతన చరిత్ర పురావస్తు విభాగానికి చెందిన పరిశోధకుల బృందం కనుగొంది. ఈ ప్రాంతంలో దాదాపు 40,000 పెయింటింగ్‌లను బృందం గుర్తించింది, ఇది దక్షిణ భారత దేశంలోనే అతిపెద్ద ప్రాంతంగా నిలిచింది. పెయింటింగ్‌లు 5000 సంవత్సరాలకు పైగా ప్రకృతి వైపరీత్యాల నుండి బయటపడినప్పటికీ, వాతావరణానికి భంగంకలిగించే మానవ కార్యకలాపాలు పెరగడంతో భవిష్యత్తులో అలా ఉండకపోవచ్చు. కేతవరం గుహలకు చారిత్రకసాంస్కృతిక ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, వాటికి ఇంకా యునెస్కో గుర్తింపు లభించకపోవడం సిగ్గుచేటు. అయితే, యాక్సెసిబిలిటీ పరిరక్షణను మెరుగుపరచడానికి చేస్తున్న ప్రయత్నాల గురించి వినడం సంతోషాన్నిస్తుంది. ఆశాజనక, ఈ కార్యక్రమాలలో, గుహలు ప్రపంచ వారసత్వ ప్రదేశంగా మారడానికి అవసరమైన దృష్టిని పొందుతాయని, స్థానిక సమాజానికి గుర్తింపును మాత్రమే కాకుండా ఆర్థిక అవకాశాలను కూడా తీసుకువస్తుందని ఆశిద్దాం. రాక్ ఆర్ట్, చరిత్రపూర్వ మానవుని జీవనశైలిని ప్రదర్శిస్తుంది, చరిత్ర నిధిలా ఉంది. కర్నూలు జిల్లా నంది కొట్కూరు తాలూకా బొల్లవరం ప్రసన్నయ్యగారి శిథిలమైన దేవాలయం వెనుక గోడలో నిర్మించిన రాతిపై ఎస్.1619 ఔరంగపాద్షా హస్తినాపురం (ఢిల్లీ)కి మరోపేరుగా ఉన్న అముదానగరంలో పాలిస్తున్నప్పుడు పోలుకల్లు కరణం కృష్ణయ్యకు బొల్లవరానికి చెందిన స్థలం కరణం గోపరాజు ప్రసన్నయ్య భూమిని బహమతిగా ఇచ్చినట్లు నమోదు చేయబడింది. ఇది శోభకృత్, నిజశ్రావణం తేదీ.

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com



## మనీష్ సిసోడియాకు 3రోజుల బెయిల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ఆప్ సీనియర్‌నేత మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్‌సిసోడియాకు స్వల్ప ఊరటలభించింది. సోమవారం ఢిల్లీ కోర్టు ఆయనకు మూడురోజుల తాత్కాలిక బెయిలఖ్ మంజూరుచేసింది. తన తోబుట్టువు కుమార్తె వివాహానికి హాజరయ్యేందుకు కోర్టు ఉపశమనం కల్పించింది. మద్యం కుంభకోణం కేసులో సిసోడియా యేడాదిగా జైలుశిక్షలో ఉన్నారు. అవినీతి మనీలాండరింగ్ కేసుల్లో సిబిఐ ఈడీ ఆయన్ను విచారిస్తున్నాయి.ప్రస్తుతం ఆయన కస్టడీపై తీహార్‌జైలులో ఉన్నారు. ఈన క్రమంలో ఆయన అభ్యర్థనను అంగీకరించిన న్యాయస్థానం ఫిబ్రవరి 13నుంచి 15వరకూ మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. మరోవైపు అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్యను వారానికి ఒకసారి పరామర్శించేందుకు కొద్ది రోజుల క్రితం ఢిల్లీకోర్టు సిసోడియాకు అను మతి నిచ్చింది. ఆయన భార్య ఆటో ఇమ్యూన్ డిజార్డర్, మల్టిపుల్ స్క్లెరోసిస్ అనే అరుదైన సమస్యలతో సతమతం అవుతున్నారు.

# బుల్డోజర్‌తో కూల్చడం ఫ్యాషనా?

### మధ్యప్రదేశ్ హైకోర్టు వ్యాఖ్యలు

**భోపాల్, ఫిబ్రవరి 12:** క్రిమినల్ కేసులు నమోదైన వారి ఇళ్లు, ఆస్తులను బుల్డోజర్‌తో పడగొట్టించడంపై మధ్యప్రదేశ్ హైకోర్టు కఠిన వ్యాఖ్యలు చేసింది. ఎలాంటి విధివిధానాలు లేకుండా చర్యలు తీసుకోవడం పురపాలక అధికారులకు ఫ్యాషన్‌గా మారిందని వ్యాఖ్యానించింది. ఓ కేసుకు సంబంధించి నిందితుడి భార్య హైకోర్టును ఆశ్రయించగా ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. మధ్యప్రదేశ్‌కు చెందిన రాహుల్ లంగి అనే వ్యక్తి ఓఆస్తి వివాదంలో ఓ వ్యక్తిని బెదరించి అతడిపై దాడి చేశాడు. దీంతో ఆ బాధితుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో రాహుల్‌ను అరెస్టు చేసి జైలుకు పంపారు. అనంతరం పోలీసులు, పురపాలక అధికారులు కలిసి రాహుల్‌కు చెందిన రెండంతస్తుల భవనాన్ని కూలగొట్టారు. ఈ చర్యలపై రాహుల్ భార్య న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ భవనంపై



చర్య తీసుకొనే సమయంలో దాని మాజీ యజమాని రైసాబీ పేరిట అధికారులు నోటీసులు జారీ చేసినట్లు ఆమె ఆరోపించారు. తమ ఇల్లు అక్రమ నిర్మాణం కాదని వాదించారు. ఆ ఇల్లు హౌసింగ్ బోర్డులో నమోదైందని, బ్యాంకు రుణం కూడా పొందామని పేర్కొన్నారు. ఈ కేసుపై విచారణ తర్వాత జస్టిస్ వివేక్ రుసియా తీర్పు వెలువరించారు. ఇంటిని కూల్చివేయడాన్ని తప్పుపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లను కూల్చడం, ఆ తర్వాత వాటిని పేపర్‌లో పబ్లిష్ చేయించుకోవడం ఓ ఫ్యాషన్‌గా మారిందని న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఆ ఇంటిని కూల్చే బదులు రెగ్యులరైజ్ చేయించుకోవాల్సిందిగా సూచించాలని అభిప్రాయపడ్డారు. అన్ని అవకాశాలు ఇచ్చాక చిట్టచివరి ఆప్షన్ కింద కూల్చివేతను ఎంచుకోవాలని సూచించారు. రాధకు రూ.లక్ష, ఆమె అత్త విమలా గుర్జర్‌కు మరో లక్ష రూపాయల పరిహారం కింద ఇవ్వాలని ఆదేశించారు. ఇంటిని కూల్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తీర్పులో పేర్కొన్నారు. మరోవైపు ఈ తీర్పులో తమకు మంజూరు చేసిన పరిహారంపై బాధిత మహిళలు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై అప్పీల్ చేస్తామన్నారు.



## కర్పూరీ ఠాకూర్ కుటుంబంతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** దేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారత రత్నకు ఎంపికయిన బీహార్ మాజీ సీఎం దివంగతనేత కర్పూరి ఠాకూర్ కుటుంబసభ్యులను ప్రధాని నరేంద్ర మోడీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసానికే ఠాకూర్ కుటుంబాన్ని ఆహ్వానించారు. ఠాకూర్ కుమారుడు జెడియు నేత రామ్‌నాథ్‌ఠాకూర్ సహా కుటుంబ సభ్యులతో మోడీ చర్చించారు. జననాయకుడు కర్పూరి ఠాకూర్ కుటుంబాన్ని కలవడం ఎంతో సంతోషంగా ఉంది. సమాజంలోని వెనకబడిన తరగతులు అణగారిన వర్గాలకు ఆయన అండగా నిలిచారు. ఆయన జీవితం ఆదర్శ సూత్రాలు దేశప్రజలకు స్ఫూరినిస్తూనే ఉంటాయని మోడీ పేర్కొన్నారు. తన తండ్రిని భారత రత్నతో గౌరవించినందుకు ప్రధానికి రామ్‌నాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ క్షణాలు తమకు మరో దీపావళి అంటూ హర్షం వ్యక్తం చేసారు.అనునిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం సామాజిక మార్పుకోసం కృషిచేసిన ఠాకూర్‌ను ఇటీవలే కేంద్ర ప్రభుత్వం భారత రత్నతో గౌరవించింది. కొన్నిరోజుల వ్యవధిలోనే బిజెపి అగ్రనేత లాల్‌కృష్ణ అద్వాని, పివినరసింహారావు, ఎంఎస్ స్వామినాథన్, చరణ్‌సింగ్ చౌదరిలకు కూడా ఈపురస్కారం ప్రకటించిన సంగతి తెలిసిందే.

## బడ్జెట్ సమావేశంలో ప్రసంగించకుండానే వెళ్లిపోయిన తమిళ గవర్నర్

**చెన్నై, ఫిబ్రవరి 12:** తమిళనాడులో అధికార డిఎంకె సర్కారు, గవర్నర్ మధ్య విభేదాలు మరోసారి బయటపడ్డాయి. సోమవారం రాష్ట్రంలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శాసనసభకు వచ్చిన గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రారంభ ప్రసంగం చేసేందుకు నిరాకరించారు. జాతీయ గీతాన్ని ప్రభుత్వం గౌరవించలేదని ఆరోపిస్తూ, నిమిషాల వ్యవధిలోనే సభ నుంచి వెళ్లిపోయారు. 'గవర్నర్ ప్రసంగానికి ముందు, తర్వాత జాతీయ గీతం ఆలపించాలని నేను పదే పదే చేసిన అభ్యర్థనలను విస్మరించారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగంలో చెప్పిన చాలా అంశాలను నైతిక కారణాలతో నేను అంగీకరించలేదు. వాటి విషయంలో విభేదించే నేను, ప్రసంగంలో వాటిని పేర్కొంటే రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే అవుతుంది. అందుకే ఈ ప్రసంగాన్ని ఇక్కడితో



ముగిస్తున్నాను' అంటూ గవర్నర్ సభను వీడారు. కాగా గతేడాది కూడా ప్రసంగం విషయంలో గవర్నర్ ఇలాగే వ్యవహరించారు. బడ్జెట్ సమావేశంలో ప్రభుత్వం సిద్ధం చేసి ఆమోదం పొందిన ప్రసంగంలోని కొన్ని భాగాలు మినహాయించి, కొన్ని వాక్యాలు అదనంగా చేర్చి గవర్నర్ ప్రసంగించడం తీవ్ర దుమారం రేపింది. గవర్నర్ సొంతంగా చేర్చిన వ్యాఖ్యలను సభా రికార్డులో చేర్చకూడదని, ప్రభుత్వం సిద్ధం చేసిన గవర్నర్ ప్రసంగాన్ని మాత్రమే యధాతథంగా రికార్డులో నమోదు చేయాలంటూ స్టాలిన్ తీసుకొచ్చిన తీర్మానం ఆమోదం పొందింది. ఈ వ్యవహారం గవర్నర్, స్టాలిన్ సర్కార్ మధ్య విభేదాలను మరింత ఆజ్యం పోసింది. తాజాగా మరోసారి ఆయన ప్రసంగించేందుకు నిరాకరించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా, ఇటీవల కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కూడా బడ్జెట్ సమావేశాల్లో తన ప్రసంగాన్ని రెండు నిమిషాల్లోపే ముగించిన విషయం విదితమే. గత కొంతకాలంగా విజయన్ సర్కారుపై అసంతృప్తిగా ఉన్న ఆయన, ప్రభుత్వం ఇచ్చిన 62 పేజీల ప్రసంగాన్ని చదివేందుకు ఇష్టపడలేదు. కేవలం 84 సెకన్లలో చివరి పేరాను చదివి సభ నుంచి వెళ్లిపోయారు.



## 'పాక్‌ను రక్షించాల్సిందే'..
### సంకీర్ణం ఏర్పాటుపై పిపిపి, పిఎంఎల్-ఎన్ ప్రకటన!

**లాహోర్, ఫిబ్రవరి 12:** పాకిస్థాన్‌లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు దిశగా మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని 'పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్' పార్టీ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఈ మేరకు పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి)తో జరుపుతున్న చర్చల్లో పురోగతి సాధించినట్లు కనిపిస్తోంది. పిపిపి చైర్మన్ బిలావల్ భుట్టో జర్దారీ, అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీతో తమ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ జరిపిన చర్చల్లో చాలా అంశాలపై సఖ్యత కుదిరినట్లు పిఎంఎల్-ఎన్ ప్రకటించింది. 'రాజకీయ అనిశ్చితి నుంచి దేశాన్ని రక్షించేందుకు ఇరు పార్టీల మధ్య సూత్రప్రాయంగా అంగీకారం కుదిరింది' అని పేర్కొంది. త్వరలో జరగబోయే సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో పిపిపి నాయకత్వం వారి ప్రతిపాదనలను తమ ముందు ఉంచుతుందని పిఎంఎల్-ఎన్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. యావత్ దేశ పరిస్థితి సమీక్షించి ప్రస్తుతం నెలకొన్న రాజకీయ అనిశ్చితిని తొలగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. అలాగే భవిష్యత్‌లో రాజకీయ సహకారంపైనా వివరంగా చర్చించినట్లు వెల్లడించింది. ఎన్నికల్లో మెజారిటీ ప్రజలు తమ పక్షానే నిలిచారని చెప్పుకొచ్చింది. పిఎంఎల్-ఎల్‌తో కలిసి ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించినట్లు పిపిపి సైతం ధ్రువీకరించింది.



## డిప్యూటీ సిఎంల నియామకం.. రాజ్యాంగ ఉల్లంఘన కాదు: సుప్రీం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** రాష్ట్రాల్లో ఉపముఖ్యమంత్రులను నియమించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. ఈ విధాన్ని అవలంబించడం రాజ్యాం విరుద్ధమేమీ కాదని వెల్లడించింది. 'పార్టీ లేదా సంకీర్ణ ప్రభుత్వంలోని సీనియర్ నాయకులకు కాస్త ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడానికి చాలా రాష్ట్రాలు ఉపముఖ్యమంత్రిని నియమించే పద్ధతిని అవలంబిస్తున్నాయి. అయితే అది కేవలం ఒక పేరు మాత్రమే. డిప్యూటీ సిఎంగా ఎవర్నైనా నియమించినా వారు కేబినెట్ మంత్రి హోదాలోనే ఉంటారు. అయితే రాష్ట్ర ప్రభుత్వానికి ఉపముఖ్యమంత్రి మొట్టమొదటి, అత్యంత ముఖ్యమైన మంత్రిగా ఉంటారు. ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకు రాదు' అని సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రికి సహాయ సహకారాలు అందించేందుకు, సీనియర్లకు తగిన ప్రాధాన్యం కల్పించేందుకు చాలా రాష్ట్రాలు డిప్యూటీ సిఎంలను నియమిస్తుంటాయి. కొన్ని రాష్ట్రాల్లో ఒకరి కంటే ఎక్కువ ఉపముఖ్యమంత్రులు ఉన్న సందర్భాలున్నాయి.అయితేవారికి కేబినెట్ మంత్రి హోదాలోనే వేతనం, ఇతర సదుపాయలు అందిస్తారు.

## రాహుల్ న్యాయ్ యాత్రలో మార్పులు..



**లక్నో, ఫిబ్రవరి 12:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ఉత్తరప్రదేశ్ షెడ్యూల్ మారింది. ఆ రాష్ట్రంలో కొనసాగాల్సిన యాత్ర కాల వ్యవధిని తగ్గించినట్లు పార్టీ వర్గాలు సోమవారం వెల్లడించాయి. యూపీలో 10, 12 తరగతుల విద్యార్థులకు బోర్డు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. 'రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో ప్రజా ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. యూపీలో ఫిబ్రవరి 22 నుంచి బోర్డు పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో 26 వరకు కొనసాగనున్న యాత్రను ఈ నెల 21కే ముగిసేలా రాహుల్ మార్పులు చేశారు' అని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి అన్షు అవస్తీ ప్రకటనలో వెల్లడించారు. దీని ప్రకారం ఫిబ్రవరి 16న వారణాసి మీదుగా యాత్ర యూపీలోకి ప్రవేశిస్తుంది. అనంతరం భదోహి, ప్రయాగ్‌రాజ్, ప్రతాప్‌గఢ్ మీదుగా 19న అమేఠీకి చేరుకుంది. ఆ నియోజకవర్గంలోని గౌరీగంజ్ బహిరంగ సభలో రాహుల్ ప్రసంగిస్తారు. మరుసటి రోజు రాయ్‌బరేలీకి చేరుకుని అక్కడి నుంచి లక్నోలో రాహుల్‌తో సహా మార్చ్‌లో పాల్గొంటారు. ఆ రాత్రి అక్కడే బస చేసే అవకాశం ఉంటుంది. 21న కాన్పూర్‌లోని యాత్ర ప్రవేశిస్తుంది. అదే రోజు ఝాన్సీ నుంచి మధ్యప్రదేశ్‌లోకి వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం యాత్ర ఛత్తీస్‌గఢ్‌లో కొనసాగుతున్న విషయం విదితమే. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కేంద్రంలోని బిజెపిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశ ప్రజలకు ఉపాధి కరవైందని, దీంతో ద్రవ్యోల్బణం పెరిగిపోతోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'దేశ జనాభాలో 74శాతం మంది వెనుకబడిన తరగతులు, దళితులు, ఆదివాసీలే ఉన్నారు. భారత్‌లో అగ్రశ్రేణిలో ఉన్న 200 కంపెనీల్లో ఎక్కువగా ప్రజాధనం ఉంది. వీటిలో ఏ ఒక్కదానిలోనూ ఓ దళితుడు యజమానిగా లేడు. మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తూ మీ జేబులను దోచుకుంటున్నారు. ఇకనైనా మేల్కోండి' అని రాహుల్ అన్నారు.

## ఎఐ ఆధారిత నకిలీ రోబో కాల్స్‌పై అమెరికా నిషేధం!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** 'అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ సాయంతో కొందరు నేరగాళ్లు ఫేస్‌వాయిస్ రోబో కాల్స్ సృష్టిస్తున్నారు. వాటితో ప్రముఖుల కుటుంబాలను బెదిరించడం,ప్రముఖుల వాయిస్ ఇమిటేట్ చేసి తప్పుడు సమాచారాన్ని వ్యాపింప జేస్తున్నారు. గతంలోనూ ఈ తరహా ఆడియో, వీడియో కాల్స్ సృష్టించినా ప్రస్తుత ఆధునిక టెక్నాలజీతో ఈ నకిలీ వాయిస్ రోబో కాల్స్ గుర్తించడం కష్టసాధ్యంగా మారింది. ప్రస్తుతం దేశాధ్యక్ష ఎన్నికల సీజన్‌లో ఈ తరహా ఫేక్ రోబో కాల్స్ కొత్త ముప్పునకు దారితీస్తున్నాయి' అని ఎఫ్‌సిసి కమిషనర్ జియోఫ్రే స్టార్క్స్ చెప్పారు.దీంతో తక్షణం ఎఐ బేస్డ్ రోబోకాల్స్‌ను బ్యాన్ చేస్తున్నట్లు ఎఫ్‌సిసి కమిషనర్ జియోఫ్రే స్టార్క్స్ తెలిపారు. ఈ ఫేక్ వాయిస్ రోబోకాల్స్ సృష్టించినా, ప్రసారం చేసినా భారీ జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. ఇటీవల న్యూహ్యాంప్‌షైర్‌లో జరిగిన డెమోక్రాట్ ప్రైమరీ ఎన్నిక విషయంలో బైడెన్‌ను అనుకరిస్తూ నకిలీ రోబో కాల్స్ వచ్చాయి.దేశాధ్యక్షఎన్నికల్లో తనకు ఓటే యొద్దని ఆ కాల్స్‌లో చెప్పినట్లు కలకలం చెలరేగింది. ఈ నేపథ్యంలో దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారిస్తున్నారు.

## పారదర్శకంగా నియామకాలప్రక్రియ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** నియామకాలప్రక్రియను మొత్తం పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు దేశ ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. సోమవారం లక్షమంది ఉద్యోగార్థులకు నియామకపత్రాలు అందించిన తర్వాత మోడీ మాట్లాడుతూ రోజ్‌గార్‌మేళా పరిధిలోమరిన్ని నియామకాలు చేస్తామన్నారు. మొదటి దశ కర్మయోగిభవన్‌లోని మొదటి దశ నిర్మాణం జరుగుతోంది. ఇందుకు సంబంధించికూడా మోడీ వర్చువల్‌గానే శంకుస్థాపనలోపాల్గొన్నారు. నియామకాల ప్రక్రియపై మోడీ మాట్లాడుతూ ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వాలు నియామకప్రనరకియల్లో జాప్యంచేసేవి దీనితో అవి సుదీర్ఘంగా సాగేవి. ఆ సమయంలో లంచాల వసూళ్లు వంటివి జోరుగా చోటుచేసుకునేవి కానీ మా ప్రభుత్వం నియామకాలను పారదర్శకంగాచేపడుతోంది. దేశానికి యువతసేవచేసేలా 2014నుంచి వారికి సహకరించాలని మా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మోడీ అన్నారు. మా వికసిత్‌భారత్ ప్రయాణంలోప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగిదీ కీలకపాత్రే. నేడు కొత్తగాచేరుతున్న లక్షమంది ఉద్యోగులు మాకు నూతన శక్తిని అందిస్తారని, వారు ఏశాఖలో చేరారన్నది ముఖ్యంకాదని, దేశానికి అంకితభావంతోసేవచేయడం కీలకమని అన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఈ పదేళ్లలో మేం 1.5 రెట్లు అదనంగా ఉద్యోగావకాశాలు కల్పించామని అన్నారు. యువతకు పదిలక్షల ఉద్యోగాలుఇవ్వాలనే లక్ష్యంతో ప్రధాని మోడీ అక్టోబరు 2022లో రోజ్‌గార్ మేళాను ప్రారంభించారు. తాజాగా ఆయన కర్మయోగి భవన్‌కు శంకుస్థాపనచేసారు. మిషన్ కర్మయోగి కింద వివిధవర్గాలను సమన్వయం చేసుకోడానికి ఈభవనాన్ని వినియోగించ నున్నట్లు ప్రధాని వెల్లడించారు.సామర్థ్యాల పెంపునకు అవసరమైన సంకల్పాన్ని ఇది బలో పేతం చేస్తుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

## రేషన్ షాపుల్లో మోడీ పోస్టర్లు..
### ఆ ఆదేశాలు సరికాదు: కేరళ సిఎం

**తిరువనంతపురం, ఫిబ్రవరి 12:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ పోస్టర్లు, బ్యానర్లు పెట్టాలన్న కేంద్రం ఆదేశాలు సరికాదని, దాన్ని అమలు చేయడం కష్టమని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రేషన్ దుకాణాల్లో మోడీ బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిందా అని అడిగిన ప్రతిపక్ష ఎమ్మెల్యే పి.అబ్దుల్ హమీద్ ప్రశ్నకు ముఖ్యమంత్రి ఈ విధంగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ 'రాష్ట్రంలో రేషన్ వ్యవస్థ ఎప్పటినుంచో ఉంది. వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం కొత్త పబ్లిసిటీ పద్ధతిని అనుసరిస్తుందని స్పష్టమవుతోంది' అని మండిపడ్డారు. ఈ ఆదేశాలు సరికావని, వాటిని రాష్ట్రంలో అమలుచేయడం కష్టమని కేంద్ర ప్రభుత్వానికి తెలియచేస్తామన్నారు. ఈ విషయాన్ని భారత ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలా, లేదా అనే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. కేరళ పౌరసరఫరాల శాఖ



మంత్రి జీఆర్ అనిల్ మాట్లాడుతూ 14వేలకు పైగా ప్రధాని పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ఆహార శాఖకు బాధ్యత అప్పగించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 550 రేషన్ దుకాణాల్లో పిఎం సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేయాలని కేంద్రం ఆదేశించిందని, వాటిని తనికీ చేయాల్సిందిగా ఎఫ్‌సిఐఅధికారులకు సూచించామన్నారు. ఆహార పదార్థాల పంపిణీకి కేంద్ర ప్రభుత్వ గుర్తులున్న కార్రీ బ్యాగ్‌లను సరఫరా చేయాలని చెప్పారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారం కోసం రేషన్‌పంపిణీ వ్యవస్థను ఉప యోగించుకోవడం సరికాదని మంత్రి దుయ్యబట్టారు.



## రఫా నగరంపై ఇజ్రాయెల్ భీకర దాడి
### 67 మంది పాలస్తీనియన్ల మృతి

**గాజా, ఫిబ్రవరి 12:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య మళ్లీ విధ్వంసకరరంగా మారింది. సోమవారం దక్షిణ గాజానగరమైన రాఫా నగరంపై ఇజ్రాయెల్ దళాలు మెరుపుదాడి చేశాయి. ఆ వైమానిక దాడిలో పాలస్తీనియన్లు మృతి చెందినట్లు తెలుస్తోంది.మెరుపుదాడి వల్ల రఫాలో సుమారు 67మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు హమాస్ ఆరోగ్య శాఖ తెలిపింది. రఫా నగరంలో దాదాపు 15లక్షల మంది శరణార్థులుగా ఉన్నట్లు తెలుస్తోంది. రఫాలో ఉన్న ఇద్దరు బందీలను రక్షించినట్లు ఇజ్రాయెల్ చెప్పింది. ఆనగరం మధ్యలో ఉన్న ఓ బిల్డింగ్‌లో ఉన్న వృద్ధులను కాపాడారు. రఫాపై దాడి చేయాలన్న ప్రణాళిక అంతర్జాతీయ సమాజం వ్యతిరేకించినా ఇజ్రాయెల్ మాత్రం అనుకున్నట్టే చేసింది. గతయేడాది అక్టోబరు 7న గాజాపై హమాస్ దాడి చేసిన తర్వాత ఇజ్రాయెల్ ప్రతిదాడులు మొదలుపెట్టింది. అక్టోబరు 7 దాడిలో 1200 మంది ప్రాణాలు కోల్పోయారు. 253 మందిని హైజాక్ చేశారు. ఇజ్రాయెల్ దాడుల్లో సుమారు 28వేల మంది పాలస్తీనియన్లు మృది చెందినట్లు హమాస్ ఆరోగ్య శాఖ పేర్కొన్నది.

## భారత నేవీ మాజీ అధికారుల విడుదల వేళ.. ఖతార్‌కు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:**ప్రధాని నరేంద్ర మోడీ త్వరలో ఖతర్ పర్యటించనున్నారు. గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయిన ఎనమిది మంది భారతీయ నావికాదళ మాజీ అధికారులను అక్కడి ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 14న ఖతార్‌కు వెళ్లనున్నారు. ఈ పరిణామా నడుమే ప్రధాని ఖతర్ పర్యటన వివరాలు వెల్లడయ్యాయి. 13,14వ తేదీల్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో పర్యటించనున్న ప్రధాని అక్కడి నుంచి దోహాకు వెళ్తారని విదేశాంగ కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా సోమవారం ప్రకటించారు. 'ప్రధాని మోడీ ఈ వ్యవహారాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షించారు.మాజీ అధికారుల విడుదల ఆయన నాయకత్వానికి నిదర్శనం. ఇరు దేశాల మధ్యబలమైన సంబంధాలను ప్రతిబింబిస్తుంది. పర్యటనలో భాగంగా ఎమిర్‌షేక్ తమీమ్ బిన్ హమద్ అల్‌థానీ, ఇతర ఉన్నతాధికారులతో ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

## అయోధ్యలో కేజ్రీవాల్, భగవంత్‌మాన్..
### బాలరాముడిని దర్శించుకున్న సిఎంలు

**అయోధ్య, ఫిబ్రవరి 12:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సోమవారం అయోధ్య రాముడిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు పంజాబ్ సిఎం భగవంత్ సింగ్ మాన్ కూడా వెళ్లారు. వీరిద్దరూ కుటుంబసమేతంగా ఆ నగరంలో పర్యటించారు. ఇందుకు సంబంధించిన చిత్రాలను కేజ్రీవాల్ ఎక్స్‌లో షేర్ చేశారు. కుటుంబసభ్యులతో కలిసి ఈ రోజు అయోధ్య వెళ్లిన నాకు రామ్‌లల్లాను దర్శించుకునే భాగ్యం దక్కింది. మాతో పాటు భగవంత్‌జీ, ఆయన కుటుంబం కూడా అయోధ్యలో పర్యటించారు. దేశ పురోగతి, మానవాళి సంక్షేమం కోసం మేమంతా ప్రార్థించాం. శ్రీరాముడి ఆశీస్సులు అందరికీ ఉంటాయి. జైశ్రీరామ్ అని పోస్టు పెట్టారు. జనవరి 22న జరిగిన ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి తాను హాజరుకానని అప్పుడు



కేజ్రీవాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ప్రారంభోత్సవానికి ట్రస్ట్ వారు నాకు లేఖ పంపారు. నన్ను అధికారికంగా ఆహ్వానించడానికి ఒక బృందం వస్తుందని చెప్పారు. కానీ ఎవరూ రాలేదు. అయినా నాకు ఎలాంటి ఇబ్బంది లేదు అని చెప్పారు. మత విశ్వాసాలు, ఆధ్యాత్మిక అంశాలపై గౌరవం ఉందని, ఇలాంటి విషయాల్లో రాజకీయాలు చేయడం సరికాదని బిజెపిని దుయ్యబట్టారు. జనవరి 22 తర్వాత సమయం చూసుకుని తాను కుటుంబంతో కలిసి అయోధ్యను దర్శిస్తానని కేజ్రీవాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే.



## హూస్టన్ చర్చి కాల్పులకు తెగబడిన మహిళ మృతి

**హూస్టన్, ఫిబ్రవరి 12:** టెక్సాస్‌లోని హూస్టన్ చర్చిలో కాల్పులకు తెగబడిన మహిళ పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో చనిపోయినట్లు ప్రకటించారు. ప్రముఖ ఇవాంజలికల్ క్రిస్టియన్ పాస్టర్ జోయల్‌ఓస్టీన్ నిర్వహిస్తున్న చర్చిలో ప్రార్థనలకు వచ్చిన వారిపైనా ఈ మహిళ కాల్పులుజరిపింది. ఈకాల్పుల్లో ఇద్దరు చనిపోయారు. వారిలో ఒక ఐదేళ్ల చిన్నారి కూడా ఉంది. తూటాల గాయాలు తగిలిన 57 ఏళ్ల వ్యక్తి ప్రస్తుత పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు వెల్లడించింది. లేక్‌వుడ్‌చర్చి యాజమాన్యం ఒక ప్రకటన విడుదలచేస్తూ పోలీసులు ఆప్రాంతానికిచేరుకునే లోపే ఈ మహిళ కాల్పులకు తెగబడినట్లు వివరించారు.30 ఏళ్లలోపే ఉన్న ఈ మహిళ పొడవాటి కోటును ధరించి ఉందని, అంతేకాకుండా పొడవాటి తుపాకీని భుజానికి వెనుక వేలాడదీసుకుని చర్చిలోకి ప్రవేశించిందని, ఆమెతోపాటు ఒక చిన్నబాలుడుకూడా వచ్చాడన్నారు. వచ్చినవెంటనే కాల్పులు ప్రారంభించిందని చర్చి యజమాని ఫిన్నిర్ చెప్పాడు. ఇద్దరు పోలీస్ అధికారులు ఆసమయంలో చర్చిలో ఉన్నవారు వెంటనే తేరుకుని కాల్పులు జరిపారని ఆ మహిళ కాల్పుల్లో చనిపోయినట్లు వెల్లడించారు.

కాల్పులకు తెగబడిన మహిళ వివరాలపై ఆరాతీస్తున్నట్లు తెలిపారు. ఆమహిళ ప్రమాదకరమైన రసాయనాలు చర్చి ప్రాంగణంలో చల్లానని, అంతేకాకుండా తనవద్ద బాంబులు కూడా ఉన్నాయని హెచ్చరించిందని చర్చి నిర్వాహకులు తెలిపారు. వెంటనే అగ్ని మాపక సిబ్బంది అక్కడకు చేరుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

emptpy file:Layout 1 1/1/02 7:11 AM Page 1



## వేజ్ రేటు ప్రకారం కాఫీ కార్మికుల కూలి రేట్లు పెంచాలి

### ఏపీఎఫ్ డిసి పాడేరు డివిజన్ మేనేజర్ కార్మికులు వినతి



పాడేరు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త

కాఫీ కార్మికులకు ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో మినిమమ్ వేజ్ ప్రకారం పెరగవలసిన కూలి రేట్లు వెంటనే పెంచాలని, 2023 అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు పెంచకపోగా కాఫీ కార్మికులు వేలాదిమందిగా రోజువారి వేతనములో పెరిగినటువంటి వేతనం నష్ట పోవడం జరిగిందని కావున తక్షణమే పేరిగినటువంటి కూలిరేట్లు పెంచాలని కాఫీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగేరి సుందరరావు డిమాండ్ చేశారు. ఏపీఎఫ్‌డిసి పాడేరు డివిజన్ మేనేజర్ జి.క్రిష్ణబాబుకు వేజ్ రేటు ప్రకారం కూలి రేట్లు పెంచాలని కోరుతూ వినతిపత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా లింగేరి సుందరరావు మాట్లాడుతూ వివిధ స్థాయిలో ఉన్నటువంటి సిబ్బంది నియామకం చేపట్టాలని, ఏపీసి విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు 26 రోజుల పని దినాలు కలిపించాలని, కార్మికులకు రావలసిన పిఎఫ్ సమస్య పరిష్కారం చేయాలని అయన డిమాండ్ చేశారు. అన్ని ఎస్టేట్ పరిధిలో ఉన్నటువంటి కార్మికుల నివాస గృహల్ని రిపేర్లు చేపట్టాలని, మంచి నీళ్ల సమస్య పరిష్కారం చెయ్యాలని, తోటల్లో వాచ్‌మేన్‌లను నియామకం చేయాలని,పనికి వచ్చిన వారందరికి సంవత్సరంలో వచ్చే ఫ్రీ (వివిధ పండగలు) మాస్టర్లు అందరికి ఇవ్వాలని సుందరరావు అన్నారు. ఈ కార్యక్రమనికి సిఐటియు పాడేరు మండల కార్యదర్శి పి.దాసమ్మ, మండల కమిటీ సభ్యులు పార్వతమ్మ, పి.దాసు సర్బు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎన్.వై.కే సలహా మండలి సభ్యులు మత్స్య కొండబాబు

పాడేరు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



ఇటీవలఎన్.వై.కే.ఎస్ (నెహ్రూ యువ కేంద్రం) జిల్లా సలహా మండలి సభ్యులుగా కేంద్ర ప్రభుత్వం చేత నియమితులైన బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు సోమవారం నెహ్రూ యువ కేంద్రం జిల్లా సలహా మండలి కమిటీ చైర్మన్, అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా యువతకు విద్యా, సంస్కృతి పరిరక్షణ, సామాజిక సేవా వంటి అంశాలపై అవగాహన కల్పించాలని మత్స్య కొండబాబుకు కలెక్టర్ పలు సూచనలు చేసి, నూతన బాధ్యతలు స్వీకరించి నందున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర కో-కన్వీనర్ నందోలి శివ కృష్ణ పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ వేతనాలు పెంచాలి

### 14,15,16 తేదీల్లో సామూహిక నిరాహార దీక్షలు



పాడేరు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త

కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ను ఆశాలుగా మార్పు చేసి పది వేల రూపాయిలు వేతనం ఇవ్వాలని, ఆశలకు ఇస్తున్నా రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14,15,16 తేదీల్లో పాడేరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట సామూహిక నిరాహార దీక్షలు చేపట్టనున్నామని ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.దాసమ్మ పేర్కొన్నారు.సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిఎం అండ్ హెచ్‌ఓ కార్యాలయం డిపీహెచ్‌ఎంకు సోమవారం అందజేశారు. ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.దాసమ్మ,జిల్లా నాయకులు పార్వతమ్మ, కాంతమ్మ, కరుణ, కొండమ్మలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు బాధితురాలికి పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అందజేత



పాడేరు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త

జీకే వీధి మండలానికి చెందిన వంతల లక్ష్మి అనారోగ్యానికి గురైన నేపథ్యంలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆమెకు సీఎం సహాయ నిధి కింద లక్ష రూపాయలను మంజూరు చేశారు. దీనికి సంబంధించిన చెక్కును పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలికి సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహకారం అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి భాగ్యలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ ఆనంద్, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు మోరి రవి, అల్లాడ నగేష్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాన్స్ ఎలా చెయ్యాలిపై విద్యార్థులకు అవగాహన..



విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

డాన్సర్ భరత్ కుమార్ హైదరాబాద్ నుంచీ మన విశాఖపట్నంకి వచ్చి ఝూకర్ డాన్స్ స్టూడియోలో డాన్స్ వర్కుషాప్ తీసుకున్నారు. పిల్లలకి డాన్స్ ఎలా చెయ్యాలి డాన్స్ మ్యూజిక్‌కి సింక్‌లోఎలా వెళ్లాలో పిల్లకి నేర్పించడం జరిగిందని తెలిపారు. డాన్స్ గురించి మంచిగా వివరించడం జరిగిందని పిల్లలని తీసుకొచ్చిన తల్లిదండ్రులు చాలా సంతోషించారు. తన డాన్స్ స్టైల్, పిల్లకి చెప్పే విధానం ఎంతో ఆకట్టుకుంటుందని తెలిపారు.

## 16న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి : సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు

నర్సీపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



ఈ నెల 16న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయ ప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు పిలుపునిచ్చారు. సోమవారం నర్సీపట్నం సిఐటియు కార్యాలయంలో సిఐటియు కన్వీనర్ టి. ఈశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అడిగర్ల రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రజావ్యతిరేక విధానాలపై జరుగు దేశవ్యాప్త సమ్మెకు కేంద్ర కార్మిక, రైతాంగం కలిసి రావాలన్నారు. బిజెపి దివాళా కోరు విధానాలతో దేశంలో అభివృద్ధి జరగలేదన్నారు. నిత్యావసర ధరలు, విరుద్యోగం తీవ్రంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం రంగ పరిశ్రమలను ప్రైవేటు కరణ చేస్తోందన్నారు. నల్ల చట్టాలను రద్దు చేయాలని, వ్యవసాయంకు మద్దతు ధర ప్రకటించాలన్నారు. సబ్సిడి కొనసాగించాలని విద్యుత్ సంస్కరణలను నిలిపివేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాసిరెడ్డి నారాయణమూర్తి ఎడిఎం జిల్లా అధ్యక్షలు కె.ప్రసన్న, అంగన్వాడి వర్కర్అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు గౌరవ అధ్యక్షులు వి.సామజ్యం, ప్రాజెక్టు కార్యదర్శి ఆర్.రమణమ్మ, కృష్ణవేణి, పరివేణి, ముఠా కార్మిక సంఘం అధ్యక్షులు ఆర్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఐటి సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌కి విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం

గాజువాక, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త



కేంద్ర ఐటి సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ విశాఖ విచ్చేసిన సందర్భంగా సోమవారం విశాఖ విమానాశ్రయంలో ఎంపి జీవీఎల్ నరసింహారావు, గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి బొండా యల్లాజీరావు తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ విశాఖ సాగరమాల సమావేశ మందిరంలో రోజ్ గార్ యోజన పథకం ద్వారా ప్రధాని మోదీ లక్ష మంది యువకులకు ఇన్‌కంటాక్స్, రైల్వే, సిఆర్ పిఎఫ్ పోస్టల్ మెడికల్ వంటి వివిధ శాఖల్లో శాస్వత ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడానికి వచ్చిన కేంద్ర మంత్రి రాజీవ్ శేఖర్‌కి ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా నియమితులైన వారికి అభినందించారని చెప్పారు.

## కేంద్రం ప్రవేశపెట్టిన ప్రతీ పథకం పేదవారి ఆకలి తీర్చుతుంది



గాజువాక ఫిబ్రవరి 12,ప్రభాతవార్త

అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందిస్తూ ప్రధాని మోదీ అనేక పథకాలను దేశ వ్యాప్తంగా అమలు చేశారని దీనిపై ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఉందని జీవీఎంసీ అడిషినల్ కమిషనర్ వర్మ, గాజువాక భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. జీవీఎంసీ 65వ వార్డు వికాస్ నగర్ రాజీవ్ ఇండోర్ స్టేడియం వద్ద వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన జీవీఎంసీ అడిషినల్ కమిషనర్ వర్మ,గాజువాక భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ కేంద్ర పథకాల ద్వారా అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా దేశ వ్యాప్తంగా ఎక్కడైనా 5లక్షల విలువైన వైద్యాన్ని ఉచితంగా పొందవచ్చని చెప్పారు. మహిళాభ్యున్నతి ఏర్పాటు చేసిన పథకాల వలన ఎంతో మంది ఆర్థికంగా నిలద్రొక్కుకోవడానికి అవకాశం కలిగిందన్నారు. ప్రతి పథకం పేదల అవసరాన్ని తీరుస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలను తెలియజేసే వివిధ స్టాళ్లను ఏర్పాటు చేశారు. వందలాదిగా జనం సభకు తరలి రావడంతో సభా ప్రాంగణం కిక్కిరిపోయింది. గాజువాక జోనల్ కమిషనర్ ప్రసాదరావు, జాతీయ మీడియా సెల్ కోఆర్డినేటర్ తారక్ ప్రసాద్, ఐసీడీఎస్ అధికారిణి నీలవేణి, పోస్టల్ అధికారి శ్రీనివాసరావు, నాయకులు సోంబాబు, ఎల్లాజీరావు, పద్మ, భువనేశ్వరి, రంజిత్ పాల్గొన్నారు.

## ఆసరా డ్వాక్రా మహిళలకు భరోసా

### 7 కోట్ల 18 లక్షలు చెక్కుల పంపిణీ : ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్



గొలుగొండ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఆసరా పథకం డ్వాక్రా మహిళలకు భరోసాగా నిలుస్తుందని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వెలుగు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపిపి గజ్జెలపు మణి కుమారి అధ్యక్షతన సర్పంచ్ కసిపల్లి అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముందుగా ఎమ్మెల్యే గణేష్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళలు పక్షపాతి నిలిచి సంక్షేమ పథకాలు తోపాటు రాజకీయాల్లో కూడా మహిళలకు సముచిత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహరెడ్డికే సాధ్యమైంది అన్నారు. గొలుగొండ మండలానికి వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 7 కోట్ల 18 లక్షలు రూపాయలు డ్వాక్రా మహిళలు అకౌంట్‌లో జమ చేశార అన్నారు. వైఎస్సార్ ఆసరా ద్వారా నాలుగు విడతల్లో సుమారు 28 కోట్ల రూపాయలు డ్వాక్రా మహిళల ఖాతాల్లోకి చేరాయన్నారు. ఈ నాలుగేళ్లలో పార్టీలు చూడకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని ఎమ్మెల్యే గణేష్ స్పష్టం చేశారు. అక్కా, చెల్లెళ్లు జగనన్నకి అండగా ఉండి ముఖ్యమంత్రిగా గెలిపించు కోవాలని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వాలు మాదిరిగా కాకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులు అకౌంట్‌లోకి వెళ్ళుతున్నాయన్నారు. కాబట్టి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ మళ్లీ అధికారంలోకి తీసుకు రావలసిన భాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు వైస్ ఎంపిపిలు సుర్ల ఆదినారాయణ జక్కు నాగమణి పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత సర్పంచులు ఫోరం అధ్యక్షులు నల్లబెల్లి శ్రీనివాసరావు యువజన విభాగం అధ్యక్షులు మాకిరెడ్డి రామకృష్ణ నాయుడు ఎంపిడిఒ రత్న కుమారి చోద్యం కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కిలపర్తి పెద్ది రాజు మండల వ్యవసాయ సహాల మండలి చైర్మన్ కొల్లు సత్యనారాయణ సర్పంచులు ఎంపిటిసిలు వెలుగు ఎపిఎం మంగ వెలుగు సిసిలు సిఎలు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఐటీ కన్వీనర్ మళ్ల కాళీశ్వరరావు ఆధ్వర్యంలో పల్లెకు పోదాం

మునగపాక, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



మండలం గొల్లలపాలెం గ్రామంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా మార్గదర్శకత్వంలో రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పిలుపు మేరకు పల్లెకి పోదాం రా అనే కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా మళ్ల కాళీశ్వరరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కల ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని, రామ రాజ్యం స్థాపించే లక్ష్యాన్ని సహకారం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్లపు రాజేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి భార్గవాచార్యులు, మండల ఉపాధ్యక్షుడు మల్లయ్య నాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాటు సారాతో ఒక వ్యక్తి అరెస్టు

గొలుగొండ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మండలంలో అమ్మపేట గ్రామంలో నాటు సారా అమ్ముతున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు గొలుగొండ ఎస్సై కృష్ణారావు తెలిపారు. అమ్మపేట గ్రామానికి చెందిన కూడా సోంబాబు వద్ద 10 లీటర్ల నాటసార పట్టు పడిందని వెంటనే అదుపులకు తీసుకొని సారాను స్వాధీనం చేసుకున్న మన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించామని ఎస్సీ తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపటి భవిష్యత్తు తరాలకి మార్గదర్శకం.. మన పిల్లల భవిష్యత్తుటిడిపితోనే

### ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుళ్లి సుబ్బారావు

పాడేరు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



పాడేరు నియోజకవర్గం పాడేరు మేజర్ పంచాయితీలో బక్కలు పనుకు గ్రామం, గుడివాడ గడ్డి కాలనీ, పిఎంఆర్సి గ్రామంలో తెలుగు దేశం పార్టీ విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం కార్యక్రమం విజయవంతం చేయాలని కొట్టగుల్లి సుబ్బారావు పిలుపునిచ్చారు. రేపటి భవిష్యత్తు తరాలకి మార్గదర్శక మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడిగా మనం ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని తుగ్లక్ వైఎస్సార్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చాలని సూపర్ సిక్స్ పథకాలతో నారా లోకేష్ కార్యక్రమం విజయవంతం జరుగుతుందన్నారు. ముఖ్యంగా చదువుకున్న విద్యార్థులకు మెగా డీఎస్సీ టీచర్ పోస్ట్ భర్తీకి ఎలక్షన్ ముందే నోటిఫికేషన్ జారీ చేశారు. ఇంతవరకు ఈ ప్రభుత్వానికి చదువుకున్న విద్యార్థుల పట్ల దొంగ ప్రేమ ఎలక్షన్స్ ముందు చాటుకున్న జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని ఇచ్చింది గోరంత తీసుకున్నది కొండంతలాగా నవరత్నాలు పథకాలు ఇస్తున్నామని చెప్పి సామాన్యులు నుంచి అధిక ధరలు పేరుమీద దోచుకుంటున్నారని సుబ్బారావు, మణి కుమారి అన్నారు. ఈరోజు తినే వస్తువులు దగ్గర నుంచి అన్ని ఇబ్బందులు పడుతున్నటువంటి రోజులు రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ చేపట్టిన శంఖారావం ప్రజల్లో విజయవంతం చేసి తీసుకువెళ్లాలని ఆకాంక్షతో ఈరోజు ఈ కార్యక్రమం జయప్రదం చేసినటువంటి గ్రామ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మత్యరాస మణికుమారి హాజరై మాట్లాడుతూ మహిళలకు భద్రత కల్పించింది. తెలుగుదేశం పార్టీ, గిరిజన మహిళలు అసెంబ్లీలో అడుగుపెట్టారు అంటే దానికి కారణం తెలుగుదేశం పార్టీ అని, డ్వాక్రా సంఘాలు గాని, ఆశా వర్కర్ గానిఅది నియమించారంటే కేవలం తెలుగుదేశం పార్టీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాడేరు మేజర్ పంచాయితీ కొట్టగుల్లి ఉషారాణి, మాజీ ఎంపీపీ ముత్యాలమ్మ, టిఎన్ఎస్ఎఫ్ వినోద్, మాజీ సర్పంచ్ పిన్నయ్య దొర, జనసేన నాయకురాలు బొంకుల దివ్యలత, పీర్ బి, బేరా శిరీష, మామిడోడ లక్ష్మి, సుంకర ఏరుకులమ్మ, హిమంత్ శోభ, గ్రామ ప్రజలుఅధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫారాలను త్వరితగతిన పరిష్కరించండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త

అపరిష్కృతంగా ఉన్న ఫారంలను త్వరతగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఎన్నిక ప్రక్రియపై తహశీల్దారులు, ఎంపిడిఓలతో సోమవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారం 6, ఫారం 7,8లను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. నిజమైన ఓటర్లను తొలగించలేదని పొలిటికల్ పార్టీలకు సమాచారం అందించాలని అన్నారు. 1056 ఫారం 6 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఫారం 6లను చింతపల్లి, జి.మాడుగుల, రంపచోడవరం బూత్ స్థాయి అధికారి లాగిన్ పరిశీలించాలని సూచించారు. ఫారం 7 పాడేరు, రాజవొమ్మంగి, ఫారం 8 చింతూరు, మారేడుమిల్లి, వై.రామవరం తహశీల్దారులు పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. వారం రోజులకు మించి బి.ఎల్.ఓ లాగిన్‌లో పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఎంపిడిఓలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని, పోలింగ్ సిబ్బంది ఎక్కడ ఉండాలో గుర్తించాలని అన్నారు. ఈ ఎన్నికల శిక్షణకు అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని చెప్పారు. వివిఎంలు పోలింగ్ పార్టీల దగ్గరే ఉండాలని, పోలింగ్ సిబ్బంది ఎక్కడ ఉంటే ఈవిఎంలు అక్కడే ఉండాలని చెప్పారు. బీమా క్లెయిమ్స్ పరిష్కారంలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీమా ఏజెంట్లు డబ్బుకు డిమాండు చేయకూడదని అన్నారు. పంచాయితీ కార్యదర్శులతో ఎంపిడిఓలు బీమాపై సమీక్షించాలని సూచించారు. ఎంపిడిఓలు, తహశీల్దారులు అనధికారంగా సెలవులు పెట్టకూడదని పేర్కొన్నారు. ఎంపిడి ఓలు, తహశీల్దారులు ఐటిడిఏ పిఓల నుండి సెలవులు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ సిఇఓలకు సెలవు పెట్టడానికి వీలు లేదన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు పక్కాగా అమలు చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రానికి సమీపంలో ఉన్న గ్రామ సచివాలయం భవనాల్లో రాత్రి మకాం చేయవచ్చన్నారు. రంపచోడవరం, చింతూరు ఐటిడిఏ పిఓలు సూరజ్‌గనోరే, చైతన్య, 22మండలాల తహశీల్దారులు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన




నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

అచ్యుత్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాగర దుర్గ, సింహాద్రి (విశాఖపట్నం) హైమ ఆసుపత్రులు సంయుక్తంగా ధర్మవరం- అగ్రహారం తులసీ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ శిబిరంలో 301 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది. వైద్యులు 27 మందికి కంటికి ఆపరేషన్ అవసరం అని గుర్తించారు. మంగళవారం పాయకరావుపేట హైమ నేత్రాలయంకి పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సాగర దుర్గ, సింహాద్రి హాస్పిటల్స్ ఎండి.కృష్ణ, డాక్టర్ శుభకర్, డాక్టర్ దీపికా, ఫాతిమా, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు బండి నాగేశ్వరరావు, కొమ్మిరెడ్డి సురేష్, పడాల మణికంఠ, కుప్పిన గంగాధర్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ మండల కమిటీలో బొంది గుర్రన్నకి చోటు...



నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ప్రధాన కార్యదర్శిగా బొందు గుర్రన్నకు చోటు లభించింది. జనసేన పార్టీ నాయకులు పాయకరావుపేట నియోజకవర్గం ఇన్‌చార్జి గెడ్డం బుజ్జి ఆదేశాల మేరకు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. నక్కపల్లి మండల కమిటీ నియమించినందుకు రాజయ్యపేట జనసేన నాయకులు జనసైనికులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రపంచ బాల క్యాన్సర్ దినముపై అవగాహన : డా.కుప్పిలి సురేష్‌బాబు



పీఎం పాలెం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ప్రపంచాన్ని వణికిస్తున్న మహమ్మారిలో క్యాన్సర్ ది ప్రముఖ స్థానం చిన్నారులపై కూడా ఈ క్యాన్సర్ కారకాలు విస్తరిస్తున్నాయి. క్యాన్సర్ లక్షణాలు రెండు సంవత్సరాల నుండి 14సం.ల మధ్యలో ఎప్పుడైనా రావచ్చు. అవగాహన లోపం వలన ముక్కుపచ్చలారని చిన్నారులు కూడా ఈ మహమ్మారి బారిన పడి మృత్యువుతో పోరాడుతున్నారు. ప్రతి సంవత్సరము ఈ బాల క్యాన్సర్ దినోత్సవం జరుపుకోవడానికి కారణం క్యాన్సర్ పై అవగాహన పెంచి దాని నివారణ మార్గాలను అన్వేషించడం. మూడు నుండి 12సం.ల మధ్యనున్న చిన్నారులకు క్యాన్సర్ వస్తుంది. 6 నుండి 12సం.ల చిన్నారుల్లో మూత్రపిండాల క్యాన్సర్, రెండు నుండి నాలుగు సంవత్సరాల చిన్నారుల్లో రెటీనా కాన్సరు 10సం.ల నుండి 12సం.ల చిన్నారులలో ఎముక క్యాన్సర్ వస్తుంది. ఈ క్యాన్సర్ రకాలు ఏమనగా బాల్య క్యాన్సర్లు పెద్ద వయసులో వచ్చే క్యాన్సర్ల వంటివి కావు, కాలుష్యము తినే పదార్థాలు, రసాయనాలు వాటి ప్రభావంతో వచ్చే ఊపిరితిత్తుల, అన్నవాహిక మూత్రాశయ క్యాన్సర్లు, వంటివి పిల్లలకు రావు, పిల్లలో ఎక్కువగా బ్లడ్ క్యాన్సర్ లుకేమియా, లింఫాటిక్ వ్యవస్థలో వచ్చే లింఫోమా, మూత్రపిండాలకు వచ్చే మూత్రపిండాల క్యాన్సర్, మెదడుకు నాడీ కణాలకు వచ్చే న్యూరో బ్లాస్టోమా ఎముకలకు వచ్చే ఆస్టియో సార్కోమా, కంటిలో రెటీనాకు వచ్చే రెటీనా బ్లాస్టోమా, దీనికి కారణాలు ఏమనగా ప్రత్యేకమైన కారణం అంటూ ఏమీ లేవు. 14సం.ల లోపు పిల్లలకు వచ్చే క్యాన్సర్లను బాల క్యాన్సర్లు అంటారు. పుట్టుకతో జన్యువుల పనితీరును అస్తవ్యస్తం అవ్వడం వంశపారంపర్యంగా కుటుంబంలో ఎవరికైనా ఉంటే పిల్లలకు క్యాన్సర్ వస్తుంది. అయితే పిల్లల్లో వచ్చే దాదాపు అన్ని రకాల క్యాన్సర్లు కూడా నివారించదగిన వే, పిల్లల్లో వచ్చే క్యాన్సర్లలో 85 శాతం నుండి తొంభై శాతం వరకు పూర్తిగా నయమవుతుంది, కీమో థెరపీ ద్వారా, ఎముక మజ్జ మార్పిడి ద్వారా, సర్జరీ ద్వారా, కూడా కోలుకుంటారు వ్యాధి నిర్ధారణ ఏమనగా ఎక్కడైనా శరీరంలో కణితి ఏర్పడితే దాన్ని నొక్కి పరిశీలించడం, రక్త పరీక్షలు, జీవాణు పరీక్ష పరీక్ష లేదా బయాప్సి అనగా ఆయా భాగాల నుండి ముక్కలు తీసి పరీక్షించడం, ఎమ్ఆర్ఐ లేదా సిటీ స్కానింగ్ చేసి పరీక్షించడం, ఆప్తాల్మిక్ స్కోప్ ద్వారా గుర్తించడం. లక్షణాలు ఏమనగా.. ముక్కులో నుంచి నోట్లో నుంచి మలవిసర్జన నుంచి రక్తస్రావం, మూడు వారాలకు మించి ఏదైనా ఎముకపై వాపు రావడం, పెరుగుదల ఆగిపోవడం, శరీరం మీద పింక్ కలర్ మచ్చలు రావడం, శరీర బరువు తగ్గడం, ఆకలి తగ్గడం, మెడలో చంకల్లో గజ్జల్లో చిన్న చిన్న గడ్డలు రావడం, రక్తహీనత రావడం, పొట్ట సైజు పెరగడం, అయితే ఈ బాల క్యాన్సర్‌కు చికిత్స ఏమనగా తల్లి గర్భంతో ఉన్నప్పుడు ఆల్కహాల్ గానీ పొగాకు గానీ తీసుకోకూడదు. కాలుష్యానికి, కెమికల్స్‌కు దూరంగా ఉండడం, అవసరమైతే గాని సిటీ స్కాన్ చేయించి కపోవడం, కీమోథెరపీ లేదా రేడియోథెరపీ మందులు ఇవ్వడం వలన, ఇమ్యునో తెరిఫీ శస్త్ర చికిత్స ద్వారా, అన్నిటికన్నా ముఖ్యం ప్రారంభంలోనే గుర్తించి సంబంధిత వైద్యుడిని సంప్రదించడంపై విధంగా సమాజ సేవలో భాగంగా ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లాకన్వీనర్ సామాజిక ప్రజావైద్యులు డా.కుప్పిలిసురేష్‌బాబు బాల్యక్యాన్సర్లపై అవగాహన కలిగించారు.

## 21న పేటకు లోకేష్ రాక శంఖారావం సభను జయప్రదం చేయండి

నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం కార్యక్రమాన్ని పాయకరావుపేటలో నిర్వహించేందుకు ఈ నెల 21న పాయకరావుపేటకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రానున్నారని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. సోమవారం నక్కపల్లి క్రిష్ టౌన్ షిప్ వద్ద గల అనిత స్వగృహం వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోసపు మాటలు అబద్ధ హామీలతో జగన్ రెడ్డి అధికారం పొంది నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలలు పూర్తయింది. విధ్వంసానికి, అరాచకం తోడై రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, యువత, నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు కార్మికులు ఇలా అన్ని వర్గాలు వైసిపి పాలనలో నరకయాతన పడ్డారని విమర్శించారు. అభివృద్ధికి, సంక్షేమానికి చిరునామాగా గత టిడిపి ప్రభుత్వ పాలన ఉంటే, అంధకారానికి, అరాచకత్వానికి ఉదాహరణగా జగన్ రెడ్డి పాలన సాగిందన్నారు. బాబు మన భవిష్యత్తు కొరకై ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించడానికి, రాక్షస పాలన అంతమొందించడానికి, ఎన్నికల రణ రంగానికి శంఖారావాన్ని పూరించడానికి మన లోకేష్‌బాబు పాయకరావుపేట నియోజకవర్గానికి ఈనెల 21న రానున్నారని ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. లోకేష్ శంఖారావం కార్యక్రమ ఏర్పాటు విశేషాలను తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ నాయకులు లాలం కాసినాయుడు వినోద్ రాజు, కొప్పిశెట్టి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## రీసర్వే పేరుతో భూస్వాములకు భూములు అన్యాక్రాంతం



నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మండలంలోని జి.జగన్నాథపురంలో రీసర్వే పేరుతో సర్వే చేసి భూస్వాములకు పేదల భూములు అన్యాక్రాంతం చేస్తున్నారని టిడిపి మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ ఆరోపించారు. సర్వే నెంబర్ 149,150,151, 152లో నానేపల్లి సత్యనారాయణ మరికొంత మంది రైతులు వారిపేరట పాసుపుస్తకాలు, సొంత భూములలో ఇప్పటికివరకు వారేసాగు చేసుకొనియున్నారు. రీసర్వేలో భూసరిహద్దుల చట్టం 1923లో 9(2) ప్రకారం రైతుల పేరిట నోటిసులు అందజేశారు. ఆన్ లైన్‌లో మాత్రం పేదల భూముల ప్రక్కన కాకినాడకు చెందిన ఒక భూస్వామికి 30 ఎకరాలు ఉండటంతో ఆయన పేరట ఎకరం, అర ఎకరం ఉన్న రైతులు భూములు వారి పేరట రికార్డులు నమోదు చేశారని అన్నారు. పేదల భూములు పెత్తందారుల సొత్తుగా ఈ ప్రభుత్వంలో మారిందని అన్నారు. రికార్డులు పరిశీలించి పేద రైతులకు న్యాయం చేయాలన్నారు. నానేపల్లి రాఘవ. నానేపల్లి రాఘవ మారిశెట్టి నానాజీ అమలాపురం సర్పంచ్ శంకర్రావు పొక్కుర్తి నాగేశ్వరరావు కక్కుర్తి రాజు జోగిరాజు, ఎరిపిల్ల అప్పలరాజు ప్రసాదు నూకరాజు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్‌లతో కలకలలాడనున్న జాతీయ రహదారి

### ఎంపీ సత్యవతికి కృతజ్ఞతలు తెలిపిన వైకాపా రాష్ట్ర నేత వీసం



నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

జాతీయ రహదారి ప్రయాణికులతో పాటు రహదారి ఆనుకొని ఉన్న ప్రధాన గ్రామాల ప్రజలు చిరకాల కోరికను అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బిశెట్టి సత్యవతి నెరవేర్చారు. రానున్న కాలంలో పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం దేవవరం శివారు ఒడ్డిమెట్ట జాతీయ రహదారి మొదలుకొని ఎస్ రాయవరం మండలం పెనుగొల్లు, ధర్మవరం వరకు సెంట్రల్ లైటింగ్ మంజూరు అయింది. ఇప్పుడు ప్రధాన గ్రామాల సెంటర్లో లైటింగ్లతో సెంట్రల్ కళకళలాడనున్నాయి. ఈ మేరకు ఇంత పెద్ద కార్యక్రమాన్ని పాయకరావుపేట నియోజకవర్గం మంజూరు చేసిన పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బిశెట్టి సత్యవతికి రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 138 లైట్లు వరకు ప్రధానమైన నక్కపల్లి, గోకులపాడు, వేంపాడు టోల్ ప్లాజాతో పాటు అన్ని ప్రధాన రహదారి సెంటర్స్‌లో ఈ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయనున్నారని చెప్పారు. ఒడ్డిమెట్ట (ఆరు) వద్దండపురం (14) వేంపాడు(14) టోల్ ప్లాజా(9 )కాగిత ఆరు వెదుళ్ళ పాలెం (ఆరు) నక్కపల్లి ఉపమాక సెంటర్‌తో పాటు (45) గోకులపాడు (28) పెనుగొల్లు(10) ఇంతటి గొప్ప కార్యక్రమానికి ఎంపీ సత్యవతి నిధులు మంజూరు చేసినందుకు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు నివారణకు ఈ లైటింగ్ సిస్టం ఎంతో ఉపయోగపడుతుందని రామకృష్ణ అన్నారు. భవిష్యత్తులో ఒడిమెట్ట మొదలుకొని జాతీయ రహదారి పెనుగొల్లు వరకు ఈ లైటింగ్ వల్ల ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

## అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోండి : తహశీల్దార్‌కు వినతి



నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన భూములు రీ సర్వే విషయంలో పలు అక్రమాలకు పాల్పడ్డారని, పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ తహశీల్దార్ శ్రీకాంత్‌కు వైకాపా నాయకులు గొర్ల బాబురావు ఆధ్వర్యంలో స్పందనలో భాగంగా సోమవారం వినతిపత్రం అందజేశారు. గతంలో పనిచేసిన రీసర్వే డిటి ప్రస్తుతం పనిచేస్తున్న సర్వేయర్ కలసి అప్పట్లో ఈ అక్రమాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రీ సర్వే తమ భూములను వేరొకరికి మార్చేశారని నర్సీపట్నంకు చెందినవిజయ్ కుమార్ తహశీల్దారు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాకుండా న్యాయం పూడి వద్ద 1.22ఎకరా భూమిని బుచ్చిరాజు పేటకు చెందిన అప్పారావు, కూరపాటి అప్పారావు, మాసకృష్ణలకు చెందిన 30సెంట్లు రీ సర్వేలో వేరొకరికి మార్చేసారని, తక్షణమే విచారణ చేపట్టాలని బాధితులు కోరారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ శ్రీకాంత్ విచారణ చాపడతామని తెలిపారు.

## నక్కపల్లిలో ఓటరుకు అవగాహన కార్యక్రమం

నక్కపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఎస్‌వీప్ -2024లో భాగంగా నక్కపల్లి మండల కేంద్రం సచివాలయం వద్ద ఎలక్షన్ నోడల్ అధికారి శ్రీనివాస్ ఓటరుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి అని 18 సం.లు నిండిన యువతి యువకులు ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓటర్లు తో ప్రతిజ్ఞ చేయించారు. సోమవారం సాయంత్రం ఓటరుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ చేతుల మీదుగా అవగాహన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, రెవెన్యూ కార్యదర్శి కామరాజు, ఉప సర్పంచ్ వీసం రాజు.అల్లాడ కొండబాబు. సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం, 13 ఫిబ్రవరి, 2024


# సీఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసిన రాజ్యసభ వైసీపీ అభ్యర్థులు





8లో

పార్టీకి నాడు, నేడు ఎప్పుడూ

## అండగా నిలబడింది కార్యకర్తలు : నారా లోకేష్



11లో

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

1500 పోలీసులతో బందోబస్తు -అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు -బాంబు, స్నిఫర్ డాగ్ స్క్వాడ్లతో తనిఖీలు -పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్



11లో

## నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

జగదాంబ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహనరెడ్డి ఈనెల 13వ తేదీన జరగనున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా 13వ తేదీ మధ్యాహ్నాం సిఎం నివాసం నుంచి మధ్యాహ్నాం 4 గంటలకు బయల్దేరి గన్నవరం ఎయిర్‌పోర్టుకు 4.20 నిమిషాలకు రోడ్డు మార్గంగుండా చేరుకుంటారు. 4.30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు మిగతా 8లో

కొణతాలకు పిలుపులేదు... శివశంకర్‌కు ఆహ్వానం లేదు

## కొత్తవారికి అందలం... పాతవారికీ ఛీదరింపులు

### జనసేనలో నాగబాబు విన్యాసాలు



విశాఖసిటీ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

రాజకీయాలల్లోనైనా, ఉద్యోగంలోనైనా రంగం ఏదైనా భజన చేస్తూంటేనే వాళ్ళవైపు చూస్తూం టారని ఏ రంగంలోనైనా ఇది సహజం .కానీ సినిమా వాళ్ళకి ఇంకాస్త ఎక్కువగా ఉంటుంది.ప్రస్తుతం జనసేనలో ఇదే జరుగుతుంది. ఉత్తరాధ్రలో అన్న నాగబాబు చేసే విన్యాసాలు తమ్ముడు పవన్‌కళ్యాణ్‌కు తలనొప్పిగా మారుతున్నాయి. భజన బ్యాచ్‌ను పక్కనేసుకుని సీనియర్లను ముఖాన మసి పూస్తున్నారనే అరోపణలు వినిపిస్తున్నాయి.

**ఇంతకీ ఏం జరిగిందేటి....**

నాగబాబు విశాఖపర్యటన మిగతా 8లో

## 13న ఆడుదాం ఆంధ్రా ముగింపు వేడుకలు



విశాఖలో ఆడంబరంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు -పాల్గొనున్న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న క్రీడా సంబరం ఆడుదాం ఆంధ్రా పోటీల ముగింపు వేడుకలకు సర్వం సిద్ధమైంది. విశాఖ వేదికగా జరుగుతున్న ఫైనల్ మ్యాచ్‌లు మంగళవారంతో ముగియనున్నాయి ఈకార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం విశాఖకు రానున్నారు. ఆడుదాం ఆంధ్రా రాష్ట్ర స్థాయి ముగింపువేడుకల్లో పాల్గొని విజేతలకు ఆయన బహుమతులు అందజేయనున్నారు. సీఎం జగన్ మంగళవారం సాయంత్రం మిగతా 8లో

గ్రామ స్థాయి క్రీడాకారుల ప్రతిభను బయటకు తీయాలనే

## జగనన్న ఆలోచనే ఆడుదాం ఆంధ్రా

మాజీ మంత్రి ముత్తంశెట్టి, నగర కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ



8లో

## 24 గంటలూ అందుబాటులో ఉంటా



10లో

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం -అన్నీ విభాగాలను పటిష్ఠ పరిచేందుకు కృషి-మన్యం, పాడేరు ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి-విశాఖ రేంజ్ డీఐజీ విశాల్ గున్నీ

## త్వరలో జీవీఎల్ వైజాగ్ ఐడల్

గోడపత్రిక ఆవిష్కరించిన కేంద్ర నైపుణ్య అభివృద్ధి శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్



8లో

## అవంతి అయితేనే చేస్తాడు... అంటున్న సింహాచలం ప్రజలు



8లో

## టీడీపీ ఆవిర్భవించిన తొలిరోజుల్లో గండిపేట స్కూలులో రాజకీయ శిక్షణ

టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు అయ్యన్నపాత్రుడు వెల్లడి



8లో

## పంచగ్రామాలు, సింహాచల భూసమస్యలపట్ల ప్రభుత్వం ఉదారంగా ఉంది

దేవాదాయశాఖ మంత్రి కట్టు సత్యనారాయణ వెల్లడి



8లో

## గెలిపిస్తే అభివృద్ధి చేస్తా : మలసాల భరత్



8లో

## దివంగత ప్రధాని పివి నరసింహారావు విగ్రహానికి పాలాభిషేకం

శ్రద్ధాంజలి ఘటించిన బిజెపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు



8లో

## ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవం



8లో

## భూసంస్కరణ తెచ్చిన దివంగత ప్రధాని పీవీ

ఆయనకు భారతరత్న ఇవ్వటం గర్వకారణం అని ఎమ్మెల్యే కన్నబాబురాజు




8లో

## అవంతి అయితేనే చేస్తాడు అంటున్న సింహాచలం ప్రజలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

సింహాచలం పరిధిలో 1కోటి 50లక్షలు రూపాయల జీవీఎంసీ సాధారణ నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు సిసి కల్వర్టులు హాట్ మిక్స్ తారు రోడ్లు కళ్యాణ మండపం నిర్మాణంకై మాజి మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈకార్యక్రమంకి వచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు 98వ వార్డు వైసీపీ శ్రేణులు కార్యకర్తలు సాదర స్వాగతం పలకడం జరిగింది. చిన్ని చిన్న అవాంతరాలు ఎదురైనప్పటికీ బిఆర్‌టిఎస్ రోడ్లు విస్తరణలో 267 మంది ఇంటి యాజమానులకు 1:4 టిడిఆర్ ఇప్పించినందుకు అలాగే 75శాతం మంది ఇళ్ళు కోల్పోయిన వారికి 50గజాలు జగనన్న కోలనీలు తో పాటు మిగిలిన స్థలంలో ఇళ్ళు తిరిగి పున: నిర్మాణం చెసుకొనుటకు అధికారక అనుమతి ఇప్పించేలా పట్టదలతో కృషి సల్పిన అవంతికి ధన్యవాదాలు తెలిపి సంతోషంతో ఘనంగా సన్మానించిన సింహాచలం (అడవివరం) ప్రజలు. ఈసందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కత్తి మీద సాయు లాంటి ఇదే భీమిలిలో ప్రజలు నన్ను అషామాషీగా గెలిపించలేదని నిరంతరం ప్రజలు మధ్య ఉండ ఇవారికి అవసరమయ్యే సేవలు అందించాలన్నదే లక్ష్యంతో భీమిలి ప్రజలు పట్ల అంకిత భావంతో పనిచేయడం వల్లనే ప్రజలు నాకు ఎప్పుడూ మద్దతు పలకడం చేసారని ఎలక్షన్ ముందు మాటలు చెప్పి తరువాత కనపడకుండా ఉండటం నాకు రాదని చేతులతో ప్రజలకు మంచి సేవలు అందించడం నాకు తెలిసిన పాలన అని, చాలా మంది భీమిలిలో అభివృద్ధి ఎక్కడ అని సోషల్ మీడియాలో ఏవేవో ప్రచారాలు చేస్తూ ఉంటారు వారందరికి నేను చెప్పేది కొటే అభివృద్ధి అనేది వాట్సహ్ గ్రూపుల్లో సోషల్ మీడియాలోనే మీ లేనిపోని ఆరోపణలు లోనో కనపడదు ఒకసారి గ్రామాల్లో వార్డుల్లో వెళ్ళి చూస్తే కనపడుతుంది ఇదే సింహాచలం లో గత 15నుంచి ఉన్న దీర్ఘకాలిక సమస్యల ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంత మంది ప్రజా ప్రతినిధులు పాలించినా పాత గోసాల నుంచి పాత అవడివరం వరకూ రోడ్డు అభివృద్ధి కాని విస్తరణ గాని చేయలేదు దీనివలన అధిక సంఖ్యలో వాహనాదారులుతో పాటు చందనోత్సవాలు జరిగే సమయంలో ట్రాఫిక్ అంతరాయాలు ఎక్కువగా ఉండి చాలా ఇబ్బందులు సమస్యలు ఎదుర్కనే పరిస్థితి ఏర్పడేది నేను ప్రాతినిధ్యం వహించే ఇదే భీమిలి రోడ్డు విస్తరణ చేసి సమస్య పరిష్కారం చేయాలని దృడ నిశ్చయంతో 32 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించడం జరిగింది అని ఇదే క్రమంలో భూసమస్య ఉన్నప్పటికీ 1:4టిడిఆర్ కూడా ప్రస్తుతం మార్కెట్ ప్రకారం స్ట్రక్చర్ ఇప్పించడం జరిగింది. మిగిలిన స్థలంలో ఇల్లు పునర్మాణం చేసుకొనుటకకు అధికారరకంగా అనుమతులు ఇప్పించడం చేసానని ఇలా 267మందికి నష్టపరిహారం అందించడం జరిగింది. మార్కెట్ విలువ అందరికీ సమానంగా ఇప్పించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టిలో పెట్టడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి త్వరగా సమస్య పరిష్కారం చేస్తాననీ హామీ ఇవ్వడం జరిగింది. అని మాటులతో కోటలు కట్టడం మాకు రాదు చేతలతో చేసి చూపించడమే మాకు తెలుసని పాలన అని, ఎలక్షన్‌కి ముందు ఏదైతే మాటిచ్చానో అదే మాట ప్రకారం అంచె అంచెలుగా భీమిలి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు 98వ వార్డు వైసీపీశ్రేణులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్నవారు, సచివాలయం సిబ్బంది కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## త్వరలో జీవీఎల్ వైజాగ్ ఐడల్

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు, భారత దేశ అన్ని ప్రాంతాల్లో యువతలో ప్రావీణ్యాన్ని వెలికి తీసే విధంగా నైపుణ్యంతో కూడిన కార్యక్రమాలతో నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాజ్యసభ సభ్యులు ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. స్థానిక పోర్ట్ సాగరమాల ఆడిటోరియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో త్వరలో జరగనున్న వైజాగ్ ఐడల్ పోస్టర్ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను కేంద్ర నైపుణ్య అభివృద్ధి ఎలక్ట్రానిక్, ఆయిటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ విడుదల చేశారు. ఇందులో సింగింగ్ భారతీయ సంప్రదాయ నృత్యాలు పాశ్చిత్య నృత్య విభాగం, ప్రత్యేక టాలెంట్ బాక్స్ క్రికెట్ ఇలా విభాగాలలో పోటీలు ఉంటాయని 8-17, 18-25సంవత్సరాలు వారికి ఈ పోటీలు ఉంటాయని జీవీఎల్ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ సిటీ అధ్యక్షులు రవీంద్రరెడ్డి అంతర్జాతీయ ఈవెంట్ దర్శకులు వీరుమామ పాల్గొన్నారు.

## దివంగత ప్రధాని పివి నరసింహారావు విగ్రహానికి పాలాభిషేకం

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

దివంగత ప్రధాని పివి నరసింహారావుకి భారతరత్నం లభించడం ఒక తెలుగువారికే గాక దేశప్రజలందరికీ కూడా ఒక గౌరవం ముఖ్యమంగా తెలుగు వారికి ఇది గర్వకారణం, దేశ ప్రధానిగా పీవీ నరసింహారావు పాలనలో ఒక కొత్త ఆర్థిక శకానికి నాంది పలికారు అని బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. అంతరకుముందు కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనతో ఆర్థికంగా క్లిష్ట పరిస్థితికి చేరుకున్న భారత దేశ ఆర్థిక వ్యవస్థను సరళీకృత ఆర్థిక విధానాలతో గట్టెక్కించిన మహనీయుడు పీవీ నరసింహారావు అని కొనియాడారు. పి వి నరసింహారావు బిజెపికి సంబంధించిన వ్యక్తి కానప్పటికీ దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తించి పెట్టుకొని ప్రధాని నరేంద్ర మోడీ భారతరత్న అవార్డును ప్రధానం చేయడం మా పార్టీ సంస్కృతికి విధానాలకు అద్దం పడుతోంది. బిజెపి దేశ సేవ చేసినటువంటి వ్యక్తులను పార్టీలకు కులాలకు, వర్గాలకు ప్రాంతాలకు అతీతంగా గుర్తిస్తుందనడానికి ఇది నిదర్శనం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2004 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్నప్పటికీ పివి చేసిన సేవలను గుర్తించి వారికి సముచిత గౌరవం ఇవ్వలేదు అన్నారు. పీవీ మరణానంతరం కూడా ఘోరంగా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. పివి నరసింహారావు పార్థివ దేహాన్ని కూడా కాంగ్రెస్ ఆఫీసులోకి రానీయకుండా అవమానించిన ఘోర చరిత్ర సోనియా, రాహుల్ గాంధీ లది అని అన్నారు. కానీ రాజకీయాలకు అతీతంగా ప్రధాని మోడీ బాబాసాహెబ్ అంబేద్కర్ సర్దార్ వల్లభాయ్ పటేల్‌తో పాటు పీవీ నరసింహారావుని కూడా వారి స్థాయికి తగ్గ సముచిత స్థానాన్ని ఇచ్చి గౌరవించారు. ఇది దేశ సేవ చేసిన వారి పట్ల ప్రధానికి గల గౌరవానికి నిదర్శనం అని కొనియాడారు. కరుదు తెలుగు రాష్ట్రాలు,ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,పీవీ నరసింహారావుకి స్మారక చిహ్నం నిర్మించి ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించి, ఆయన పేరు మీద అవార్డులను ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామ స్థాయి క్రీడాకారుల ప్రతిభను బయటకు తీయాలనే

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం నాడు భీమిలి నియోజకవర్గం పరిధిలో గల పిఎంపాలెం అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆడుదాం ఆంధ్రా క్రీడలు పోటీలు ముగింపు కార్యక్రమమునకు విచ్చేస్తున్న సందర్భంగా ముగింపు క్రీడలకు చేపడుతున్న పనులను ఏర్పాట్లను మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎ మల్లికార్జున, నగర జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పాల్గొన్నారు. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 175నియోజకవర్గాలు ఉన్నప్పటికీ ఉత్తరాంధ్రకు సంబంధించిన సిద్ధం కార్యక్రమం విశాఖ జిల్లా పరిధిలోగల భీమిలి నియోజకవర్గంలో పెట్టడం అది ఒక గొప్ప విషయం అయితే ఇప్పుడు ఆడుదాం ఆంధ్రా క్రీడలైన కబడ్డీ వాలీబాల్, ఖోఖో బ్యాడ్మింటన్, క్రికెట్, ముగింపు కార్యక్రమం కూడా భీమిలిలో నిర్వహించడం మాకు సంతోషించదగ్గ అంశం పరిపాలనా రాజధాని విశాఖలో నిర్వహించడంలో ప్రాధాన్యత సంతరించుకున్న తరుణంలో సభకు అలాగే ముగింపు క్రీడలు వీక్షించే వీక్షకులతో పాటు క్రీడాకారులకు ఉత్తరాంధ్రనుంచి వస్తున్న ప్రజాప్రతినిధులకు ముఖ్య అతిధులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కావాల్సిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గ్రామాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు వారిలో ఉన్న ప్రతిభను బయటకు తీసే ఆలోచనకు శ్రీకారం చుట్టడం అని రాష్ట్ర స్థాయిలో క్రీడలకు పెద్దపీట ముఖ్యమంత్రి వేసారని ఈ ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలు వలన గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో ఎంతో మంది క్రీడాకారులు ప్రతిభ కనబరిచారని అని వారందరికీ మంచి భవిష్యత్తు బాట జగనన్న తప్పకుండా వేస్తారని రేపు లక్ష మంది ప్రేక్షకులతో స్టేడియం కళ కళలాడుతుందని దీనికి ఇటు ప్రభుత్వ యంత్రాంగం అధికారులు ప్రజా ప్రతినిధులు బాధ్యతతో పని చేస్తున్నారు. ఈపర్యవేక్షణలో విశాఖ జిల్లా కలెక్టర్,జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ,డిఆ ఎసిపి వివేకానంద, ముఖ్యంగా విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివనందీష్‌బాబు, భీమిలి నియోజకవర్గం వైసీపీ నాయకులు శ్రావణ్‌కుమార్ భీమిలి నియోజకవర్గం వైసీపీ శ్రేణులు, క్రికెట్ అసోసియేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసిన రాజ్యసభ వైసీపీ అభ్యర్థులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

రాజ్యసభ వైసీపీ అభ్యర్థులుగా వై వీ సుబ్బారెడ్డి, గొల్ల బాబురావు, మేడా రఘునాథరెడ్డిలు సోమవారం ఉదయం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి ఈ ముగ్గురు అభ్యర్థులకు బీఫారం అందజేశారు. తమకు రాజ్యసభ అభ్యర్థులుగా అవకాశం కల్పించినందుకు ఈ ముగ్గురు నేతలు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఈ ముగ్గురు నామినేషన్ వేశారు. కాగా రాజ్యసభ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని నిలిపితే పోటీ అనివార్యమైతే. ఈనెల 27న ఎన్నిక నిర్వహిస్తారు దీని పరిస్థితిలో శాసన సభలో సంఖ్యాబలం రీత్యా వైసీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా రాజ్యసభకు ఎన్నికవుతారు.

## టీడీపీ ఆవిర్భవించిన తొలిరోజుల్లో గండిపేట స్కూలులో రాజకీయ శిక్షణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తొలిరోజుల్లో హైదరాబాద్ లని గండిపేట స్కూల్లో తాము తీసుకున్న రాజకీయ శిక్షణే ఇన్నాళ్ళు తమను క్రమశిక్షణ తో నడిపిస్తుందని పొలిట్‌బ్యూరో సభ్యులు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. విజయరామరాజుపేటలో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన అయ్యన్న తర్వాత మరిడిమాంబ ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ.. టీడీపీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షుడు దాడి రత్నాకర్ ఆలయ కమిటీ పెద్దలతో కలిసి దర్శించుకున్నారు. ఈసందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అప్పట్లో టీడీపీ కేడర్‌కు శిక్షణఇచ్చేందుకు ఉన్న ఎన్టీఆర్ ఇద్దరిని ఎంపిక చేశారని అందులో ఒకరు తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కాగా, మరొకరు మాజీమంత్రి దాడి వీరభద్రరావు అని గుర్తు చేసుకున్నారు. సభలకు ప్రసంగాలకు సిద్ధం చేయడం మైకులో మాట్లాడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా శిక్షణ పొందామని అది ఇప్పటివరకు టీడీపీ ని నడిపిస్తోందంటూ అప్పట్లో జరిగిన పలు సన్నివేశాలను వలోప్పలతో చెప్పి అందరినీ నవ్వులతో ముంచెత్తారు. ఈకార్యక్రమంలో 82వ వార్డు టీడీపీఇన్చార్జి పోలారపు త్రినాధ్, మళ్ల సురేంద్ర, బొద్దెడ జోగినాయుడు, దుర్గారెడ్డి నీలబాబు బొద్దా ప్రసాద్ మరిడిమాంబ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో బిఎస్ఎన్ఎల్ సహకారంతో ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్స వంలో భాగంగా ముఖ్య అతిధులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ముఖ్యఅతిధిగా ప్రిన్సి పల్ జనరల్ మేనేజర్ బిఎస్ఎన్ఎల్ విశాఖ ప్రిన్సి పల్ జి.అడమ్, నైపుణ్యాభివృద్ధిలో బిఎస్ఎన్ఎల్ ఇంక్యుబేషన్ సెంటర్ ఎలా కీలకపాత్ర పోషించిందో వివరించారు. ఇది భారతదేశపు రెండవ బిఎస్ఎన్ఎల్ ఇంక్యుబేషన్ సౌకర్యం అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ టెక్నాలజీ తరగపువలస,బిఎస్ఎన్ఎల్ మధ్య మౌవ్ సంతకం చేయబడింది. మెరుగైన ప్లేస్‌మెంట్ కోసం ప్రయోగాత్మక శిక్షణ కోసం ఈ బిఎస్ఎన్ఎల్ ఇంక్యుబేషన్ సెంటర్ ను ఉపయోగించండి అని తెలిపారు. గౌరవ అతిధిగా డాక్టర ఎం సత్యప్రసాద్ డిజిఎం విశాఖ,భారతదేశ ప్రస్తుతం టిసిఎస్, సిడిఏసీ ఉపయోగించి మొబైల్ విడిభాగాలను సిద్ధం చేస్తుంది. విద్యార్థులందరూ వినూత్న ఆలోచనలతో రావాలి అని పిలుపు నిచ్చారు. విశిష్ట అతిధి ఏజీఎం బిఎస్ఎన్ఎల్ బి ఎస్ శ్రీనివాసరావు, మాట్లాడుతూ విద్యార్థులందరూ పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందాలి అని కళాశాల ప్రిన్సి పాల్ డా. బి మురళికృష్ణ విద్యావేత్తలు,పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడానికి ఇంక్యుబేషన్ సెంటర్ ఉపయోగించ బడుతుంది. కళాశాల చైర్మన్ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్‌తో కలిసి ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు. గ్రామీణ నేపధ్యం ఉన్న విద్యార్థులు తమ సొంత స్టార్టప్‌లను ప్రారంభించడానికి ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పొందడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు పారిశ్రామిక అవసరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పారిశ్రామిక సందర్శనలను ఎప్పటికప్పుడు ప్లాన్ చేస్తున్నారు.అనంతరం కళాశాల డైరెక్టర్ డా.ఎ చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిశ్రమల్లో డిమాండ్‌కు అనుగుణంగా విద్యార్థులు తమ ఆలోచనలను ఇంకు బేషన్ సెంటర్‌లో ఆవిష్కరించి అమలు చేయవచ్చుని తెలిపారు.

## గెలిపిస్తే అభివృద్ధి చేస్తా :మలసాల భరత్

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాధ్ ప్రోత్సాహంతో తనను అనకాపల్లి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్తగా నియమించారని మలసాల భరత్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక విజయ రెసిడెన్సి నియోజకవరగం స్థాయి విలేకరుల సమావేశం కార్యక్రమంలో భరత్ పాల్గొని మాట్లాడుతూ తనను సమన్వయకర్తగా నియమించిన తక్కువ కాలంలోనే భరత్ అనే పేరుగా తనను నియోజకవర్గం ప్రజలకు పరిచయం చేయడంలో పత్రికలు ఎంతగానో సహకరించాయన్నారు. రాబోయే ఎన్నికల్లో సీఎంగా జగన్మోహన్‌రెడ్డిని మరలా మనమంతా చూడాలని అదేవిధంగా తనను వైసీపీ ఎమ్మెల్యేగా గెలిపించేందుకు అందరి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఐదేళ్లలో సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ రాజకీయ నేపధ్యంలో గల కుటుంబం నుంచి వచ్చిన మలసాల భరత్‌ను అత్యధిక మెజార్టీతో రానున్న ఎన్నికల్లో గెలిపించాల్సి న బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యావేత్త స్థానికుడైన భరత్‌ను గెలపించడం ద్వారా నియోజకవరగం మరింత అభివృద్ధి బాటలో నడిపేందుకు అందరి సహాకారం అవసరమన్నారు. రాష్ట్ర వాటర్‌వేస్ అధారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం హాయాంలో ఐదేళ్లలో సీఎం జగన్ ఆశీష్సులతో అనకాపల్లి నియోజకవర్గంలో మంత్రి గుడివాడ అమర్నాధ్ సహకారంతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌ను కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూకాంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళి ఎంపీపీలు గొర్లి సూరిబాబు,గలగా గున్నయ్యనాయుడు,మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు,మళ్ళ బుల్లిబాబు,డాక్టర్ యశ్వంత్ డాక్టర బొడ్డేడ నరసింహారావు,డాక్టర్ రామ్మూర్తి జాజుల రమేష్,పీలా రాంబాబు,కోణతాల భాస్కరరావు,ఉగ్గిన అప్పారావు,కేఎం నాయుడు,వేగి త్రినాథ్ సకలా గోవింద కేఎం నాయుడు,భీశెట్టి జగన్,సూరిశెట్టి రమణఅప్పారావు,బొడ్డేడ శివ తదిరులు పాల్గొన్నారు.

## 13న ఆడుదాం ఆంధ్రా ముగింపు వేడుకలు

7వ పేజీ తరువాయి..

4గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలదేరి విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడ సీఎం పాలెంలోని వైఎస్సార్ క్రికెట్ స్టేడియంలో క్రికెట్ ఫైనల్ మ్యాచ్ వీక్షిస్తారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ముఖ్య మంత్రి ప్రసంగిస్తారు. ఆ తర్వాత విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు ఈకార్యక్రమం అనంతరం బయలుదేరి రాత్రికి తాడేపల్లి చేరుకుంటారు.

## భూసంస్కరణ తెచ్చిన దివంగత ప్రధాని పీవీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

భూసంస్కరణ తెచ్చిన దివంగత ప్రధాని పీవీ నరసింహారావు చేసిన పనులు భారత ప్రజలకు చిరాస్థాయిగా ఉండే విధంగా భూసంస్కరణలను తెచ్చారని ఎలమంచిలి శాసనసభ్యులు యు వి రమణమూర్తి రాజు అన్నారు. సోమవారం నాడు స్థానిక గాయిత్రి సేవా ట్రస్ట్ ఏర్పాటు చేసిన భారతరత్న పురస్కార వేడుకలు స్థానిక పీవీ కాంప్లెక్స్ లో ఉన్న పీవీ నరసింహారావు విగ్రహం వద్దఏర్పాటు చేయగా స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మ ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్తా పూలమాలలు వేసి వేడుకలు ప్రారంభించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ అప్పట్లో ప్రధాని రాజీవ్ గాంధీ కాల్పుల్లో మృతి చెందిడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాని అబ్యర్థి ఎంపికలో అనేమందినిక గుర్తించి పీవీ నరసింహారావునాయకుడిగా ఎంపిక చేసి పోటీలో దింపగా తక్కువ మెజార్టీతో ప్రధానిగా పదవి చేపట్టి ఐదు సంవత్సరాలు నిర్విరామంగా పరిపాలన చేసి ప్రజా సంక్షేమం కొరకు అనేక సంస్కరణలు చేశారని దాని గుర్తించే నేడు భారత ప్రభుత్వం భారతరత్న అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు సంక్షేమ పధకాలు అమలుచేశారని అన్నారు. ఈకార్యక్రమంలో కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మల్ల కొంబబాబు సచివాలయాల కన్వీనర్ కర్రి శివ గాయిత్రి సేవా ట్రస్ట్ అధ్యక్షులు సిహెచ్ సోమేశ్వరరావు, కార్యదర్శి పెద్దింటి సూర్యనారాయణమూర్తి, గోసాల అధ్యక్షులు పట్టాభి రామయ్య, సిస్టల సన్యాసిరావు, మాస్టారు చార్టెడ్ అకౌంటెంట్ బండారు బంగారు శెట్టి ఘంటసాల కల్చర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆధారి పూరి జగన్నాధం నాగరాజు పాల్గొన్నారు.

## కోణతాలకు పిలుపులేదు... శివశంకర్‌కు ఆహ్వానం లేదు

7వ పేజీ తరువాయి..

ముందు కలసి వున్న జనసేనలో విభేధాలు ప్రరాంభమైయ్యాయి. గత పదేళ్లుగా పార్టీ జండా మోస్తున్న వారికి గాని సీనియర్లకు పక్కన పెట్టేయడం వివాదంగా మారింది. కొండంత ఆశతో ఇటీవల పార్టీలో చేరిన ఉత్తరాంధ్రా సీనియర్ నేత మాజీ మం త్రి , అనకాపల్లి మాజీ ఎంపీ కొణతల రామకృష్ణకు అనకాపల్లిలో జరిగన నాగబాబు పర్యటన, సభలకు సంబంధించి ఆహ్వానమే లేదు. అయిన అనకాపల్లిలోనే వున్నా ఆ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో నాగబాబు చేసే నియోజక వర్గ సమీక్షలకు ఎవ్వరూ పిలవని కారణంగా హాజరు కావడం లేదు. నాగబాబు నుంచి ఆహ్వానం గాని సమాచారం లేకపోవడమే ఇందుకు కారణమని తెలిసింది. పదేళ్ల క్రితమే పార్టీలో చేరి అప్పటి నుంచి విశాఖ పార్టీ కార్యాలయ బాధ్యతలను చూస్తూన్న మాజీ అధికారి శివశంకర్ మొన్నటి వరకూ పెందూర్తి నియోజక వర్గ ఇన్చార్జి పెందూర్తిలో ఆ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నాగబాబు చేసే నియోజక వర్గ సమీక్షలకు పిలవని కారణంగా హాజరు కావడం లేదు. నాగబాబు ఆహ్వానం , సమాచారం లేకపోవడమే ఇందుకు కారణమని తెలిసింది. పదేళ్ల క్రితమే పార్టీలో చేరి అప్పటి నుంచి విశాఖ పార్టీ కార్యాలయ బాధ్యతలను చూస్తూన్న మాజీ అధికారి శివశంకర్ మొన్నటి వరకూ పెందూర్తి నియోజకవర్గ ఇన్చార్జి పెందుర్తిలో గురువారం నాగబాబు నిర్వహించిన సమీక్షకు విచిత్రంగా శివశంకర్‌కు ఆహ్వానం అందలేదు, దీంతో ఆయన అనుచరులు సమావేశంలో గోడవకు దిగారు .చివరకు విసుగు చెందిన శివశంకర్ మాధవధారలోని పార్టీ కార్యాలయాన్ని మూసేయాలనే నిర్ణయనికి వచ్చారు. మరో సీనియర్ నేతే బొలిశెట్టి సత్యది కూడా దాదాపుగా ఇదే పరిస్థితి

### జనబలం లేని సతీష్‌కే ప్రాధాన్యత ....

ఇటీవల పార్టీలో చేరిన వ్యాపార వేత్త సుందరపు సతీష్‌కు జనబలం లేదు. గతంలో రాజకీయ నాయకుడు అనుభవంలేదు ఒక కార్పొరేట్‌కంపెనీ వద్ద కాంట్రాక్టులు చేసే ఆయన ఆ కంపెనీ నుంచి భారీగా నిధులు ఇప్పిస్తానని చెప్పి పార్టీలో చేరారని టాక్ ఆయన సోదరుడు సుందరపు విజయ్‌కుమార్ యలమంచిలి ఇన్చార్జి ఆయన చేరిక సందర్భంగా విశాఖలో నిర్వహించిన సభకు జనం కరువయ్యారు. ఆయన ఆయనకే ప్రాధాన లభిస్తుంది. 2009 ప్రజారాజ్యం లో జరిగిన పొరపాట్లే ఇప్పుడు నాగబాబు నేతృత్వంలో జరుగుతున్నాయని అప్పటి ప్రజారాజ్యం ఇప్పటి జనసేన నేతలు ఆవేదన వ్యక్తం చేస్తూన్నారు. పవన్ కళ్యాణ్ పర్యటనల సమయంలో నేతలందరికీ వారి స్థాయికి తగ్గట్టుగా ప్రాధాన్యత లభిస్తున్నప్పటీకి నాగబాబు మాత్రమే ఒకరిద్దరిని వెంటేసుకొని మిగిలిన వారిని దూరం చేస్తున్నారని జనసైనికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రజారాజ్యంలోనూ నాగబాబు ప్రవర్తన ఇలాగే వుండేదని గుర్తు చేస్తున్నారు.

## పంచగ్రామాలు, సింహాచల భూసమస్యలపట్ల ప్రభుత్వం ఉదారంగా ఉంది

జగదాంబ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

పంచగ్రామాలు, సింహాచలం దేవస్థానం భూ సమస్యలపట్ల ప్రభుత్వం ఉదారంగా ఉందని, భూ అనుభవదారు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని రాష్ట్ర ఉపముఖ్యంత్రి, దేవదాయశాఖ మంత్రికట్టు సత్యనారాయణ వెల్లడించారు. సింహాచలం భూసమస్యలపై ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు, భూ అనుభవదారులతో సమీక్షా సమావేశాన్ని ఉపముఖ్యమంత్రి సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో నిర్వహించారు. పంచగ్రామాలు, సింహాచలం భూముకు సంబంధించిన భూ అనుభవదారు సమస్యలను భాధితుల తరుపున ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. అయితే ఈ సమస్య ప్రభుత్వ పరిధిలో కాకుండాకోర్టు పెండింగ్‌లో ఉందనే విషయన్ని స్థానికలకుతెలిచేయడం జరిగిందన్నారు. అయినప్పటికి భూ అనుభవదారులకు ఎటువంటినష్టం వాటిల్లకూడదనే సదుద్దేశ్యంతో ఈ వారంలోనే అడ్వకేట్ జనరల్‌తో చర్చించి కోర్టులో అఫిడవిట్ ఫైలు చేసి హియరింగ్ వచ్చేలా ప్రయత్నిస్తామని ఉపముఖ్యమంత్ర ఈ సందర్భంగా హామీ ఇచ్చరు. ప్రజాప్రతినిధుల సూచనలతో పాతబడిన భవనాలకు ఆయా భవన యజమానులు మరమ్మత్తులు చేసుకునేఅ అధకరులక తగిన సూచనలు చేసామన్నారు. ఈలోగా ఈ సమస్యనుర్టుద్వారా పరిష్కరించేందుకు కృషిచేస్తమని ఉపముఖ్యమంత్రి తెలిపారు.భీమిలి శాసనసభ్యులు,మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పెదుర్తిఎమ్మెల్యే అదీప్‌రాజు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా సింహాచలం దవస్థానం భూఅనుభవదారుల సమస్య పెండింగ్‌లో ఉందని, దీఇపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి లబ్దిదారులకుశాశ్వత పరిష్కారం లభించేలా చర్యలుతీసుకోవాలని కోరారు.

## నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

7వ పేజీ తరువాయి..

నుండి బయల్దేరి విమానంలో బయల్దేరుతారు. 4.30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరి 5.20కి హెలికాప్టర్‌పై బయల్దేరి ఐటి హిల్ నెం.3 మధురవాడకు చేరుకుంటారు. 5.45కి ఐటిహిఇల్ నెం.3 మధురవాడ నుంచి బయల్దేరి 5.50కి మధురవాడ డాక్టర్ వైఎస్ఆర్ ఎసిడి-విడిసిఎ క్రికెట్ స్టేడియం గేట్ నెం.1 పిఎం పాలెంకు రోడ్డుమార్గంగుండా చేరుకుంటారు.6.గంటలకు పిఎంపాలెం డాక్టర్ వైఎస్సార్ ఎసిడి-విడిసిఎ క్రికెట్ స్టేడియంలో 8 గంటల వరకు డ్రోన్‌షో,కల్చరల్, లైట్స్ షో, ఫైర్‌వర్క్స్ ప్రదర్శన అనంతరం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగం, అనంతరం కెప్టెన్లకు బహుమతి, మెమెంటోలుప్రదానం కార్యక్రమంలో పాల్గొంటారు. 8.05గం.కు విడిసిఎ క్రికెట్ స్టేడియం నుంచి బయల్దేరి విశాఖ పట్నం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 8.35కు ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరి విమా నంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.అక్కడ 9.25 నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టునుండి బయల్దేరి 9.30కి సిఎం నివాసానికి 9.50కు సిఎం జగన్మోహనరెడ్డి నివాసానికి రోడ్డుమార్గంద్వారా చేరుకుంటారు.

## నేడు చీడిపాలెంలో జగన్నన ఆరోగ్య సురక్ష కార్యక్రమం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం గడుఒకుర్తి పంచాయతీ చీడిపాలెం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లాగరాయి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.కె.ఉషశ్రీ తెలిపారు. గడుఒకుర్తి పంచాయతీ లోగల గడుఒకుర్తి, చీడిపాలెం, బూసిలిపాలెం, బోనంగిపాలెం, గొబ్బిలమడుగు, దోనెలపాలెం గ్రామాలకు చెంది అనారోగ్య సమస్యలతో ఉన్నవారు ఈవైద్యశిబిరానికి వచ్చి వైద్యపరీక్షలను చేయించుకోవాలని అన్నారు. కంటి సమస్యలతో సతమతమయ్యే వారికి కూడా పరీక్షలను చేయడం జరుగుతుందన్నారు.

## అగ్ని ప్రమాద బాదితులకు సహాయాన్ని అందించిన అధికారులు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం అప్పలరాజుపేట గ్రామానికి చెందిన సేనాపతి లక్ష్మి, సత్తిబాబుల తాటాకు యిల్లు ఆకస్మిక అగ్నిప్రమాదంలో ఆది వారం రాత్రి సర్వం కాలిపోయాయి. కట్టు బట్టలతో మిగిలారు.సోమవారం ఉదయం రాజవొమ్మంగి రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ప్రభుత్వం ద్వారా25 కిలోలు బియ్యం,నూనె ఇవ్వడం జరిగింది. రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య కూరగాయలు, నూనెను సహాయంగా అందించారు. ఎస్ఐ వెంకయ్య,రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, వైసిపి నాయకులు చీడిపల్లి అప్పారావు,విఆర్వో భూలక్ష్మి పాల్గొన్నారు.

## ఎస్ఎంఎఫ్ జి ఇండియా క్రెడిట్ ప్రత్యేక కార్యక్రమం

అల్లిపురం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ ఎన్‌బీఎఫ్‌సీలలో ఒకటైన ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కో లిమిటెడ్ తమ 6వ పశు వికాష్ డే (పివిడి) ని నిర్వహించింది.దేశంలో ఒకే రోజు నిర్వహించిన అతిపెద్ద పశు సంరక్షణ శిబిరమిది. ఈ శిబిరాలను 14రాష్ట్రాల్లోని 460కి పైగా ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించారు 1లక్షకు పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ, సేవలను అందించారు భారతదేశంలో 8కోట్ల కంటే ఎక్కువ కుటుంబాలు నేరుగా పాడి పరిశ్రమతో సంబంధం కలిగి ఉన్నాయి శ్రామిక శక్తిలో 70శాతం కు మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఈ మహిళల కృషిని స్మరించుకునేందుకు 6వ పశు వికాష్ దినోత్సవాన్ని పాడిపరిశ్రమలో మహిళలు నేపథ్యంతో వేడుక చేసుకున్నారు.ఈ కార్యక్రమం ఈఎస్‌జీఫ్రేమ్‌వర్క్‌లోని సామాజిక కోణాన్ని ప్రతిబింభిస్తుంది.

## యుఎస్ఎఫ్‌డిఎ పొందిన అపర్ణ ఫార్మాస్యూటికల్స్

జగదాంబ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

యాక్టివ్ ఫార్మాసూ ్యటికల్ ఇంగేడియెంట్స్,అడ్వాన్స్‌డ్ డ్రగ్ ఇంటర్మీడియట్స్‌తయారీలో అగ్రగామిగా ఉన్న అపర్ణ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా పైడిభీమవరం వద్ద ఉన్న తమ తయారీ కేంద్రం యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్‌డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ విఎఐ క్లాసిఫికేషన్ అందుకున్నట్టు వెల్లడించింది.ఈ కేంద్రాన్ని యుఎస ఎఫ్‌డిఎ సెప్టెంబర్ 2023 నెలలో ఆడిట్ చేసింది.నాణ్యత ప్రపంచనియంత్రణ అవసరాలకు అనుగుణంఅ కార్యకలాపాలను నిర్వమించడంలో అపర్ణయొక్క తిరుగులేని నిబద్ధతను ఈ విజయం నొక్కి చెబుతుందన్నారు.అపర్ణఫార్మాస్యూటికల్స్ మేనేజింగ్ డైరెక్టర్‌రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ క్లిరెన్స్,మా బృందం యొక్క అవిశ్రాంత ప్రయత్నాలకు నిదర్శనం.మా కేంద్రం యొక్క కంపియెన్స్ ప్రయాణం ఖశ్చితమైనదన్నారు యుఎస్ఎఫ్‌డిఎ ఆమోద ముద్రను అందుకున్నందుకు మేము సంతోషిస్తున్నామన్నారు.ఇటర్మీడియేట్‌లను అందించడం ద్వారాగ్లోబల్ హెల్త్‌కేర్‌కు సహకరించ నున్నామన్నారు.

## లక్షకుపైగా పశువులకు చికిత్స చేసిన ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్

జగదాంబ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ ఎన్‌బిఎఫ్‌సిలలో ఒకటైన ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్‌కో.లిమిటెడ్ (గతంలో ఫుల్లర్టన్ ఇండియాక్రెడిట్‌కో.లిమిటెడ్).తమ 6వ పశువికాస్‌డే (పివిడి)ని నిర్వహించింది. దేశంలో ఒకే రోజు నిర్వహించిన అతిపెద్ద పశు సంరక్షణ శిబిరమిది.ఈ శిబిరాలను 14 రాష్ట్రాల్లోని 460 కి పైగా ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించారు.1 లక్షకు పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు.భారతదేశంలో 8కోట్లకంటే ఎక్కువ కుటుంబాలు నేరుగా పాడిపరి శ్రమతో సంబంధం కలిగి ఉన్నా.ఇమరియు శ్రామికవక్తిలో 70 శాతం కు మహిలలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఈ మహిళల కృషిని స్మరించుకునేందుకు 6వ పశు వికాస్ దినోత్సవాన్ని 'పాడి పరిశ్రమలో మహిళలు 'నేపథ్యంతో వేడుక చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఈ ఎస్‌జిఫ్రేమ్‌లోఇ 'సామాజిక' కోణాన్ని ప్రతిబింబిస్తుంది.లింగవైవిద్యం యొక్కప్రాముఖ్యతను,సామాజిక ఉద్ధరణలో జోడించటాన్ని నొక్కి చెబుతుంది.ఈనెల 4నుండి పదో తేదీ వరకు దేశవ్యాప ంగా కమ్యూనిటీకోసం300 కి పైగా ఆరోగ్యసంరక్షణ శిబిరాలను నిర్వహించింది.

## టిడిపి పొత్తుతో జనసేన పార్టీ పోటీ...

**ఉమ్మడి విశాఖ జిల్లాలో 15 స్థానాలు జనసేన-టిడిపి కైవసం-జనసేనపార్టీ ఉమ్మడివిశాఖ జిల్లారూరల్-అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు-ఏజెన్సీలో త్వరలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన**

పాడేరు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



అరకు పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీ పొత్తుతో ఒక అసెంబ్లీ స్థానానికి జనసేన పార్టీ పోటీ చేస్తుందని జనసేన పార్టీ విశాఖ ఉమ్మడి జిల్లా రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు వెల్లడించారు. పాడేరు అసెంబ్లీ నియో జకవర్గ పరిధిలో వివిద మండలాల నూతన జనసేన పార్టీ అధ్యక్షులు ప్రమాణ స్వీకార మహోత్సవం అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య అధ్యక్షతన జిల్లా కేంద్రం పాడేరు జనసేన పార్టీలో ఘనంగా సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు హాజర్యారు.అంతకు ముందు జరిగిన పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో 15 అసెంబ్లీ స్థానాలను జనసేన-టిడిపి పార్టీల పొత్తుతో కైవసం చేసుకోనుందని పంచకర్ల రమేష్‌బాబు పేర్కొన్నారు .గతంలో రాష్ట్ర ప్రజలు వైసిపికి 151 అసెంబ్లీ స్థానాలు ఇచ్చిన ప్రజలు ఈ ఎన్నికల్లో కనీసం 20 స్థానాలు కూడా గెలిచే అవకాశాలు కనిపించటంలేదన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారన్నారు.ఈ ప్రభుత్వంలో గిరిజన ప్రాంతాల్లో దోపిడీ పెరిగిందని ఆయన ఆరోపించారు. బాక్సైట్, లేటరైట్, గంజాయి అక్రమ రవాణాకు ప్రోత్సా యిస్తుందని జనసేన జిల్లా రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ఆరోపించారు.త్వరలో ఏజెన్సీ లో జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పర్యటించనున్నారని రమేష్‌బాబు వెల్లడించారు.



ఈ సమావేశంలో అరకు పార్లమంట్ ఇన్‌చార్జి-పాడేరు అసెంబ్లీ ఇన్‌చార్జి డా.వంపూరు గంగులయ్య,జిల్లా ఉపాధ్యక్షులు పద్మ,కార్యదర్శి ఉల్లి సీతారామ్,సంయుక్త కార్యదర్శి కిల్లో రాజన్,వీర మహిళలు బి.దివ్యలత,దుర్గాలత,పార్వతీ,మండల అధ్యక్షులు మాసాడ బీమన్న,సీసాలి భూపాల్,టివి రమణ,తల్లే త్రిమూర్తులు,వంతాల బుజ్జిబాబు, కమల్‌హసన్,కొయ్యం బాలరాజు,సుర్ల సుమన్,గూడేపు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు .ఐదువందల బైకులతో భారీ ర్యాలీ: పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న వివిద మండలాల జనసేన పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన సందర్భంగా జిలా లపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకారం సందర్భంగా జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి,పాడేరు అసెంబ్లీ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో పాడేరులో ఐదు వందల బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు.జనసేన పార్టీ కార్యాలయం నుంచి సుంద్రుపుట్టు మీదుగా ఆర్టీరి కాంప్లెక్సు వరకూ అక్కడ నుంచి అంబేద్కర్ జంక్షన్ మీదుగా జిల్లా పార్టీ కార్యాలయం వరకూ భారీ ర్యాలీని గంగులయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఉన్న జనసైనికులు ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో జనసైనికుల నినాదాలతో పాడేరు పట్టణ పురవీధుల్లో హోరెత్తిపోయింది.

## శ్రీ విజయదుర్గాదేవి ఆలయ 22వ మహోత్సవం పత్రిక అందుకున్న వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



హనుమంతువాక సమీపంలో గల శ్రీ విజయదుర్గా దేవి ఆలయం 22వ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు శివాజీ పాలెం జనసేన పార్టీ క్యాంప్ కార్యాలయంలో పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ కి ఆహ్వానం పత్రికను అందజేశారు. ఈనెల 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పలు కార్యక్రమాలు చేపడగుతున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. భక్తులచే అమ్మవారికి 108క లశములతో క్షీరాభిషేకం అమ్మవారి పురవీధి ఊరేగింపు శాస్త్ర గులాబీ అర్చన, సహస్రనా మపారాయనం, శాస్త్ర దీపారాధన. దుర్గా హోమం అన్న సమారాధన, పూర్ణహుతి, సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సవ ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వంశీకృష్ణ యాదవ్ కి తెలియపరిచారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధ్యక్షులు ఎస్ఎస్ఎస్ ఎన్ రాజు, సెక్రటరీ నాభూషణరావు, వైస్ ప్రెసిడెంట్ ఎల్ అండ్ స్వామి పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలి




### జిల్లా ఎస్పీ సూచన

అనకాపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 36ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యలను క్షుణంగా పరిశీలించారు ఫిర్యాదుదారులు సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, ఎస్పీ సానుకూలంగా స్పందించి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈకార్య క్రమంలో ఎన్స్పెక్టర్లు, లక్ష్మణమూర్తి చంద్రశేఖర్, ఎస్సై కె సావిత్రి పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపైన కలెక్టర్‌కు వినతి

### పరిష్కారానికి కృషి చేస్తా అని హామీ

అనకాపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాలో ఉన్న జర్నలిస్టుల సమస్యలపైన పరిష్కారం కృషి చేయాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి జిల్లా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెంటకోట జోగినాయుడు కోరాడ చంద్రరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పారావు అనకాపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు శేఖర్ ల ఆధ్వర్యంలో సోమవారం స్పందనలో భాగంగా జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి కి వినతి పత్రం అందజేశారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రిడేషన్ లతో సంబంధం లేకుండా యాజమాన్యం గుర్తింపు కార్డులతో ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని అనకాపల్లి జిల్లా పాత్రికేయులకు బస్సుల్లో ఉమ్మడి జిల్లా విశాఖ కు వర్తించుటట్లు అదేశాలు జారీ చేయాలని పెండింగ్లో ఉన్న అక్రిడేషన్లు మంజూరు చేయాలని కోరుతూ ఈ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఏపీయూడబ్ల్యూజే నాయకులతో పాటు సీనియర్ పాత్రికేయులు పలువురున్నారు.

## దిలీప్‌కుమార్‌కి నేషనల్ బెస్ట్ వర్కర్ అవార్డు



విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

విశాఖ నగరానికి చెందిన బి దిలీప్‌కుమార్‌కి వీఎంపి నేషనల్ బెస్ట్ వర్కర్ అవార్డ్ ప్రకటించారు. వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సోమవారం జరిగన ఒక కార్యక్రమంలో దిలీప్‌కుమార్‌కి ఈ అవార్డ్ అందజేశారు. ఆయన ప్రస్తుతం వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా వ్యవహరి స్తున్నారు. మానవ హక్కుల పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు అందజేశారు. వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సంస్థ 2015నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తుంది. మానవ హక్కుల పరిరక్షణకు ఆయా రాష్ట్రాల్లో మానవ హక్కుల పరిరక్షణ సంఘా సేవ రంగాల్లో విశేష కృసి చేస్తున్న వ్యక్తులకు ఏటా ఈ బెస్ట్ వర్కర్ అవార్డ్ అందజేస్తారు. అవార్డ్ అందుకున్న సందర్భంగా దిలీప్‌కుమార్ మాట్లాడుతూ మావన హక్కుల ఉల్లంఘనలు జరిగిన ప్రాంతాల్లో బాధితులకు సేవలు అందిస్తున్నాము అని తెలిపారు. మహిళల పట్ల హింస, వరకట్నం, కోసం వేధింపులు బాల కార్మికులు, ఖైదీలు పట్ల వేధింపులు, కేసులు ఎన్కౌంటర్ వంటి వాటికి వ్యతిరేకంగా పని చేస్తున్నాము అని వివరించారు. ఈకార్యక్రమంలో వరల్డ్ హ్యూమన్ రైట్స కౌన్సిల్ నేషనల్ కన్వీనర్ చైర్మన్ ప్రసూన్ గోస్వామి, జాతీయ అధ్యక్షుడు డా. ఎం ఆర్ అన్సారి, నేషనల్ యాక్టింగ్ ప్రెసిడెంట్ ఎం అన్వర్ లాల్ హాక్, నేసనల్ చీఫ్ జనరల్ సెక్రటరీ గణేష్‌శంకర్ యాదవ్, నేషనల్ ప్రెసిడెంట్ జాతీయ అ ధ్యక్షుడు ఏడివి పాయల్ పోపత్ని, సౌత్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ చింతాడ శారద, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్, సాహెబ్ జాతీయ ప్రధాన కార్యదర్శి హామిదుల్లా అజ్మెన్ షేక్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## కృష్ణాకాలేజీలో పుస్తకావిష్కరణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



డాక్టర్ వి ఎస్ కృష్ణ కళాశాలలో వాణిజ్య విభాగంలో పనిచేస్తున్నటువంటి డాక్టర టి మురళీధర్ చెందిన వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పది పుస్తకాలు స్వీయ రచనతో ,రెండు పుస్తకాలు డాక్టర్ జి రాజుకుమార్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ కామర్స్, సహకారంతో కలిపి రచన చేసి, విద్యార్థుల ఉపయోగార్ధం ప్రచురించడమైనది ఈపుస్తకాలను డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి డాక్టర్ పి జయ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె రవిబాబు, ఐక్యూ ఏసీ కోర్డినేటర్ డాక్టర్ డి శ్రావణ్‌కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్గర్ పి ఉమామహేశ్వరరావు, డాక్టర్ జి అరుణ్‌కుమార్ డి రమేష్, డాక్టర్ ఎం శ్రీనివాస్, డాక్టర్ విజయప్రతాప్, డాక్టర్ శ్రీనివాస్‌ప్రసాద్ మొదలగు అధ్యాపకులు పాల్గొన్నారు.

## 98వ వార్డులో కోటి 15 లక్షలు కార్పొరేట్ నిధులతో శంకుస్థాపన



సింహాచలం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

సోమవారం 98వార్డు లో సుమారు 1 కోటి 15లక్షలు కార్పొరేటర్ నిధులతో ప్రియ గార్డెన్స్ కమ్యూనిటీ హాల్, గోశాల లే అవ ుట్, హరిప ారనగర్, ఎన్‌జిఓఎస్ కోలనీ, రోడ్లు మరియు కాలవలు 98వ వార్డు కార్పొరేటర్ పిసిని.వ రహా నరసింహం, భీమిలి ఎమ్మెల్యే అవంతి.శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ మా ట్లాడుతూ రాబోయే రోజుల్లో వార్డులో ఉన్న సమస్యలపై పరిష్కరిస్తామని, వార్డులో ఏ సమస్య ఉన్న నేరుగా నా వద్దకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 98 వార్డు తెలుగుదేశంఅధ్యక్షుడు పంచదార్ల.శ్రీనివాస్, విశాఖ పార్లమెంటరి పార్టి కార్యదర్శి లండ. శ్రీనివాస్, వార్డు ఉపాధ్యక్షులు పట్నాల.ధర్మరాజు, యువత అధ్యక్షులు గుసిడి.అవినాష్‌బాబు, తల్లాడ.రాంబాబు, బంటుబిల్లి. రవికిషోర్, బంటుబల్లి .రామకృష్ణ ,దాసరి.పైడిరాజు, పందురీ.మురళీ ,లోగిశ.శ్రీనివాస్ ,తాళ్ళ వరాహనరసింహం మరియు స్థానిక యువత ,మహిళలు పాల్గొన్నారు.

## వైభవంగా భక్త మార్కండేయ జయంతి

జగదాంబ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



వన్‌టౌన్ బురుజుపేట భావనారుషి ఈశ్వరాలయంలో పద్మశాలి ఆత్మీయ సేవా సంఘం ఆధ్వ్యంలో 9వసారి శ్రీభక్తమార్కండేయ జయంతిని మంగళధ్వని వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర బంగా ఆలయఅర్చకులు పార్వతీ పరమేశ్వరులకు భావనారుషి భద్రావతి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహామృత్యుంజయ హోమాన్ని జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దేవతా మూర్తులను దర్శించుకుని హోమం నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, శ్రీపద్మశాలి ఆత్మీయ సేవా సంఘం ప్రతినిధులు కొప్పలరామకుమార్, పి.రాజారావ ్, నర్సింగరావు, సతీష్, హేమలత తదితరులు పాల్గొన్నారు. విచ్చేసి వారందరికి తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం అందచేసారు.

## తహాశీల్దార్ రమణయ్య హత్య కేసును తేల్చే వరకు ప్రభుత్వానికి సహకరించబోం!

### ఏపీ రెవెన్యూ ఉద్యోగుల సంఘం తీర్మానం

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



రమణయ్య హత్య కేసులో ప్రభుత్వం స్పందిచే వరకూ ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించేది లేదని ఏపీ రెవెన్యూ ఉద్యోగుల సంఘం తీర్మానించింది. రెవెన్యూ ఉద్యగుల హౌస్ బిల్డింగ్‌సొసైటీ జనరల్ బాడీ సమా వేశంలో కూడా రమణయ్య హత్యను సమావేశంలోని సభ్యులందరూ ఖండించారు. అనంతరం తీవ్ర ఆవేదన వ్యక్త పరిచారు. రమణయ్య కుటు ంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ రూరల్ తహాశీల్దార్ రమణయ్యను హత్య చేసి నేటికి 10రోజుల గడుస్తున్నా ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం ఉద్యోగులను తీవ్ర మనస్థాపానికి గురిచేస్తోందన్నారు. రెవెన్యూ ఉద్యోగులు తమ విధులను ధైర్యంగా నిర్వర్తించలేకపోతున్నారని ప్రభుత్వ ఆస్తులనుకాపాడానికి భయపడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఏపీజేఏసీ అమరావతి విశాఖ జిల్లా చైర్మన్‌సత్తినాగేశ్వరరెడ్డి ఏపీఆర్ఎస్ఏ విశాఖ జిల్లా అధ్యక్షులు ఎస్ఏ త్రినాధరావు, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నగర శాఖ కార్యదర్శి వీవీవీ సత్యనారాయణ, ఏపీఆర్ఎస్ఏ సిటీ జిల్లా అధ్యక్షులు బెహరా రవిశంకర్ రెవెన్యూ ఉద్యోగుల సొసైటీ అధ్యక్షులు కృష్ణకిషోర్, నాలుగో తరగతి ఉద్యోగులు జిల్లా అద్యక్షులు నమ్మి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మద్యం పేరుతో దోచేశారు... నకలీ బ్యాండ్లతో కోట్లు మింగేశారు

### మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖసిటీ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

టీ స్టాల్ దగ్గర నుంచి ,కిళ్లీ కొట్టు వరకు అన్ని చోట్ల డిజిటల్ పేమెంట్ ప్రపంచం అంతా నడుస్తూన్నా ఈ సమయంలో ఏపీలో మాత్రం జగన్ నడిపే మద్యం దుకాణాల్లో డిజిటల్ పేమెంట్స్ కి అవకాశం లేదని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. చిన్న దుఖ ాణాలలో కూడా డిజిటల్ నడుస్తూంటే ఏపీ లో ఎంటీ ఈ రహాస్యం అని ఆయన ప్రశ్నించారు. ఈ నగదు అంతా ఎక్కడికి చేరుతుందని జగనన్న అని ప్రశ్నించారు. వీటికి లెక్కా పత్రాలు లేవని ప్రభుత్వం వీటిపై లెక్క చెప్పాగలదా అని అన్నారు. ఇంత విచ్చలవిడిగా నాసిరకం మద్యం అమ్మి పేదోడి చేసిన ఇలాంటి ముఖ్యమంత్రి చరిత్రలు తిరగేసినా దొరకరేమో అని అనుమానం వ్యక్తంచేసారు. ధరలు సంగతి దేవుడెరుగు ఐదేళ్లుగా జె బ్రాండ్లతో హానికర కిక్కు నింపారని ఆయన తెలియజేశారు. నాసిరకం మద్యం వల్ల 35 లక్షలు మంది రోగాల బారిన పడి ప్రాణాలు పాగొట్టుకుంటున్నారని తెలిపారు.

## ఉత్తర నియోజకర్గంలో పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన సీఈవో

విశాఖసిటీ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ఉత్తర నియోజకవర్గం పరిధిలో పలు పోలింగ్ స్టేషన్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్‌కుమార్ మీనా పరిశీలించారు. ఏఆర్వోలు శిక్షణ కార్యక్రమం నిమిత్తం సోమవారం విశాఖపట్నం చేరుకున్న ఆయన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునతో కలిసి ఉత్తర నియో జకవర్గ పరిధిలోని వసంతబాల పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ ఆయ న పరిశీలించారు. అక్కడ కల్పించిన వసతుల గురించి ఆరా తీశారు. ఇన్ని చోట్లా వికలాంగులు సులభంగా కేంద్రం లోపలకు చేరుకునేందుకు అనువుగా ర్యాంపులు ఉండాలని మిద్యుత్తు సౌకర్యం, తాగునీటి వసతి, ప్యాన్లు ఇతర వసతులు తప్పకుండా కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఓటర్లకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా వసతులు కల్పించాలని పటిష్ట చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప కలెక్టర్ డి.అఖిల, స్థానిక రెవెన్యూ అధికారులు ,బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా సామాజిక మార్పుకోసం పనిచేయాలి




### ప్రొఫెసర్ కె.ఎస్.చలం

జగదాంబ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మీడియా సంస్థలు సామాజిక మార్పు కు భాధ్యతాయుతమైన పాత్రపోషించలని యుపిఎస్సీ మాజీ సభ్యుడు, ద్రావిడ యూ నివర్సిటీమాజీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కెయస్.చలం అన్నారు. నగరంలోనిఅల్లూరి విజ్ఞా నకేంద్రంలో అంతర్జాతీయ దళిత మీడియా డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. అంబేద్కర్ స్థాపించి మూక్‌నాయక్ పత్రిక స్థాపన దినాన్ని ఇం టర్నేషనల్ దళిత జర్నలిస్టు నెట్వర్క్ (ఐడిఎఎన్) అంతర్జాతీయ దళిత మీడియా డే ప్రకటించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జరిగిన ఈకార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి అతిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ చలం మాట్లాడుతూ బానిసకు నీవుబానిసవని చెబితే వాఇబానిస సంకెళ్ళను వారే తెంచుకుంటారని అంబ్కేర్ భోధించారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. సమాజం అనేక కులాలుగా, మతాలుగా చీలిపోయందని అణగారిన వర్గాల హక్కులై దాడిజరుగుతున్న నేపథ్యంలో వారికి తోడుగా నిలబడాల్సిన భాధ్యత మీడియపై ఉందన్నారు. సేవా రంగంగా ఉండాల్సిన మీడియా వ్యాపార రంగంగా మారిపోయిందని దేశంలో 10 లక్షల కోట్ల వ్యాపారం తన చుట్టూ సాగుతుందన్నారు. అన్ని రంగాలతోపాటు మీడియా రంగంలో కూడా దళిత బహుజనుల వాటానుడిమాండ్‌చేయాలన్నారు. సమాచార పౌరసంబంధాల శాఖలో ఉన్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో రిజర్వేన్ విధానాన్ని పాటించి సీనియర్‌దళిత జర్నలిస్టులతో వాటిని భర్తీ చేయలని తెలిపారు. ఈ సదర్భంగా అతిధులను సత్కరించి అంబేద్కర్ చిత్రపటం కలిగిన మెమెంటోను అందచేసారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బొద్దుకళాగేణరావు, డిహెచ్‌పిఎస్‌రాష్ట్ర అధ్యక్షుడు జెవి ప్రభాకర్, దళజత హక్కుల సమాఖ్య అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటరమణ, భీమ్‌సేన ప్రధానకార్యదర్శిఎం.రవిసిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తిగా ఆరిలోవ యువకుడు

### స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సి)లో... సెంట్రల్ టాక్స్ అండ్ కస్టమ్స్ ఇన్‌స్పెక్టర్‌గా అలంపల్లి ప్రవీణ్



ఆరిలోవ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

సాధారణ కుటుంబంలో పుట్టి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సి)లో సెంట్రల్ టాక్స్ అండ్ కస్టమ్స్ ఇన్స్పెక్టర్‌గా ఎంపికై తన కలనేరవేర్చుకొని అందరి నోట శభాష్ అనిపించుకొని యువతకు స్ఫూర్తిగా నిలిచాడు ఆరిలోవ జ్యోతినగర్‌కు చెందిన అల్లంపల్లి ప్రవీణ్. ఆరిలోవ సెంట్ అన్స్ స్కూల్‌లో విద్యాభ్యాసం మొదలు పెట్టిన ప్రవీణ్, 2013వ సంవత్సరంలో అనిట్స్ కాలేజీలో ఇంజనీరింగ్ ఇఇ పూర్తిచేసి, 2014లో క్యాంపస ప్లేస్మంట్ ద్వారా టిసిఎస్‌లో ఉద్యోగం చేసి అనంతరం 2019లో మినిస్టరీ ఆఫ్ డిఫెన్స్‌లో ఆడిటర్‌గా ఎంపికయ్యాడు. ఓవైపు ఉద్యోగం చేస్తూ తల్లిదండ్రులకు ఆర్థికంగా కొంత మేరకు తోడుగా నిలిచి ఇంటి వద్దనే పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకొని పరీక్షలు రాశాడు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సి)లో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 476వ ర్యాంక్, ఆంధ్ర, తెలంగాణా ఓపెన్ కేటగిరిలో స్టేట్ 14వ ర్యాంక్, ఆల్ ఇండియా ఎస్సీ కేటగిరిలో 2వ ర్యాంక్, ఆంధ్ర, తెలంగాణా స్టేట్ ఎస్సీ కేటగిరిలో మొదటి ర్యాంక్ సాధించి సెంట్రల్ టాక్స్ అండ్ కస్టమ్స్ ఇన్స్పెక్టర్‌గా ఎంపికయ్యాడు. తన కుమారుడు ఎస్ఎస్‌సిలో ఉద్యోగం సాధించడం ఎంతో సంతోషంగా ఉందని, తన కష్టానికి ఫలితం దక్కిందని తల్లిదండ్రులు రాజబాబు నిర్మలజ్యోతి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## 10 పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను తహాశీల్దారు తనిఖీలు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో 10 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లుకు కావాల్సిన కనీస సౌకర్యాలను మండల తహాశీల్దారు డివి.సత్యనా రాయణతనిఖీలు చేసారు. త్రాగు నీరు, దివ్యాంగులకు ర్యాంప్, విదు త్, రహదారి ఏర్పాట్లను పరిశీలించారు. లోదొడ్డి, ఒగిపాలెం, వాతంగి, కొ మరాపురం, చికిలింత, కరుదేవపాలెం, వంచంగి, బలిజిపాడు, మారేడుబాకల్లో గల పోలింగ్ కేంద్రాలను చూసారు. ఒగిపాలెం, మారేడుబాకల్లో గల పోలింగ్‌కేంద్రాల్లో చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబందిత బియల్‌ఓలకు తహాశీల్దారు సూచించారు. ఈకార్యక్రమంలోతహాశీ ల్దారుడి.వి.సత్య నారాయణ, విఆర్వో నానాజీ, సత్తిబాబుదొర, గ్రేడ్ 5 సెక్రటరీలు శ్రీనివాస్, సుమ్మర్ల రాం బాబుపంచాయతీ కార్యదర్శి విష్ణుమూర్తి, బియల్‌ఓలు సహదేవుడు, ఎల్.సుబ్బలక్ష్మి, సచివాలయఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు రెండు గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రం, అప్పలరాజుపేట గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలుపుదల జరుగుతుందని ఇన్‌చార్జిఇఇ డిఇఇ వై.మల్లిఖార్జునరావు తెలిపారు. 11 కె.వి.విద్యుత్ లైన్లపై చెట్టు కొమ్మలు తొలగింపు, జాతీయ రహదారి నిర్మాణపనుల్లో విద్యుత్ స్థంబాలు మార్పువలన జరిగే ఈఅంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఏఇ చిన్నబాబు, సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్ కోరుతున్నారు.

## చిన్నతల్లి చారిటబుల్ ట్రస్టు సేవలు ప్రశంసనీయం

### చిన్నారులకు కంచాలు, గ్లాసులు పంపిణీ

జగదాంబ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



సామాజిక సేవలో విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్టు పోషిస్తున్న పాత్ర బహు ప్రశంశ నీయమైదని అతిధులు కొనియాడారు. జివిఎంసి 31వ వార్డు దాబా గార్డెన్స్ నగరపాలక సంస్థ రమాదేవి భానోజీరావు ప్రాథమికోన్నత పాఠశాలలో విల్లూరి చిన్నతల్లి చారిటబుల్‌ట్రస్టు ద్వారా 300 మంది విద్యార్థినీ, విద్యార్థులకు నందమూరి అభిమానుల ద్వారా కంచాలు, గ్లాసులు పంపిణీ చేసారు. ఈకార్యక్రమానికి హాజరైన అతిధులు, నందమూరి అభిమానులు మాట్లాడుతూ ట్రస్టు నిర్వాహకులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, విల్లూరి తిరుమలాదేవి దంపతులు నిస్వార్థంగా చేస్తున్న సేవాకార్యక్రమాలను కొనియాడారు. పార్టీ ప్రారంభం నుండి నందమూరి వీరాభిమానులుగా, చంద్రబాబు పిలుపుమేరకు పార్టీప్రతిష్టకు ఎనలేని సేవలందించారని ప్రశంసించారు. ఎన్నో వివిధ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో రమాదేవి స్కూలు యుడు హెచ్.ప్రభాకర్, కనకరాజు, నందమూరి అభిమానులు ఎస్ఎస్ఎన్ మూర్తిదాసన సత్యనారాయన, గుంప పిన అప్పలరాజు, కారి రాజేశ్వరరావు, వాసుపల్లిరామ్‌కుమార్, అప్పారావు, కనకల శ్రీను, పట్నాలశ్రీను, పల్లిరమణ, సిగంపల్లి మాధవి, గాంధసత్య, పి.మీనాక్షి, ఎల్.దుర్గా, రజిని, అంజలి, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా పదిరూపాయల భోజనాలు పంపిణి




జగదాంబ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

రౌండ్‌టేబుల్ సంస్థ సహకారంతోశ్రీస్వామి వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో గోశాల అప్పట్లో ఉండే పేషెంట్ సహాయకులకు ఓపికి వచ్చే రోగుల సహాకులకు పది రూపాయల విలువగల బోజనంను పంపిణి చేస్తు 290 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా రౌండ్ టేబుల్ సమస్త సభ్యులు మక్సూద్ అహ్మద్ మాట్లాడుతూ దూర ప్రాంతం నుంచి వచ్చిన రోగుల సహాయకులకు భోజనాలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, కోశాధికారి సిహెచ్ పైడ్రాజు, సభ్యులు సత్తిబాబు, సత్యనారాయణ, శ్రీరామ్ పాల్గొన్నారు.

## జీవీఎంసీలో డయల్ యువర్ మేయర్‌కు 13...

### జగనన్నకు చెబుదాంకు 96 వినతులు నగర మేయర్ గొలగాని, అదనపు కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



నిర్ణీత సమయంలో ప్రజలు పెట్టుకున్న ఆర్జీలను పరిష్కారించాలని జీవీఎంసీ అధికారులకు నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి జివిఎంసీ కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్ ఆదేశించారు. సోమవారం ఆమె జివిఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన డయల్ యువర్ మేయర్ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్న ఆర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా వారి ఇరువురు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న డయల్ యువర్ మేయర్ కు 13, జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 96ఆర్జీలు స్వీకరించడమైనదని తెలిపారు అందులో డయల్ యువర్ మేయర్ కార్యక్రమంలో ఇంజనీరంగ్ విభాగామునకు 5, పట్టణ ప్రణాళిక విభాగమునకు 2, ప్రజారోగ్య విభాగంమునకు 1, మొక్కలు విభాగానికి 1, పిడి (యసిడి) విభాగమునకు 4, మొత్తం 13కాల్స్ వచ్చాయని తెలిపారు. అలాగే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో రెండవ జోన్‌కు 17, మూడవ జోన్‌కు 17, నాల్గవ జోన్‌కు 10, ఐదవ జోన్‌కు 9, ఆరవ జోన్‌కు 20, ఎనిమిదివ జోన్ కు 15, జివిఎంసీ ప్రధాన కార్యాలయానికి 8, ఫిర్యాదులు అందాయిని తెలిపారు. అలాగే పరిపాలనా విభాగనాఇకి 1, రెవెన్యూ విభాగముకు 9, ప్రజారోగ్య విభాగమునకు 7, పట్టణ ప్రణాళిక విభాగమునకు ,29, ఇంజనీరింగ్ విభాగమునకు 34, మొక్కల విభాగానికి 2, యుసిడి విభాగానికి 14 ఫిర్యాదులు వచ్చాయని వారు తెలిపారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన మేయర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు మూడు రోజుల్లో లేదా నిర్ణీత సమయంలో ఆర్జీలను పరిష్కరించాని వచ్చిన ఫిర్యాదులు ఎన్ని పరిష్కరించినవి, లేనివీ అనే వివరాలతో తర్వాత వచ్చే వారం డయల్ యువర్ మేయర్ ,జగనన్న కు చెబుదాం కార య్రక్రమంలో తెలియపరచాలని అధికారులకు మేయర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ డా వి సన్యాసిరావు, ప్రధాన ఇంజినీరు రవి క్రిష్ణ రాజు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి, ఎఫ్ ఎ ఎ ఓ మల్లికాంబ అన్ని జోన్ల పర్యవేక్షక ఇంజినీర్లు, డిపిఒ చంద్రిక ఇన్‌చార్జి డిడిహెచ్ చక్రవర్తి ఎసిపి శ్రీలక్ష్మి యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్



జగదాంబ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఆడుదాం-ఆంధ్ర రాష్ట్రస్థాయి టోర్నమెంటు ముగింపు వేడుకలకురాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మంగళవారం విశాఖపట్నం విచ్చేస్తున్న సందర్భంగా సంబంధిత పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పరిశీలించారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జివిఎంసికమిషనర్, డిసి కె.ఎస్.విశ్వనాథన్ ఇతర అధికారులతో కలిసి పిఎంపాలెలోని డా.వైఎస్సార్ విసిఎ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లును పరిశీలించి అధికారులకు తగిన సూచనలను జారీ చేసారు. కార్యక్రమం విజయవంతంగా సాగలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.


**మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ**

ఆర్.సి.నెం.61/2024/డి4 **ప్రకటన** తేది. 12.02.2024

గౌరవ జిల్లా కలెక్టర్, విశాఖపట్నం మరియు Ex-Officio ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆఫ్ అప్కాస్ వారి ఆదేశాలను అనుసరించి, మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో, వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న డేటాఎంట్రీ ఆపరేటర్ పనులు నిర్వహించడానికిగాను **5 (ఐదు) డేటాఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలను పొరుగుసేవల పద్ధతిపై** నియామకాలు జరుపుటకు అనుమతించిన కారణంగా **7 రోజులలో అనగా తేది. 19.02.2024 లోపు** ఈ క్రింది అర్హతగల అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరడమైనది. **అర్హతలు:** ఏదైనా డిగ్రీ మరియు కంప్యూటర్ సర్టిఫికేట్ కోర్సు.

-కమీషనర్, జి.వి.యం.సి.



**బ్యాంక్ ఆఫ్ బరోడా** Bank of Baroda

ఆశీల్‌మెట్ట బ్రాంచ్, 4వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

**ఋణగ్రహీత కొరకు నోటీసు**

(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

**ఋణగ్రహీత : శ్రీ అద్దాల రామకృష్ణ రాజు, తండ్రి. ఎ. తవిట రాజు,** డోర్ నెం. 30-24-15, లక్ష్మీపురం కాలనీ, వడ్లపూడి, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046.

**విషయము : మా ఆశీల్‌మెట్ట బ్రాంచ్ నుండి మంజూరు చేయబడిన - ఖాతా నెం. 127000600002555**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.30.01.2024** న మీకు తిరుగు రశీదులతో కూడిన **డిమాండ్ నోటీసు** మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.18.01.2024** నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము **రూ.24,69,212.86** పై **(అక్షరాల ఇరవై నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల రెండు వందల పన్నెండు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే)** మీరు చెల్లింపు చేయు తేది వరకు పైన పేరా 1లో పేర్కొన్న విధంగా **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు**

మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పరదేశిపాలెం గ్రామం యొక్క సర్వే నెం.9 భాగం ప్రకారం మొత్తం విస్తీర్ణం 6025 చ॥గ॥లులోని (అవిభాజ్యమైన) 3376 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్ధిష్టపరచని వాటాతో ఉన్న 40 చ॥గ॥లు లేదా 33.445 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలం నందు యక్ష స్క్వేర్ యొక్క 1100 చ॥అ॥లుతో మూడవ అంతస్తులోని (కామన్ ఏరియాలతో కలిపి) ఫ్లాట్ నెం.307 మరియు స్టిల్ట్ ఫక్లోర్‌లోని 84 చ॥అ॥ల కార్ పార్కింగ్ స్పేస్ తో కలదు. **మొత్తం ఆస్తి హద్దులు : తూర్పు** : బి. సురేష్ రెడ్డి యొక్క లే-అవుట్, **దక్షిణం** : శ్రీమతి శాంతి అరవింద్ చిత్ర గారి భూమి (భగీరథ అపార్ట్‌మెంట్స్), **పడమర** : రాజశేఖర్ గారి లే-అవుట్, **ఉత్తరం** : బీచ్‌కు వెళ్ళు 100 అ॥ల వెడల్పు రోడ్డు (డెవలప్‌మెంట్ క్రింద). **ఫ్లాట్ నెం.307 యొక్క హద్దులు : తూర్పు** : ఓపెన్ స్పేస్, **దక్షిణం** : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **పడమర** : ఓపెన్ స్పేస్ మరియు కామన్ కారిడార్, **ఉత్తరం** : కామన్ కారిడార్.

తేది : 12.02.2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

# ఇండియన్ బ్యాంక్ వారి టెక్కలి శాఖ ప్రారంభం



విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఖాతాదారులకు మరింత చేరువగా తమ బ్యాంకింగ్ సేవలను విస్తరించుటకు ఇండియన్ బ్యాంక్ తమ 51వ శాఖను శ్రీకాకుళం జిల్లా టెక్కలి వద్ద వర్చువల్ గా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సంను గణేషరామన్ ఎ.ఫీల్డ్ జనరల్ మేనేజర్, హైదరాబాద్ వారు నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎ.కె.పుర్బే, జోనల్ మేనేజర్, శ్రీకాకుళం స్థానిక ఇండియన్ బ్యాంక్ శాఖల మేనేజర్లు, సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగులు, విలువైన ఖాతాదారులు హాజరైనారు. ఈ సందర్భంగా గణేషరామన్ ఎ.ఫీల్డ్ జనరల్ మేనేజర్ వారు మాట్లాడుతూ బ్యాంక్ మొత్తం వ్యాపారం రూ.11.64 లక్షల కోట్లు అధిగమించినట్లు, బ్యాంకింగ్ అన్ని పెరామీటర్లలోను ఎఫ్‌జిఎంఓ హైదరాబాద్ నెంబరు-1 స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం 6 జిల్లాలు ఇండియన్ బ్యాంక్ జోనల్ ఆఫీసు పరిధి లో మొత్తం 50 శాఖలు కలిగి సుమారు రూ.9600 కోట్ల వ్యాపారం నిర్వహించినట్లు జోనల్ మేనేజర్ ఎ.కె.పుర్బే వివరించారు. 2023-24 ఆర్థిక సంవత్సరం 3వ త్రైమాసికంలో ఇండియన్ బ్యాంక్ విశాఖపట్నం జోన్ ఎంఎస్ఎంఈ క్రింద రూ.85.00 కోట్లకు పైబడిన, వ్యవసాయ, బంగారు రుణాల కొరకు రూ.255.00 కోట్లు పైబడిన, ఎస్‌హెచ్‌జిలకు సుమారు రూ.56.00 కోట్ల వృద్ధిని సాధించినట్లు ఆయన ఈసందర్భంగా తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఇండియన్ బ్యాంక్ టెక్కలి శాఖ బ్రాంచి మేనేజర్ ఎ.శ్రీకాంత్ ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు పునర్నిర్మాణానికై భారీ మానవహారం

## ఊరూరా కదిలి వచ్చిన ప్రజలు -ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా భారీ మానవహారం - పది రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభం కాకపోతే నిరవధిక నిర్బంధం చేస్తాం



మునగపాక, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

అనకాపల్లి నుంచి అచ్చుతాపురం వరకు శిధిలమైన రోడ్ను తక్షణమే నిర్మాణం చేయాలని, భారీ వాహనాలు నిలుపుదల చేసి ప్రజా ప్రాణాలు కాపాడాలని డిమాండ్లపై అనకాపల్లి బైపాస్ నుంచి అచ్చుతాపురం వరకు భారీ మానవహారం మునగపాక మండలంలోని విజయవంతంగా జరిగింది. అఖిలపక్ష రోడ్డు పునర్నిర్మాణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు, నాగులపల్లి, ఒంపోలు, మునగపాక, తిమ్మరాజుపేట గ్రామంలోని ప్రజలు ఆ గ్రామంలోని మానవహారంగా ఏర్పడి ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. మునగపాక మండల కేంద్రంలో జరిగిన మానవహారాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాదం మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఈ ప్రాంత ప్రజలు రోడ్డు శిధిలమై నరకాన్ని చూస్తున్నారని, ప్రభుత్వాలు వస్తూ పోతున్న ప్రజల కష్టాలు మాత్రం తీరలేదని భారీ గోతుల్లో పడి అనేకమంది మృత్యువాత పడుతున్నారని, ప్రభుత్వానికి ఎక్కడ కనికరం రాలేదని అందుకే అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాటంతో ప్రజలందరిలోను కూడా చైతన్య తీసుకువచ్చి ఈ పోరాటం చేయడం జరిగిందని, ప్రభుత్వాలు ఇప్పటికైనా కదిలి వెంటనే రోడ్డున పునర్నిర్మానం చేయాలని,భారీ వాహనాలు నిలుపుదల చేయాలని, ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. నేటి నుంచి పది రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభం కాకపోతే ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అవసరమైతే అఖిలపక్షాలతో సంప్రదించి నిరవధికంగా నిర్బంధం పూలుకోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరిక చేశారు. ఈ పోరా టంలో సిపిఎం నాయకులు ఆళ్ళ మహేశ్వరరావు, ఎస్.బ్రహ్మాజీ, వి.వి.శ్రీనివాసరావు, కర్రి అప్పారావు, అనకాపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ పుల్లూరి పైడారావు, దాడి మునలి నాయుడు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల పట్ల ప్రభుత్వాన్ని కనీసంగా చిత్తశుద్ధి లేదని ఈ రోడ్డుని శాశ్వతంగా వేసి ప్రజల కష్టాలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ మానవహారంలో మొల్లేటి సత్యనారాయణ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరుశురాం, మునగపాక మాజీ గ్రామ సర్పంచ్ టెక్కలి రమణబాబు, ఆడారి మహేష్, ప్రసాద్,ఏ.వి సత్యనారాయణ ఆటో కార్మికులు ఇతర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన తెలిపారు.

**నాగులపల్లిలో.....**

రోడ్డు పున నిర్మాణ పోరాట కమిటీ పిలుపులో భాగంగా నాగులాపల్లి జంక్షన్లో గ్రామ ప్రజలు వందలాది మంది మానవహారంలో పాల్గొని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్డు పునర్నిర్మాణానికి ప్రజలందరూ బిగించాలని ప్రజల ప్రాణాలు కాపాడుకోవడం కోసం భవిష్యత్తులో అవసరమైతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి రోడ్డు నిర్మాణాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు.నాయకులు గ్రామ పెద్దలు ఎల్లపు భాస్కరరావు పాల్గొన్నారు.

**ఒంపోలు.....**

గ్రామంలో గ్రామ సర్పంచ్ సూరిబాబు నేతృత్వంలో మానహారం జరిగింది. ఉలింగల గోవిందు తదితరులు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంతో సాంప్రదాయ, సంస్కృతులపై అవగాహన

అరకులోయ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలలో విద్యార్థులు పాల్గొనడం ద్వారా వారికి సాంప్రదాయాలు సంస్కృతిపై అవగాహన కలుగుతుందని అరకు లోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళ కళాశాల ప్రిన్సిపాల్లు డా.కె.భరత్ కుమార్ నాయక్, సిహెచ్ రామకృష్ణ తెలిపారు. పూణేలో ఇటీవల 15వ ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలకు చెందిన 18 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్లు మాట్లాడుతూ ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో కళాశాలలకు చెందిన 18మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఇటువంటి ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థులకు వివిధ గిరిజన సంప్రదాయాల్లో సంస్కృతులపై అవగాహన కలుగుతుందని అన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, ఎం.అనిత కుమారిలు మాట్లాడుతూ విద్యార్థులకు ఇది ఒక సదవకాశం అన్నారు. ఇటువంటి సదవకాశాన్ని కల్పించిన విశాఖపట్నం ఎన్వైకె యూత్ ఆఫీసర్ జి.మహేష్ కు తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. విద్యార్థుల్లో మరింత జ్ఞాన సముపార్జనకు ఇటువంటి ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్ ఎంతగానో ఉపయోగకరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.కె.పుష్పరాజు, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఏజెన్సేతరులకు టిక్కెట్లు కేటాయిస్తే ఓడిస్తాం

## ఏపీ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ రామారావు దొర

అరకులోయ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



కుల వివాదం ఎదుర్కొంటున్న వారితో పాటు ఏజెన్సీ యేతరులు ఏజెన్సీలో టిక్కెట్లు కేటాయిస్తే వారిని ముక్తకంఠంతో ఓడిస్తామని రాజకీయ పార్టీలకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ అల్లూరి జిల్లా కన్వీనర్ రామారావు దొర అల్టిమేటం ఇచ్చారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ 2024 అసెంబ్లీ, పార్లమెంటు సార్వత్రిక ఎన్నికలలో కుల వివాదాలు ఎదుర్కొంటున్న ఎస్టీ, అలాగే ఏజెన్సీ ప్రాంతీయేతరులకు ఎస్టీ రిజర్వుడ్ నియోజక వర్గాలలో టిక్కెట్లు ఇవ్వరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. దొంగ ఎస్టీ సర్టిఫికెట్లతో ఆదివాసులుగా చలామణి అవుతున్నారు. ఏజెన్సీ యేతర ప్రాంతీయులు, ఆదివాసి యేతరులు పెళ్లిళ్లు చేసుకున్నారు ఏజెన్సీ రాజకీయాల్లో సాహసం చడం వలన ఇప్పటికే ఆదివాసి సమాజం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఇకపై రాజకీయ పార్టీలు ఆ తప్పులు చేయరాదని రామారావు దొర ఒక ప్రకటన ద్వారా రాజకీయ పార్టీలను కోరారు. అటువంటి రాజకీయ నాయకులను, పార్టీలను ఓడించడానికి ఆదివాసి జేఏసీ పనిచేస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసి జేఏసి అరకు డివిజన్ సమన్వయకర్త డా.పి.రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు లోకొట్టు మహాదేవ్, రాజ్‌కుమార్, పాంగి అంజిరావు, అరకులోయ, అనంతగిరి మండల కన్వీనర్లు సుక్రి గోపాల్, పాంగి రవీంద్ర పాల్గొన్నారు.

# తెదేపా ఆధ్వర్యంలో జయహో బీసీ సమావేశం

యలమంచిలి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన జయహో బి.సి కార్యక్రమంలో భాగంగా యలమంచిలి పట్టణం లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు అధ్యక్షతన జయ హో బీసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, నియోజవర్గ పరిశీలకులు బొండా జగన్నాథరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అందలం నిలిపింది. అటువంటి బీసీలకు ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలుగా అన్యాయం చేసిందని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి కాంట్రాక్టర్ చిరంజీవి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి పార్లమెంట్ బీసీ కోఆర్డినేటర్ గుర్రం సూకరాజు, జిల్లా బీసీ నాయకులు బత్తుల లక్ష్మి, గుడాల సత్యనారాయణ, ఓసుం శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జిలు ఆడారి ఆదిమూర్తి, బొద్దపు శ్రీనివాసరావు, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కొఠారు సాంబ, పట్టణ కార్యదర్శి ఆడారి రమణబాబు, పట్టణ యువత అధ్యక్షులు నమ్మి రమణ, బీసీ తదితరులు టీడీపీ నాయకులు, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## యలమంచిలి ఫ్లై ఓవర్ 22న ఆర్ అండ్ బి,

# మంత్రి దాడిశెట్టి రాజా చేతుల మీదగా ప్రారంభోత్సవం

## ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు



యలమంచిలి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

యలమంచిలి పట్నంలో ఎప్పుడు ఎప్పుడని ఎదురుచూస్తున్న రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఈనెల 22న రోడ్లు భవనాలు శాఖ మినిస్టర్ దాడిశెట్టి రాజా చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తున్నట్లు యలమంచిలి సభ్యులు యువి రమణ మూర్తి రాజు విలేకరుల సమావేశంలో తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2009లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన బ్రిడ్జి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాంట్రాక్టలకి నగదు చెల్లించక, కాలయాపనలో రేట్లు పెరిగి నిర్మాణానికి భారమైన బ్రిడ్జితో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న దృశ్య దీనిపై తాను పూర్తి చేసేందుకు సాయిశక్తుల ప్రయత్నించి పూర్తి చేయటం జరుగుతుందని 22న ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అయితే పూర్తిస్థాయిలో బ్రిడ్జిపై రోడ్లు పూర్తయ్యే వరకు భారీ వాహనాలు నడవకుండా, బైకులు, ఆటోలు బస్సుల వరకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని, భారీ వాహనాలు రాకుండా అండగా భారీ గేట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ బ్రిడ్జి ప్రారంభంతో రైల్వే గేటు వద్ద గంటల తరబడి నిరీక్షించడం ప్రజలకు ఉపశమనం కలుగుతుందని ప్రజా ఉపయోగాన్ని దృష్టిలో పెట్టుకొని దీన్ని పూర్తి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజుఅన్నారు. మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోదుపు గోవిందు, రంగా సాయి, కర్రి శివ, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవా నాగేశ్వరావు, అరేపు గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, సేనాపతి రాము, వైసిపి నాయకులు నాగరాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే డైరీ ఆవిష్కరణ..



అనకాపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ 2024 సంవత్సరం డైరీని జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి చేతుల మీదుగా సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ముందుగా కలెక్టర్‌ను యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యకలాపాలు జర్నలిస్టుల సమస్యలపైన ఇండ్ల స్థలాల కేటాయింపుపై యూనియన్ నాయకులతో కలెక్టర్ మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు, జిల్లా అధ్యక్షులు పెంటకోట జోగినాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి అప్పారావు, అనకాపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు శేఖర్, డిపిఆర్ఓ సాయిబాబా తదితరులు ఉన్నారు.

# స్పందన దరఖాస్తుల పరిష్కారం వేగవంతం

## జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి -ఈరోజు స్పందనకు 365 అర్జీలు

అనకాపల్లి, ఫిబ్రవరి12, ప్రభాతవార్త



స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరి ష్కారం మరింత వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి జిల్లా అధికారులను ఆదే శించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిం చిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ తిరస్కరించిన వాటికి గల కారణాలను అర్జీజీదారునకు తప్పక తెలియజే యాలన్నారు. కలెక్టర్‌తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి కె.ఆర్.సి.సి. ఉప కలెక్టర్ ఏ.మహేష్, డిఆర్ఓ డిఆర్డిఏ పిడి శచీదేవి, భూమి సర్వే ఏ.డి. ఎస్.గోపాలరాజ స్పందన అర్జీలను స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 380 అర్జీలు వచ్చాయి. స్పందన కార్యక్రమంలో అందరు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైకాపా తప్పుడు ప్రచారాలకు ధీటుగా పని చేయండి...

## రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత



నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

టిడిపి పైన తప్పుడు ప్రచారం చేస్తూ కాలం గడపాలని చూస్తున్న వైకాపా పార్టీకి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని మీరందరూ కలిసికట్టుగా ఉండి తప్పుడు ప్రచారాలపై ధీటుగా సమాధానం చెప్పాలని, పాయకరావుపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. మండలంలో క్రిష్ టౌన్షిప్ వద్ద గల అనిత స్వగృహం వద్ద తెలుగు యువత, ఐటిడిపి, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ స్థాయి సభ్యులతో ప్రత్యేక సమావేశం భవిష్యత్తు కార్యచరణపై మాట్లాడారు. ఈ సమావేశంలో రాబోయే ఎలక్షన్లలో, లోకేష్‌బాబు శంఖారావం సమావేశంలో నియోజకవర్గస్థాయిలో అనుసరించవలసిన వ్యూహాల ప్రత్యుత్తమ చర్చించారు. పలు విషయాలను ఆమె దృష్టికి తెలుగు యువత, ఐటిడిపి, టిఎన్ఎస్ఎఫ్ యువ సభ్యులు తీసుకొచ్చారు. అదేవిధంగా భవిష్యత్ ప్రణాళికల గురించి సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రతి ఒక్కరికి ఓటు విలువను గురించి తెలియపరచి, మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువతకు ఓటు హక్కు గురించి తెలియపరచాలని, సోషల్ మీడియాలో పార్టీ కార్యక్రమాల గురించి విస్తృతమైన ప్రచారం జరపాలని, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గస్థాయిలో కేటాయించబడే పదవులలో యువతకు 40 శాతం ప్రాధాన్యత ఇస్తామని, ఇన్‌చార్జిల నియామకం, కమిటీల ఏర్పాటు గురించి దిశా నిర్దేశం లాంటి విషయాలతో పాటు అనేక సమస్యల మీద చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, తెలుగు యువత రాష్ట్ర నాయకులు గుర్రం రామకృష్ణ, అనకాపల్లి పార్లమెంట్ తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లెల బుజ్జి, అనకాపల్లి జిల్లా ఐటీడీపీ అధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాస్, అనకాపల్లి జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి వెంకటరమణ (పండు), తెలుగు యువత, పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ చెంచలపు పద్దు, ఐటీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ మలిపెద్ది సతీష్, నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్‌లు, నాలుగు మండలాల టిఎన్ఎస్ఎఫ్ తెలుగుయువత, ఐటీడీపీ ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యదర్శిగా పక్కుర్తి అప్పలరాజు...



నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

బిజెపి అనకాపల్లి జిల్లా కార్యదర్శిగా మండలంలోని దోసలపాడు గ్రామానికి చెందిన పక్కుర్తి అప్పలరాజును జిల్లా నాయకత్వం ఎంపిక చేసింది. ఈ మేరకు అప్పలరాజు మాట్లాడుతూ పార్టీ విజయానికి కృషి చేస్తానని చెప్పారు.



# జీవో పత్రాలు దగ్ధం

నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఆనందపురం ఎంఆర్‌సి వద్ద సోమవారం సాయంత్రం యుటిఎఫ్ ఆధ్వర్యంలో అప్రెంటిషిప్ విధానాన్ని పునరుద్ధరిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు నిరసనగా జీవో కాపీలను దగ్ధం చేయడం జరిగింది. యుటిఎఫ్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఆర్.అంబేద్కర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సుదీర్ఘకాలం పోరాడి రద్దు చేయించుకున్న అప్రెంటిస్ట్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించడం చాలా దుర్మార్గపు చర్య అని ఇప్పటికే ఆరేళ్లుగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కాక, అతి తక్కువ సంఖ్యలో నోటిఫికేషన్ వెలువడటంతో తీవ్ర ఆందోళనలో ఉన్న నిరుద్యోగ ఉపాధ్యాయులకు అప్రెంటిషిప్ పునరుద్ధరణ అనేది మరింత ఆందోళన కలిగించే అంశం అని కావున ప్రభుత్వం ఈ విషయంపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు జగన్మోహన్, మండల కోశాధికారి గిడుతూరి రాజా, రమ్య, శుభలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన అందరి బాధ్యత



## జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

సికిల్ సెల్ ఎనీమియా (కొడవలి కణం రక్తహీనత) నిర్మూలనను ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. సోమవారం స్పందన కార్యక్రమం అనంతరం ఆయన గిరిజన సంక్షేమ శాఖ రూపొందించిన కరపత్రాలు, పోస్టర్లలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఈ వ్యాధి ఎర్ర రక్తకణాల రుగ్మతల మూలంగా వచ్చే రక్తహీనతని తెలిపారు. ఈ వ్యాధి జన్యుపరంగా గిరిజన సమూహాలలో ఎక్కవగా వస్తున్నట్లు నిపుణులు తెలిపారన్నారు. కాని, ఇతర సమూహాలలో కూడా వస్తున్నట్లు గుర్తించారన్నారు. ప్రతివారు వ్యాధి పట్ల అవగాహన కలిగి వుండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.హేమంత్ మాట్లాడుతూ రక్తహీనత, కళ్లు పసుపురంగుకు మారడం, తీవ్రమైన ఒళ్ళు, కీళ్ళనొప్పులు, శ్వాస ఇబ్బందులు, అలసట మొదలైన లక్షణాలు కనిపిస్తాయన్నారు. సరియైన వైద్యం, నియమబద్ధ జీవిత అలవాట్ల ద్వారా నియంత్రించ వచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. బి.దయానిధి, కెఆర్ సిసి ఉప కలెక్టర్ ఏ.మహేష్, ఎ.టి.డబ్ల్యుఓ నాగ శిరీష, డి.పి.ఓ.ఆర్. శిరీషారాణి, డిఆర్ డిఏ పి.డి. శచీదేవి, భూ సర్వే ఏ.డి.ఎస్.గోపాలరాజా పాల్గొన్నారు.



# స్పందన ఫిర్యాదులు సత్వర పరిష్కారం చూపాలి : నర్సీపట్నం ఆర్డీవో జయరాం

నర్సీపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

స్పందన ఫిర్యాదులు సత్వర పరిష్కారం చూపాలని నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వి.జయరాం అన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదుల స్వీకరించారు.ఆర్డీవో మాట్లాడుతూ స్పందన దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేసేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

# 24 గంటలూ అందుబాటులో ఉంటా..

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి తన వంతు బాధ్యతలు నిర్వర్తిస్తానని విశాఖపట్నం రేంజ్ డీఐజీ విశాల్ గున్నీ అన్నారు. సోమవారం ఉదయం ఆయన విశాఖ రేంజ్ డీఐజీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రేంజ్ పరిధిలోని ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి తమ శాఖలోని అన్ని విభాగాలను పటిష్ట పరిచేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం అన్నారు. పోలీస్ స్టేషన్ స్థాయిలో అందరికీ న్యాయం జరిగేలా చేయటమే తన ప్రథమ కర్తవ్యం అని తెలిపారు. అదే విధంగా మన్యం, పాడేరు వంటి ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. గంజాయిని నిర్మూలించేందుకు ప్రత్యేకంగా దృష్టి పెడతానన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలకు లోబడి పనిచేస్తూ ముందుకు వెళతానని అన్నారు. వార్తలు ప్రచురించే ముందు తనను లేదా తమ ఎస్పీ స్థాయి అధికారులను సంప్రదించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని మీడియా ప్రతినిధులను కోరారు. సోషల్ మీడియాలో పలువురు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వార్తలు ప్రచురించడం వల్ల ప్రజలు అయోమయానికి గురవుతున్నారని కావున వార్త ప్రచురించే ముందు దానిని నిజనిర్ధారణ చేసుకోవాలని తద్వారా పత్రికలు విలువలు కూడా పెరుగుతాయని ఆయన మీడియాను కోరారు. విజయవాడ లా అండ్ ఆర్డర్ డీసీపీగా పనిచేస్తూ పదోన్నతిపై విశాఖ రేంజ్ డిఐజీగా వచ్చిన విశాల్ గున్నీ, 2010 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందినవారు. విశాఖపట్నం రేంజ్ ఐజీగా విధులు నిర్వహిస్తున్న ఎస్.హరికృష్ణ ఐపీఎస్‌ని డీజీపీ కార్యాలయంలో ఐజీ పర్సనల్‌గా బదిలీ చేశారు. విశాల్ గున్ని 2013 నుండి 2015 వరకు నర్సీపట్నం సబ్ డివిజన్ ఏఎస్పీగా, పదోన్నతిపై ఓ.ఎస్.డిగా విశాఖపట్నం రూరల్ జిల్లాలో పనిచేసిన అనుభవం, విశాఖపట్నం రేంజ్‌పై అవగాహన ఉందని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం డీఐజీని రేంజ్ పరిధిలోని 5 జిల్లాల ఎస్పీలు, పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉప తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన నిర్వాసితులు...

నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



మండలంలోని చందనాడ గ్రామంలో ప్రభుత్వం నిర్వహించిన గ్రామ సభలో ఏపిఐఐసి, రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, చందనాడ గ్రామ పెద్దలు తళ్ళ అప్పలస్వామి, తళ్ళ భార్గవ్, మేడిశెట్టి చంద్రరావు, పుణ్యమంతుల సత్తిబాబు, పుణ్యమంతుల బాబ్జీ, రోకళ్ళ గోవిందరావు ఆధ్వర్యంలో ఉప తహశీల్దార్ ఎంవిఎస్ నీరజకు అందజేశారు. పలువురు రైతులతో పాటు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూట యాభై కుటుంబాలు జనసేనలో చేరిక...

ఎటపాక, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



మండల పరిధిలోని కన్నాయి గూడెం గ్రామంలో శ్రీరామ్ నగర్ కాలానికి చెందిన నూట యాభై కుటుంబాలు వారు జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ మీద నమ్మకంతో జనసేన చేరడం జరిగింది. కుర్ల రాజశేఖర్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇంకా మరిన్ని చేరికలు ఉంటాయని తెలిపారు. పార్టీ బలోపేతం లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. అలాగే ఇటీవల మరణించిన జనసైనికుడు క్రీ.శే.మణికంఠ కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ రంపచోడవరం మండల అధ్యక్షులు పాపోలు శ్రీనివాసరావు జనసేన సీనియర్ నాయకులు పయ్యావుల నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు గోవిందు వెంకట్ మందా సుబ్రహ్మణ్యం సీనియర్ నాయకులు కొమ్ము వెంకట్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి కుంజ అర్జున్ కొట్టే ప్రశాంత్ కార్యదర్శులు సతీష్ పేరాల వీరయ్య తెలుగుదేశం నాయకులు బండారి భద్రరావు జనసేన పార్టీ నాయకులు కొమ్ము మహేష్ కొమ్ము వినయ్ సూరిశెట్టి సురేష్ దేగల మురళి దాసరి మహేష్ బత్తుల నాగరాజు జి.సాయి తోట పృథ్వి జి.సాయిరాం తోట సతీష్ మల్లెల వెంకటేశ్వర్లు వినోద్, గుంది రాఖీ, చిర్తని మోహనరావు, తంతరపల్లి వెంకటేశ్వరరావు, దశిపల్లి శంకర్, లంకపల్లి జగన్, గుండీ జయంత్, కుమారస్వామి, వినోద్ కుమార్, గుంజ రాజు, వేముల ప్రశాంత్, రమణ, కొమ్ము, కిరణ్, గుంజ కృష్ణ, గుంజ కుమార్, జి.సాయి, జి.వెంకట రమణయ్య, గోడేటి నాగరాజు, సింబ జలగం, శ్రీను, తెలుగుదేశం కార్యకర్తలు నల్లజల మధు, బొజ్జ బ్రహ్మం, రాఘవయ్య కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## మార్చి 1 నుండి 20 వరకు ఇంటర్ పరీక్షలు

## -మార్చి 18 నుండి 30 వరకు పది పరీక్షలు: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, ఫిబ్రవరి12, ప్రభాతవార్త



ఇంటర్మీడియేట్, పది పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులతో ఇంటర్మీడియేట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10 వతరగతికి 65 పరీక్షా కేంద్రాలు ఇంటర్మీడియేట్ 27 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పరీక్షలను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.

**పది పరీక్షలకు 65 పరీక్షా కేంద్రాలు....**

పది పరీక్షలకు 65 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 10,986 మంది విద్యార్థులు రెగ్యులర్ గాను, 955 మంది విద్యార్థులు ప్రైవేటుగాను మొత్తం 11,941 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు. 65 మంది చీఫ్ సూపరిండెంట్లను, 563 మంది ఇన్విజిలేటర్లను, 5 ఫ్లైయింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందన్నారు. 22 పోలిస్ స్టేషన్లలో పరీక్షా పత్రాలను భద్రపరచాలని చెప్పారు. ఉదయం 9.30గం.ల నుండి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేశారు.

**ఇంటర్ పరీక్షలకు 27 కేంద్రాలు...**

మార్చి 1వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియేట్ పరీక్షలకు 27 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారని చెప్పారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. 14,611 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని అన్నారు. జనరల్ 12054 మంది, ఒకేషనల్ 2557 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. 27 మంది పరీక్షా కేంద్రాలలో 27 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, 610 మంది ఇన్విజిలేటర్లను రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్‌ను నియమించారని చెప్పారు. పరీక్షా కేంద్రాలలో తాగునీటి సదుపాయాలు, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో 144 సెక్షలను అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని నియమించి అవసరమైతే వైద్య సేవలు అందించాలని చెప్పారు. విద్యార్థులకు రవాణా ఇబ్బందులు లేకుండా సకాలంలో బస్సులు నడపాలని ఆర్టిసి అధికారులను ఆదేశించారు. ఎంపిడి ఓలు పరీక్షలను పర్యవేక్షించాలని, మహిళా పోలీసుల సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ధీరజ్, పరీక్షల సహాయ సంచాలకులు వినయ్ మోహనరావు, డి.ఐ.ఇ. ఓ.అప్పలరాము, డి.పి. ఓ.కొండలరావు, డి.టి.ఓ, ఎస్.లీలా ప్రసాద్, పాడేరు సి.ఐ. డి.నవీన్ కుమార్, ఎస్టీఓ కృపారావు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు విభాగం సూపరింటెండెంట్ ఎస్.అప్పారావు, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులకు రూ.59 లక్షలు పరిహారం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, ఫిబ్రవరి12, ప్రభాతవార్త



పబ్లిక్ ట్రాన్స్ పోర్టు ( ఆర్టీసి) బస్సు ప్రమాద బాధితులకు రూ.59 లక్షల పరిహారం పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. 2023 ఆగస్టు 20న పాడేరు మండలం మోదాపల్లి పంచాయతీ పరిధిలోని ఘాట్ రోడ్డులో ఎపిఎస్ఆర్‌టిసి బస్సు(ఎపి 31 జెడ్ 0285) ప్రమాదానికి గురైన సంఘటన విధితమే. ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు కుటుంబాలకు ఒక్కొరికి రూ.10 లక్షల చొప్పున అప్పట్లోనే పంపిణీ చేశామన్నారు. బస్సు ప్రమాద బాధితులు 31 మందికి రూ.39 లక్షల పరిహారాన్ని సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మితో కలిసి బాధితులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాధితులకు రూ.59 లక్షలు పరిహారం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మిగిలిన 31 మందిలో తీవ్రంగా గాయ పడిన ఇద్దరకు రూ.5 లక్షల చొప్పున, స్వల్ప గాయాలైన 29 మంది బాధితులకు రూ.1లక్ష చొప్పున పరిహారం అందిస్తున్నామన్నారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రమాదంలో గాయపడిన ప్రతీ ఒక్కరకి రాష్ట్ర ప్రభుత్వం పరిహారం మంజూరు చేసిందన్నారు. ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరకి వెంటనే రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపిపి సొనారి రత్నకుమారి, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలి : నర్సీపట్నం ఆర్డీవో జయరాం

నర్సీపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



ఎన్నికల విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వి.జయరాం అన్నారు. సోమవారం ఎన్నికల సిబ్బందిచే సోమవారం ప్రతిజ్ఞ చేయించారు. ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు. తమ విధుల్లో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని సూచించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటర్లు ఓటు వేసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## సీరం నరసింహమూర్తిని పరామర్శించిన బొడ్డేడ



నక్కపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సీరంనరసింహమూర్తిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, మాజీ శాసన మండలి సభ్యులు సూర్యనారాయణరాజు, లోడగల చంద్రరావు, పల్ల చిన్నబ్బాయి, శెట్టి రమణ, సింహాచలం ట్రస్ట్ బోర్డ్ ప్రత్యేక ఆహ్వానితులు శేషారత్నం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసినదే.!

## ప్రభుత్వ భూ ఆక్రమణ దారులపై చట్ట పరమైన చర్యలు చేపట్టాలి

### -గాజువాక టీడీపీ డిమాండ్



గాజువాక, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

జీవీఎంసీ 65వ వార్డ్ టిడిపి అధ్యక్షులు రత్తి వాసు ఆధ్వర్యంలో 65వ వార్డు తెలుగుదేశం పార్టీ, జన సేన నాయకుల ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 86,274లలో యథేచ్ఛగా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ ప్లాట్లుగా విభజించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం గాజువాక తహశీల్దార్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ధర్నా నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో 65వ వార్డులో సుమారు 80 నుంచి 100 కోట్ల ప్రభుత్వ భూములను ఆక్రమించి ప్లాట్స్ గా విభజించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని, ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై తక్షణమే చర్యలు కోరుతూ వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. గాజువాక అలాగే రాగం పది రోజులలో ప్రభుత్వ భూములలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అలాగే కబ్జాదారులపై ల్యాండ్ గ్రాబింగ్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని కోరారు. లేనిపక్షంలో ఫిబ్రవరి 20న గాజువాక తహశీల్దార్ కార్యాలయం ముందు 65వ వార్డు స్థానిక ప్రజలతో కలిసి మహా ధర్నా చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, గాజువాక నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సుజాత, సమ్మిడి ఉమ, గాజువాక నియోజకవర్గం అధ్యక్షులు తమరే శివప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, వార్డ్ క్లస్టర్ ఇంచార్జ్ అంగళ్ళప్ప నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటికీ డిపోలకు చేరని రేషన్ బియ్యం

### అధికారుల-నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపం -జీసీసీలో అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై తక్షణమే చర్యలు చేపట్టాలి : గాలికొండ ఎంపీటిసి అంపురంగి బుజ్జిబాబు

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



మండలంలో గిరిజన సహకార సంస్థ అవకతవకలకు పాల్పడుతుందని అక్రమార్కులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు బాధ్యులపై తక్షణమే చర్యలు చేపట్టాలని గిరిజన సంఘం నాయకులు గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు డిమాండ్ చేశారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ నేటికీ డిపోలకు రేషన్ బియ్యం పంపిణీ జరగలేదని మండలంలో 43 డిపోలకు రేషన్ బియ్యం పంపిణీ కాకపోవడంతో ప్రజలు ఆకలి కేకలతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రేషన్ పంపిణీ ఆలస్యంపై గిరిజన సహకార సంస్థ అధికారుల నిర్లక్ష్యం తగదని ఈ అంశంపై ఎన్నోయిలను ప్రశ్నించగా గతంలో విధులు నిర్వహించిన గోదాము సూపరింటెండెంట్ అన్ని డిపోలకు గత నెలలోనే నగల బియ్యం పంపిణీ చేశారని తెలిపినట్లు ఆయనన్నారు. పూర్తి స్థాయి విచారణ సరఫరాలో జాప్యంపై ఆయన మండిపడ్డారు. ఇటీవల పాడేరు సబ్ కలెక్టర్ ధాత్రిరెడ్డి బియ్యం సరఫరా అవకతవకలపై విచారణ చేపట్టి గతంలో విధులు నిర్వహించిన సూపరింటెండెంట్ పై చర్యలు చేపట్టారని ఆయన స్థానంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సూపరింటెండెంట్ గోదాముకు సంబంధించిన సరైన రికార్డులు లేవని అందు కారణంగా డిపోలకు చేర్చాల్సిన బియ్యాన్ని చేర్చలేకపోయామని చెప్పారని ఆయన మీడియాతో అన్నారు. అధికారుల సమన్వయ లోపం నిర్లక్ష్యం కారణంగా రేషన్ బియ్యం సకాలంలో డిపోలకు చేర్చకపోవడం తో రేషన్ లబ్ధిదారులు ఆకలి కేకలతో అలమటిస్తున్నారని ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి దిగజార్చిన అధికారులపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని అసలైన బాధ్యులను ఉన్నతాధికారులు శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే సబ్సిడీ కింద ప్రభుత్వం అందిస్తున్న కందిపప్పు ఇతర సరుకులు రేషన్ బియ్యం పంపిణీతో పాటు లబ్ధిదారులకు అందించాలని అవినీతికి పాల్పడుతున్న అధికారులపై దృష్టి సారించాలని ఆయనన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 57 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ ఏ.రవి శంకర్ ఆదేశాల మేరకు అడ్మిన్ ఏడిసిపి ఎమ్మార్ రాజు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన 57 ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్యభర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### 1500 పోలీసులతో బందోబస్తు -అవాంఛనీయ సంఘనలు జరుగకుండా ముందస్తు చర్యలు -బాంబు, స్నిఫర్ డాగ్ స్క్వాడ్లతో తనిఖీలు : పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో డా.వైఎస్సార్ ఎసిఏ -విడిసిఏ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర ముగింపు వేడుకల కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి నగరంలో పర్యటించనున్న నేపథ్యంలో సుమారు 1500 పోలీసులతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులకు తగు భద్రతా ఏర్పాట్లు కల్పించి ఎటువంటి అవాంఛనీయ సంఘనలు జరుగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నారు. బందోబస్తును పలు సెక్టార్లుగా విభజించి, పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్క పోలీసు ఉన్నతాధికారిని పర్యవేక్షణాధికారిగా నియమించారు. ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టారు. ఎయిర్పోర్ట్ వద్ద, పార్కింగ్, కాన్వాయ్, హెలిప్యాడ్ వద్ద క్రికెట్ స్టేడియం వద్ద భద్రత చేపడుతున్న అధికారులు, సిబ్బంది ఆయా ప్రాంతాలలో విధులపై పూర్తి అవగాహన కలిగి బందోబస్తు చర్యలు చేపట్టారు. వాహనాల రాక పోకలకు ఎటువంటి విఘాతం ఏర్పడకుండా ట్రాఫిక్ రెగ్యులేషన్ చేపట్టేందుకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని నియమించారు. వి.ఐ.పిల పాల్గొనే ప్రాంతాలలో స్నిఫర్ డాగ్ స్క్వాడ్లతో, బాంబు స్క్వాడ్లతో పరిశీలించారు. ఏ.ఎస్.ఎల్, ఆర్.ఓ.పిలను నిర్వహిస్తూ ముఖ్యమంత్రి పర్యటించే రహదారులను తనిఖీ చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనే ముఖ్య వ్యక్తుల వాహనాలకు, కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసే ఇతరుల వాహనాలకు వేరు వేరుగా పార్కింగ్ చేసుకొనే విధంగా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. పోలీస్ కమిషనర్ రవిశంకర్ అన్ని ప్రాంతాలను సందర్శించి, ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. సోమవారం నగర పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్ క్రికెట్ స్టేడియం ఆవరణలో బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించి, అనంతరం జాయింట్ సీ.పి కే.ఫక్కీరప్ప, డి.సి.పి-1 వి.ఎన్. మణికంఠ చందోలు, డి.సి.పి(క్రైమ్) పి.వెంకటరత్నంతో కలిసి ఈ బందోబస్తులో విధులు నిర్వహించనున్న అధికారులకు బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు.

## సర్వశాస్త్ర విశారదుడు హనుమంతుడు

### బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ



మాధవధార, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

వేదాంతవిద్యను ఎరిగినవాడు, సర్వ శాస్త్ర విచారదుడు హనుమంతుడని, విద్యతో పాటుగా జ్ఞానం ప్రకాశిస్తేనే ఉన్నత వ్యక్తిత్వం లభిస్తుందని, విద్య శాస్త్ర జ్ఞానంతో పాటుగా లోకజ్ఞానం కూడా ఉండాలని, రాగ, ద్వేషాలకు అతీతంగా కర్తవ్యాన్ని ఆచరించాలని బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రబోధించారు. ఎంవీపీకాలనీ, సెక్టార్ 6, ఏబీసీ పార్క్ వేదికగా ఈ నెల 14వ తేదీ వరకు కొనసాగే హనుమాన్ చాలీసా వ్యాఖ్యానంతో హనుమద్వైభవ ప్రవచనామహోత్సవం 3వ రోజు సోమవారం ఆద్యంతమూ శ్రావ్యంగా కొనసాగింది. కె.వి.ఎస్.శ్యామ్, అరుణ గాయత్రి దంపతుల నేతృత్వంలో ప్రధాన నిర్వాహకులు డి.శ్రీనివాస్, వి.వి.ఆదినారాయణమూర్తి పర్యవేక్షణలో లక్ష తమలపాకులతో పూజనిర్వహించగా వందలాది దంపతులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. శ్రీమతి కల్పన (మద్రాస్) దర్శకత్వంలో చిరంజీవులు జయంతి ప్రజ్ఞాన దీపిక, కుమారి శ్రీ రవలీ మనోహరం మహీధర తమ కూచిపూడి నృత్యంతో ఆహూతులను అలరించారు. ఈ కార్యక్రమంలో జేడి లక్ష్మీనారాయణ జెడి లక్ష్మీనారాయణ, మాస్టర్ ఇ.కె.జనకులం, శ్రీవారి సేవా బృందం కో-ఆర్డినేటర్ సి.హెచ్.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమన్వయకర్త పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఘన స్వాగతం



పాడేరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అరకు పార్లమెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నియమితులైన మొదటిసారిగా అరక అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఉన్న ముంచంగిపుట్టు మండల కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.

## ఉపాధి పనుల కల్పనలో నిర్లక్ష్యాన్ని తగదు : డ్వామా పిడి శివయ్య

### ముంచంగిపుట్టులో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక - రూ.28 కోట్ల 78 లక్షల 54 వేల 948లపై జరిగిన ప్రజా వేదిక -రూ.3 లక్షల 15 వేల 631 రికవరికి ఆదేశం

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



వేతనాదరులకు ఉపాధి కల్పనలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని డ్వామా పిడి శివయ్య అన్నారు. మండలంలో 23 పంచాయితీలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధజ హామీ పథకం కింద 2022 సం. ఏప్రిల్ నెల నుంచి 2023 డిశంబర్ నెల వరకు జరిగిన పనులపై సోమవారం మండల కేంద్రంలో స్థానిక ఎంపిడివో కార్యాలయ ఆవరణలో 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డ్వామా పీడీ శివయ్య ఆధ్వర్యంలో ప్రజా వేదిక నిర్వహించి మండలంలో 28 కోట్ల 78 లక్షల 54 వేల 948 రూపాయలతో చేసిన పలు పనులపై సమీక్ష నిర్వహించారు. గత నెల 20వ తేదీ నుంచి ఈ నెల 11వ తేదీ వరకు గ్రామాల్లో సోషల్ ఆడిట్ బృందాలు వెళ్లి పనులపై తనిఖీలు నిర్వహించారు. గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాల్లో గుర్తించిన ఉపాధి పనుల అక్రమాలపై ప్రజా వేదికలో సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రజల సమక్షంలో చర్చించారు. ఉపాధి హామీ సర్వశిక్ష అభియాన౹, గ్రామీణ నీటి సరఫరా విభాగం పంచాయితీ రాజ౹, ఐటిడిఎ శాఖల ద్వారా జరిగిన పనులపై ప్రజా వేదికలో వాడి వేడిక వాదనలు జరిగాయి. ఉపాధి పనులకు బిల్లులు చెల్లింపులపై అధికారులను ప్రజలు ఫిర్యాదు చేసి ప్రశ్నించారు. ఈ సందర్భంగా డ్వామా పిడి శివయ్య మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ పనులు చేయాలని, పనుల కల్పనలో సిబ్బంది ఎటువంటి అలసత్వం ప్రదర్శించిన తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఉపాధి సిబ్బంది అంతా రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. మండలంలో వివిధ పనుల్లో జరిగిన తేడాలపై 3 లక్షల 15 వేల 631 రూపాయలు రికవరీ చేయనున్నామని, 51 వేలు ఫైన్ వేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా విజిలె న్స అధికారిణి నిర్మల దేవి, ఏపిడి గిరిబాబు, ఎంపిడివో కిరణకుమార, ఏపివో సంగంనాయుడు, డిఆర్పిలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, వీఆర్పీలు, అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## 2024లోను జగనన్నే ముఖ్యమంత్రి

### జెడ్పీచైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర - అరకు అసెంబ్లీ, పార్లమెంట్ సమన్వయకర్తలకు మత్స్యలింగం, భాగ్యలక్ష్మిలకు ఘన స్వాగతం పలికిన వైఎస్సార్సీపీ శ్రేణులు - ముంచంగిపుట్టులో భారీ ర్యాలీ, ఎన్నికలకు సిద్ధం అంటూ నినాదాలు - వైఎస్సార్సీపీ నూతనన కార్యాలయం ప్రారంభం



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న జగనన్నను జన ప్రభంజనం మరలా ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని విశాఖ ఉమ్మడి జిల్లాల జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మండలంలో కేంద్రంలో సోమవారం అరకు అసెంబ్లీ పార్లమెంటు సమన్వయ కర్తలైన రేగం మత్స్యలింగం కొట్టగుల్లి భాగ్యలక్ష్మిలకు మండల వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రంలో పలు ఆలయాల దర్శనం అనంతరం భారీ ర్యాలీగా వెళ్లి అంబేద్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. జగనన్నను ముఖ్యమంత్రి చేసేందుకు మేము అంతా సిద్ధం అంటూ నేతలు, కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో నూతన వైఎస్సార్సీపీ కార్యాలయాలని జెడ్పీ చైర్పర్సన్ సుభద్ర సమన్వయకర్తలు మత్స్యలింగం భాగ్యలక్ష్మిలు రిబ్బన్ కత్తిరించి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభ్రద మాట్లాడుతూ మీ గ్రామాల్లో మార్పులను గమనించి, జనం మేలు కోరే వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ఓటేయాలన్నారు. నిత్యం పేద మరింత అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానని ఎన్నిక ముందు కనిపించే నేతలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. అరకు పార్లమెంటు సమన్వయకర్త కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గత టీడీపీ పాలనో, ఇప్పుడు వైఎస్సార్సీపీ పాలనలో గిరిజన పరిస్థితులను గమనించి అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆమె అన్నారు. నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలు, సచివాలయ భవనాలు, ఇంటి వద్దకే పింఛన్, రేషన్ సరుకులు, ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి జగనన్నే ముఖ్యమంత్రిని చేస్తే గిరిజన ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడుస్తుందని, ప్రజలంతా ఎంపీగా నన్ను గెలిపిస్తే నిరంతరం గిరిజన ప్రాంతాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని ఆమె అన్నారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ, జీసీఎస్ జిల్లా కన్వీనర్ జగబంధు, జోసీఎఫ్, మండల కన్వీనర్ కొండలరావు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నేతల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీకి నాడు, నేడు ఎప్పుడూ ...

### ప్రతీ కార్యకర్తనూ గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత నాది -జగన్రెడ్డి పని అయిపోయింది -ఆయన ఢిల్లీలో ఎంపీలే వెనుక రావడంలేదు -బైబై జగన్ అని ఆయన పార్టీ నాయకులు అంటున్నారు

విశాఖసిటీ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

జగన్మోహన్రెడ్డిని ఎవరూ నమ్మటంలేదని, ఆయన ఎంపీలు జగన్ఢిల్లీకి వెళ్ళిన ముఖం చేటేస్తున్నారని, వారు కూడా బైబై జగన్ అని చెప్పే పరిస్థితి వచ్చిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న శంఖారావం సభలో పోల్గొనేందుకు సోమవారం టెక్కలి నుండి నరసన్నపేటకు నారా లోకేష్ చేరుకుని సభలో పాల్గొన్నారు. ముందుగా నరసన్న పేట ఇన్చార్జ్ భగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో జామీలోని సభా ప్రాంగణానికి భారీగా పార్టీ శ్రేణులు చేరుకున్నారు. బగ్గ రమణమూర్తి మాట్లాడుతూ సైకోపాల నకు చరమగీతం పాడేందుకు యువనేత నారా లోకేష్ యాత్ర జరుగుతుందని తెలిపారు. పార్టీ విజయవంతం నడిపే విజనరీ లీడర్ లోకేష్ అని ఆయన తెలిపారు. నరసన్నపేట జనసేన ఇన్చార్జీ ప్రవీణ్కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే నియోజవర్గంలోఒక్క సిమెంటు బస్తాతో పనులు చేసిన దాఖలాలు లేవని ఆయన తెలిపారు. 99 శాతం హామీలు నెరవేర్చామని చెబుతున్నది అంతా బోగస్ అని బురుజు గ్రామంలో పట్టాలు ఎక్కడ ఇచ్చారో తెలయదని అన్నారు. అనంతరం నరసన్న పేటలో నారా లోకేష్ ప్రసంగించారు. ముందుగా ఆయన ప్రజలకు అభిమానులకు అభివాదం చేసారు. ఎత్తిన జెండా దించకుండా కాపుకాస్తున్న పసుపు సైన్యానికి తమ నమస్కారాలు అని చెప్పారు. ఉత్తరాంధ్ర అంటే విప్లవం అని శ్రీకాకుళం అంటే సింహ్ అని పేరు ఉందని ప్రతీ ఒక్కరూసింహాంలాగానే కనిపిస్తూన్నారని చెప్పారు. రెండు నెలల్లో తాడేపల్లి గేట్లు పగలగొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అర్థమౌతుందని తెలిపారు. గరిమెళ్ల సత్యనారాయణ, సర్ధార్ గౌతులచ్చన్న, యర్రనాయుడు లాంటి మహా వ్యక్తులు పుట్టిన గడ్డ శ్రీకాకుళం అని అరసవిల్లి సూర్య దేవాలయ ఉన్నభూమి అని ఇక్కడ వారు ఎంతో అదృష్టవంతులు అని ఆయన తెలిపారు. జగన్రెడ్డి పని అయిపోఇందని వైసీపీ ఎమ్మెల్యేలే బెబుతున్నారని ఆయన తెలిపారు. 25 మందికి 25 మంది ఎంపీలను గెలిపిస్తే హోదా తీసుకువస్తామన్నారు. వైసీపీ 31 మంది ఎంపీలను ఇస్తే ఏంశారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు ఒక్క కొత్త పథకం తెచ్చారని ఆ పథకం పేరు ఎమ్మెల్యేల ట్రాన్స్ ఫర్ అని ఒకరి ఇంట్లో చెత్త ఇంకోచోట బంగరం అవుతుందా అని ఆయన ప్రశ్నించారు. బాబాయ్ ని చంపింది ఎవరని పిన్ని తాళిబొట్టు తెంపింది జగనాసుర రక్తచరిత్ర కాదా అని ప్రశ్నించారు. అనంతరం నారా లోకేష్ నరసన్నపేట ప్రజల వద్దకు వెళ్ళి వారి వద్ద నుండి విన్నపాలు తీసుకున్నారు. అనతరం యువనేత నారా లోకేష్ శ్రీకాకుళంలో జరిగిన శంఖారావంలో పాల్గొన్నారు. అక్కడ శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ గుండా లక్ష్మిదేవి ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. అక్కడ గుండా లక్ష్మిదేవి మాట్లాడుతూ టీడీపీ క్రమశిక్షణ కు మారుపేరు అని ఇప్పటివరకు ఎవరి ఆస్తులు ధ్వంసం చేయలేదని తెలిపారు. అనతరం శ్రీకాకుళం శంఖారావంలో జనసేన ఇన్చార్జి కోరాడ సర్వేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ రోజు జనసేన - టీడీపీ ఎందుకు పొత్తు పెట్టుకోవాల్సి వచ్చిందో ప్రజలు గ్రహించాలని తెలిపారు. జగన్ ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మరో అవ కాశం ఇస్తే ఊళ్లోదిలి పోవాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్నాయుడు మాట్లాడుతూ రాబో యే కాలంలో టీడీపీ జనసేన విజయానికి నాంది పలుకుతూ యువనేత శంఖారావం ప్రారంభించారని తెలిపారు. యువగళం ఈ ప్రాంతం వస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూసారని ,భీమిలీలో నిలిచి పోవడంతో నిరాశచెందారని, మాటమీట నిలబడి ఈ రోజు మానియోజకవర్గానికి వచ్చినందుకు ఆయన లోకేష్కు ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాకుళం సభలో యువనేత నారాలోకేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఊపే వేరని ఉత్తరాంధ్ర అంటే విప్లవం అని ఇప్పుడు ఆ విప్లం మొదలైందని అన్నారు. పార్టీకి నాడు, నేడు ఎప్పుడూ అండగానిలబడింది కార్యకర్తలే అని వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత నాది అని చెప్పారు. అనతరం లోకేష్ ప్రజలకు అభివాదం చేస్తూ వారివద్దకు వెళ్ళరు అక్కడ ఆయనకు వినతులు అందజేశారు. ఆముదాల వలస శంఖారావం సభలో టీడీపీ ఇన్చార్జీ కూన రవికుమార్, రామోహన్నాయుడు మాట్లాడారు. అనంతరం అక్కడ కూడా నారా లోకేష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలు, టీడీపీ అభిమానులు, మహిళలు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టులో వైఎస్సార్సీపీ కార్యాలయం ప్రారంభం

### శ్రేణులకు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను పరిచయం చేసిన జెడ్పీచైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంటు నియోజకవర్గం సమన్వయ కర్త, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని అరకు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త రేగం మత్స్యలింగంని సోమవారం ముంచంగిపుట్టు లోని మండల వైఎస్సార్సీపీ శ్రేణులకు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పరిచయం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ముంచంగిపుట్టు పురవీధుల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఎస్సార్ సీపీ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి స్వర్గీయ మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను శ్రేణులకు పరిచయం చేస్తూ వారి గెలుపు కోసం కార్యకర్తలను సమాయత్తం చేశారు. తొలిసారిగా తమ మండలానికి విచ్చేసిన ఎంపీ అభ్యర్థి కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంకి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి గెలుపు కోసం వైఎస్సార్సీపీ కార్యకర్తలు అంతా అహర్నిశలు శ్రమించాలని పిలుపునిచ్చారు.

## ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం



శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, విశాఖపట్టణంలో సింహాచలం అనే ప్రాంతంలో, నగర నడిబొడ్డు నుండి 11 కి.మీ. దూరంలో తూర్పు కనుమలలో పర్వతంపైన ఉన్న ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రం. ఈ క్షేత్రాన విశాఖ పరిసర ప్రాంతాల్లో ప్రజలు సింహాద్రి అప్పన్నగా పిలిచే వరాహ లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్నాడు. ఈ దేవాలయం సముద్రమట్టానికి 244 మీ ఎత్తున సింహగిరి పర్వతంపై ఉంది. ప్రస్తుత ఆలయాన్ని 13వ శతాబ్దంలో ఒడిషాకు చెందిన తూర్పు గంగా రాజు లాంగుల నరసింగ దేవ కళింగ వాస్తుశిల్పం ప్రకారం నిర్మించారు, 1268లో అతని కుమారుడు భానుదేవ చేత ప్రతిష్ఠించబడింది. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వైష్ణవ పుణ్యక్షేత్రాలలో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (52 కోట్ల రూపాయలు) కలిగిన దేవాలయం. సంవత్సరానికి 12 గంటలు మాత్రమే ఈ దేవుని నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. మిగిలిన సమయంలో ఈ విగ్రహం చందనంతో కప్పబడి ఉంటుంది. నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతీ సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ తదియ నాడు (మే నెలలో) వస్తుంది. సింహాచలం చరిత్ర ఆధారాలతో సహా పదకొండవ శతాబ్దం వరకు కనిపిస్తుంది.



కాని భారత ఇతిహాసాల ప్రకారం ఇది ఇంకా పురాతనమైనదై ఉండవచ్చు. సింహాచలం అంటే సింహం పర్వతం అని అర్థం. ఇక్కడ మహావిష్ణువు దశావతారాలలో నాల్గవదైన లక్ష్మీ నరసింహ అవతారమూర్తిగా వెలశాడు. ఇతిహాసం ప్రకారం రాక్షస రాజు హిరణ్యకశిపుడు విష్ణువుకు బద్ధవైరి. తన కుమారుడైన ప్రహ్లాదుడిని పుట్టుకతోనే విష్ణు భక్తుడు. అనేక విధాల ప్రయత్నించి, కుమారుని విష్ణు విముఖుణ్ణి చెయ్యలేకపోతాడు. చివరికి చంపించేందుకు కూడా ప్రయత్నిస్తాడు. కానీ ప్రతిసారీ ప్రహ్లాదునిని విష్ణుమూర్తి రక్షిస్తాడు. విసిగిన హిరణ్యకశిపుడు విష్ణువు సర్వవ్యాప్తమని చెబుతున్నావు కదా, ఏడీ ఈ స్తంభంలో ఉన్నాడా? చూపించుమని స్తంభాన్ని పగలగొట్టగా విష్ణువు నరసింహస్వామిగా స్తంభాన్ని చీల్చుకొనివచ్చి, హిరణ్యకశిపుని సంహరించి, ప్రహ్లాదుడిని రక్షించాడు. స్థలపురాణం ప్రకారం ప్రహ్లాదుడు ఇక్కడ మొట్టమొదటగా వరాహనరసింహ స్వామి విగ్రహన్ని ఆరాధించాడు. ఆ తరువాతి కాలంలో చంద్రవంశానికి చెందిన పురూరవుడు అనే రాజు విమానం మీద వెళ్ళుతుండగా ఈ స్థలానికి ఉన్న అత్యంత ప్రశస్తమైన శక్తి ప్రభావం వల్ల పురూరవుడి విమానం క్రిందకు ఆకర్షించబడింది. అతడికి పుట్టలో కప్పబడి ఉన్న వరాహనరసింహస్వామి కనిపించాడు. విగ్రహాన్ని సంవత్సరకాలం పాటు చందనంతో కప్పి ఉంచి వైశాఖ శుద్ధ తదియ రోజు మాత్రమే చందనం లేకుండా నిజరూప దర్శనం కలిగే టట్లు చేయమని ఆకాశవాణి పురూరవుడికి చెబుతుంది. ఆకాశవాణి పలికిన పలుకుల మేరకు పురూరవుడు వరాహనరసింహ స్వామికి దేవాలయాన్ని నిర్మించాడు. ఆ సాంప్రదాయం ఇప్పటికీ పాటించచడుతోంది. స్వామిలోని వేడిని చల్లార్చడానికి చందనంతో పూత పూస్తుంటారు. వరాహం నరుడు, సింహం రూపాలు కలిసిన ఈ నరసింహుని అవతార నిజరూపం త్రిభంగ ముద్రలో (ఆసనంలో) వరాహం తల సింహం తోక కలిగిన మనిషి శరీరంతో ఉంటుంది. మిగిలిన సమయంలో చందనం కప్పబడి లింగాకృతిలో స్వామివారి నిత్యరూపం ఉంటుంది. ప్రతి సంవత్సరం వచ్చే వైశాఖ శుద్ధ తదియ (వైశాఖ పూర్ణిమకు దగ్గరలో) నాటికి చందనం తీసివేసి నిజరూప దర్శనం ఇస్తారు.

సా.శ.1087: సింహగిరి స్వామి నరసింహదేవరగా ప్రఖ్యాతుడు. స్వామి వారి ప్రసూనాల కోసం తిరునందనవనం కల్పించే శాసనం. ఇప్పటి నుండి ఈ దేవాలయంలో ద్రావిడ శ్రీవైష్ణవ సంప్రదాయం కనబడుతుంది. సా.శ.1198 వాయు స్ఫటికామలాభవపుషే సింహాచలస్థాయినే సింహాద్రి నాధుని స్ఫాటికామలాభ వపువుగా వర్ణించబడింది. సా.శ.1266 గాంగ నరసింహ చక్రవర్తి స్వామి సన్నిధిలో సంకీర్తనం కోసం నూరుగురు స్త్రీలను స్వామివారికి సమర్పిస్తాడు. సా.శ.1268 ఒక శాసనం ఈనాటికీ వ్యవహారంలో ఉన్న అడవివరాన్ని పేర్కొన్నది. సా.శ.1286 సా.శ.1201, 1291 రెండు శాసనాలు దేవాలయంలో వేద పఠన, అధ్యయన వైభవాన్ని తెలియజేస్తున్నాయి. సా.శ.1293 అక్షయ తృతీయనాడు చందన కర్పూరాలు చాదడానికి ఒక నిబంధన చేస్తూ, ఆనాడే పాయసము, అప్పాలు మొదలైన పణ్యారాల ఆరగింపు కోసం నిబంధన కనబడుతుంది. సా.శ.1342 స్వామికి ఒక మహారాణి అనంత లక్ష్మీదేవి అనేక ఆభరణాలు సమర్పించింది. అందులో బంగారు పొగడపూల మాల, సంపెంగ మాలలున్నాయి. సా.శ.1350 వీరనరసింహదేవుల రాణి గంగా మహాదేవి దేవునికి అనేక సమర్పణలు కావిస్తూ వేయించిన శాసనం. సా.శ. 1371 సింహాచలం అన్న పేరు సింహికారోగిరి నుండి వచ్చినట్లు చెబుతోంది. సా.శ.1394 సింహగిరి నరహరిని అహోబల దేవరగా పేర్కొనటం జరిగింది. ఈదేవాలయం లాంగూల గజపతిచే నిర్మించబడిందని పలు శాసనాలు తెలుపుచున్నాయి.ఈ ఆలయం లోని శాసనకాలం సా.శ.1100 నుండి 7శతాబ్దాలవరకు వ్యాప్తం. తూర్పుగాంగులు, రెడ్డిరాజులు, నందపురాన్ని పాలించిన శిలావంశయుజులు, మత్స్య వంశీయులు, గజపతులు స్వామికి అనేకదానాలు గావించిరి.శక సం.1438, 1441లలో కృష్ణ దేవరాయలు స్వామిని సేవించాడు. శక సం.1438లో కృష్ణదేవరాయలు చిన్నాదేవీ తిరుమలదేవీ సహితుడై ఇక్కడకేతించి స్వామిని అనేక అలంకార వస్తువులు కైంకర్యంలను అర్పించాడు. అనేక గ్రామాలను సా.శ.1441లో ధారపోసినాడు. గజపతులు పతనమైన తరువాత కుతుబ్ షాహీ వంశం వారు ఈ ప్రదేశంపై దండెత్తి దేవాలయ సంపదను దోచుకొనినారు. సా.శ.1604లో పద్మనాయక కులుడను విప్పర్ల గోత్రుడును అగు సర్వప్ప అశ్వరాయుడు స్వామికి నిత్యనైవేద్య రాగభోగాలను పునరుద్ధరించి అవి యవిచ్ఛిన్నంగా జరుగునిమిత్తం నరవ అను గ్రామాన్ని సమర్పించాడు. మిధ్య యుగాన ఈక్షేత్రం విద్యా కేంద్రమని పెక్కు శాసనాలవలన తెలుస్తుంది.శక సం.1275లో గంగానరసింహ భోగకాలాన పురాణాలు పఠించు బ్రాహ్మణులకు జీతమిచ్చునిమిత్తం శృఈ భంధారాన 52 మాడలను గంగాదేవి యొసగినది. శా.సం.1305లో సింహాచల మందలి బ్రాహ్మణులకు వేదం చెప్పుటకు జంపూ మహాసేనాపతి యొద్య పెద్దిభట్టును నియమించాడు. పురాణ కావ్య నాటక వ్యాకరణ కాండవ తైత్తిరీయశాఖలను బోధించు బ్రాహ్మణులకు అదేవిధంగా నారాయణా సేనాపతి నిబంధంల నిచ్చాడు. కూచిమంచి తిమ్మకవి (1690–1757) కట్టమూరి కామేశ్వరకవి (1830–90) సింహాచల మాహాత్మ్య శ్రీ లక్ష్మీనృసింహ చరిత్ర అనుపేర పేర రచించిన ప్రబంధం సింహచల మహాత్మ్యం వర్ణించారు. కూచిమంచి తిమ్మకవి 5 అశ్వాసాల కావ్యంగా తెలుగులో రచియించి గౌరీవల్లభునికి అంకితమిచ్చాడు.

ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులు – వారు సమర్పించిన కానుకలు విశిష్టాద్వైతంనకు ఆద్యుడైన రామానుజులవారు శైవాగమ పద్ధతిని వైష్ణవ సాంప్రదాయంలోకి (ప్రస్తుతం గర్భగుడిలో ఉండే విగ్రహం) మార్చారని ఇక్కడి పరిసర ప్రాంతాల ప్రజలు చెబుతుంటారు. సా.శ.1098 నాటి చోళరాజు కులోత్తుంగ చోళుడు వేయించిన శాసనం ద్వారా ఈ ఆలయ నిర్మాణంలో అతని పాత్ర ఉన్నట్టు విశదమవుతుంది. మరికొన్ని శాసనాల ద్వారా ఈ ఆలయ నిర్మాణంలో 11వ శతాబ్దంలో వేంగి చాళుక్యులు, 13వ శతాబ్దంలో తూర్పు గంగా సామ్రాజ్యాధిపతి మొదటి నరసింహుడు పాలు పంచుకున్నట్టు తెలుస్తుంది. ఈ ఆలయ ప్రాంతంలో నున్న దాదాపు 252 శాసనాలు సింహాచలం ప్రాముఖ్యతను వివరిస్తున్నాయి. శ్రీ కృష్ణదేవరాయలు గజపతి ప్రతాప రుద్రుడుని ఓడించిన తర్వాత సింహాచల పుణ్యక్షేత్రాన్ని రెండు సార్లు (సా.శ.1516, సా.శ.1519లో) దర్శించుకుని స్వామివారి సేవల కోసం కొన్ని గ్రామాలను ఏర్పాటు చేసాడు. స్వామివారికి ఎన్నో విలువైన ఆభరణాలను సమర్పించాడు. ఇప్పటికీ ఒక పచ్చల హారం ఆలయంలో ఉంది. 14–15 శతాబ్దాలలో 1428 కళింగ దిగ్విజయ యాత్ర ముగించుకొని, సింహాద్రి నాథుని దర్శించి నిర్మించిన శ్రీ కృష్ణదేవరాయల విజయ ధ్వజం శిలా శాసనం ఉంది. ఇదేకాక, క్షేత్ర పరిసరాలలో సా.శ.1098 తరువాత చెక్కిన దాదాపు ఐదు వందల శిలా శాసనాలు ఉన్నాయి. గత రెండు శతాబ్దాలుగా విజయనగర రాజుల కుటుంబ సభ్యులు ఈ ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు.

సింహాచల దేవాలయం మిగిలిన అన్ని దేవాలయాలు ఉన్నట్టు తూర్పు ముఖంగా కాకుండా, పడమర వైపు ముఖాన్ని కలిగి ఉంటుంది. సాధారణంగా తూర్పున ముఖద్వారం ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తే, పడమర ముఖద్వారం విజయాన్ని ఒసగుతుందని హిందువుల నమ్మకం. కొండ మీద నుండి గాలి గోపురం మీదుగా ఆలయాన్ని చేరుకోవడానికి 41 మెట్లు ఉంటాయి. దేవాలయపు గర్భగుడికి ఎదురుగా ఉన్న ప్రాకారంలో కప్ప స్తంభం ఉంది. ఈ స్తంభం సంతాన గోపాల యంత్రం పై ప్రతిష్ఠితమై ఉంది. ఇది అత్యంత శక్తివంతమైంది అని భక్తుల నమ్మకం. సంతానం లేనివారు ఈ కప్పస్తంభాన్ని కౌగిలించుకొంటే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. స్వామి వారికి భక్తులు ఇక్కడే కప్పాలు (కప్పం. .పన్ను) చెల్లించేవారు కనుక దీనిని కప్పపు స్తంభం అనేవారు. కాలక్రమేణా అది కప్ప స్తంభం అయింది.

13-2pg6exHMNWJQE.qxd:13-2pg6exHMNWJQE.qxd 1/1/02 6:35 AM Page 1





# 17న జిఎస్ ఎల్‌వి ఎఫ్14 ప్రయోగానికి సిద్ధం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** శ్రీహరికోట నుంచి ఈ నెల 17న సాయంత్రం 5.30 గంటలకు జీఎస్ఎల్‌వి ఎఫ్14 ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఈ రాకెట్ ద్వారా భారత వాతావరణ ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిఎస్‌ను ప్రయోగిస్తున్నారు. షార్‌లోని రెండవ వేదిక వద్ద ఇప్పటికే రాకెట్ ప్రయోగానికి సంబంధించి తుది ఏర్పాట్లు జోరందుకున్నాయి. ఇస్రో కీర్తి కిరీటంలో ఈ ఉపగ్రహం మరో కీలకమైన ప్రయోగంగా భావిస్తున్నారు. ఇప్పటికే పలు ఇన్‌శాట్ తరహా ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించి ఉంది. ఎప్పటికప్పుడు వాతావరణంలో జరిగే మార్పులు గమనించి భూకేంద్రాలకు ఖచ్చితమైన సమాచారం అందించడానికి కేంద్ర ప్రభుత్వ ఎర్త్ సైన్సెస్ శాఖ కోసం ఈ ప్రయోగాన్ని జరుపుతున్నారు. వాతావరణ సంబంధమైన అంశాలను అధ్యయనం చేసేందుకు ప్రయోగిస్తున్న ఈ ఉపగ్రహం బరువు 2275 కేజీలుగా ఉంది. వాతావరణం అంచనాలు, విపత్తులను ముందుగా హెచ్చరించడానికి ఇది ఉపయోగపడుతుంది.

# 'బాబు సూపర్ 6': ట్విట్టర్‌లో మొదటిస్థానంలో ట్రెండ్

**అమరావతి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ 'శంఖారావం' సభలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.. లోకేష్‌పిలుపుతో టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే 'సూపర్ సిక్స్' పథకాలను అమలు కానుందని టిడిపి సోషల "మీడియా ప్రచారం చేస్తోంది.. ట్విట్టర్ వేదికగా సూపర్‌సిక్స్ పథకాల ట్వీట్ వైరల్‌గా మారింది. ఇదిపుడు ట్విట్టర్‌లో దేశవ్యాప్తంగా మొదట "స్థానంలో ట్రెండ్ అవుతోంది.

# ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో ప్రవేశ పరీక్ష కోసం ఉచిత శిక్షణ

## - సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి

## ఉజ్వల భవిష్యత్తు, ఉపాధికి మార్గం చూపే పాలిటెక్నిక్, ఏప్రిల్ 27న రాష్ట్ర వ్యాప్తంగా పాలిసెట్ 2024 నిర్వహణ



రాష్ట్ర సాంకేతిక విద్య శిక్షణా మండలి రూపొందించిన సమాచార కరదీపిక, కరపత్రాలు గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి

**విజయవాడ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** పదవ తరగతి తర్వాత ఉజ్వల భవిష్యత్తు పిన్న వయస్సులోనే ఉద్యోగ అవకాశాలు పొంద డానికి ఉత్తమ మైనని సాంకేతికి విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో ప్రవేశం కోసం పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 27వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నా మన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యా ర్థులలో పాలిటెక్నిక్ పట్ల మరింత అవ గాహన పెంపొందించే క్రమంలో రాష్ట్ర సాంకేతిక విద్య శిక్షణా మండలి రూపొందించిన సమాచార కరదీపిక, కరపత్రాలు గోడ పత్రికలను సోమవారం సాంకేతిక విద్యా శాఖ కేంద్ర కార్యాలయంలో నాగరాణి ఆవి ష్కరించారు. ఈ ప్రచార కరదీపికలో పాలిటెక్నిక్ విద్యతో కలిగే ప్రయోజనములు, పాలిటెక్నిక్ విద్య పూరినత చేసిన విద్యార్థులు పొందుతునన ఉపాధి అవకాశాలు జీత భత్యాల వివరాలను సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పాలిసెట్ 2024 ప్రవేశ పరిక్ష గురించి విద్యార్థులకు మెరుగైన అవగాహన కల్పించే క్రమంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో అవగాహన సదస్సులు నిర్వహించ నున్నా మన్నారు. పదవ తరగతి పరిక్షలు పూర్తయిన వెంటనే అనిన (87) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళా శాలలో ఉచితంగా పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్ష కకు శిక్షణ ఇవ్వనున్నా మన్నారు. ఈ కోచింగ్ ఇంగ్లీష్ తెలుగు మీడియంలో ఇవ్వడమే కాకుం డా, ప్రవేశ పరీక్ష కొరకు రూపొందిం చబడిన స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాలి టెక్నిక్ లేబరేట రీలను ఆధుని కరించి వసతి కల్పనను సైతం మెరుగు పరచామని నాగరాణి వివరించారు. ఎన్‌బిఎ గుర్తింపు పొం దిన ప్రభుత్వ పాలిటెక్ని క్‌లతో ఈ విద్యా సంవత్సరము (2024-25) నుండి విద్యార్థులకు మెరుగైన విద్య నందిచుటకు రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ సంసి ద్ధంగా ఉందన్నారు. పాలిటెక్నిక్ విద్య పూర్తి అయిన వెంటనే సత్వర ఉపాధి అవకాశములను కల్పించేందుకు వివిధ పరిశ్రమలతో ఒప్పందములు చేసుకున్నా మ న్నారు. గోడపత్రిక అవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర సాంకేతిక విద్య శిక్షణా మండలి కార్యదర్శి రమణబాబు సంయుక్త కార్యదర్శి జివివిఎస్ ఎన్ మూర్తి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జానకి రామయ్య ఉప కార్యదర్శులు డిఎస్ఎస్ ఎన్ వి ప్రసాద్ బాబు రవికుమార్ వేణు మాధవ్ ఓఎస్డి రత్న సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బలిజ సంఘ భవనం నాకు దేవాలయంతో సమానం

## శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** బలిజ సంఘ భవనం నాకు దేవాలయంతో సమానమని కాపుల పిల్లల భవిష్యత్తు నాకు ప్రధానమని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. సోమవారం వంగవీటి మోహన్‌రంగాకాలనీలో బలిజ సంఘ భవనానికిభూమి పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి హాజరయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాలకు అతిధిగా హాజరైన ఎంఎల్‌ఏ మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని కాపుల సుదీర్ఘ నిరీక్షణ తరువాత తమ హయాంలో కార్యరూపం దాల్చటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. యువకుల సారధ్యంలో ఓ ఉత్సాహ వంతమై కమిటిని ఏర్పాటు చేసుకొని ఇక్కడ వంగవీటి రంగా విగ్రహ ప్రతిష్ట, అలాగే శ్రీకృష్ణదేవరాయల పేరుతో కమ్యూనిటి భవనం ను ఏర్పాటు చేసుకోవటం హర్షణీయం అన్నారు. ఇది ఒక జాతి దేవాలయం లాంటిదని అభివర్ణించారు. ఈ భవన నిర్మాణానికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని ఎంఎల్‌ఏ భరోసా ఇచ్చారు. మరో సారి తాను విజయం సాధించి తన కుటుంబంతో వచ్చి భవనం ప్రారంభించి కాపు కుటుంబాలతో కలసి భోజనం చేస్తామన్నారు.

**ట్రస్టుల రికార్డులు మాయం చేసిన దేశం:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పూర్వం ఇక్కడకు వచ్చేభక్తుల సౌకర్యార్థం విశ్రాంతి తీసుకునేందుకు సత్రాలు ఉండేవని వాటికి ట్రస్టులుండేవని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి చెబుతూ వాటి రికార్డులను గతంలో పాలించి తెలుగుదేశం నాయకులు మాయం చేసారని ఆరోపించారు. కాగా దేవునికి సంబంధించిన పూలను సాగుచేసే పూల తోటను దేవస్థానం పరం చేయటానికి తాను ప్రయత్నిస్తే గత పాలకుల నిర్లక్ష్యంతో రికార్డులు మాయం కావటంతో దేవుని సొత్తును కాపాడలేకపోయామని ఆవేదన వ్యక్తం చేసారు. కాపు సోదరులు ఐకమత్యంగా భవన నిర్మాణం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవచ్చునన్నారు. మంచి నాయకుని మీరు ఎన్నుకుంటేనే మంచి జరుగుతుందన్నారు. మనకు ఎవరు మంచి చేస్తున్నారో ఆలోచించాలన్నారు.

**మేము మధ్య తరగతికి చెందిన వారమే: చైర్మెన్** శ్రీకాళహస్తిలోని కాపులు మధ్యతరగతికి చెందిన వారమని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శ్రీకాళహస్తిలో కాపుల సంక్షేమానికి అభివృద్ధికి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి అందిస్తున్న సహాకారం వర్ణనాతీతం అన్నారు. నిరుపేదలు కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు ఇబ్బందిగా ఉందని ఆయన దృష్టికి తెచ్చిన వెంటనే ఆయన కమ్యూనిటి భవన నిర్మాణం చేసుకోవాలని సూచించి పట్టుబట్టి నేడు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయించటం హర్షణీయం అన్నారు ఆరు నెలల లోపు భవన నిర్మాణాన్ని పూర్తి చేసి మళ్ళీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డిచే ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్, రిటైర్డ్ జడ్జి రాధాకృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఉప్పు కృష్ణయ్య, గౌరవాధ్యక్షులు గాజుల సత్యనారాయణ, పోలసామి స్వర్ణమూర్తి, పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, మాజీ కౌన్సిలర్ కంఠా ఉదయ్‌కుమార్, సిద్దులు గారి మురళి, మాజీ టౌన్‌బ్యాంకు చైర్మెన్ డివి నారాయణ, ధర్మకర్తల మండలి ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు, మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు చిట్టివేలు జయగోపాల్, తదితరులు హాజరయ్యారు.

# శ్రీకాళహస్తి భక్తులతో కిటకిట



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో మృత్యుంజయునికి నిర్వహించిన విభూదీ అలంకారం భక్తుల్ని ఆకట్టుకుంది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల వినరగహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికిషోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహిం చటం ఆన వాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆల యంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లు తున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆన వాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు.

స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చ కర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరి మళ పుష్పాలు,

గజమాలలు, వెండి నాగాభ రణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతు లిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 109 కిలోల గంజాయి పట్టివేత



**మహేశ్వరం ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)** మహేశ్వరం మండలంలో స్థానిక పోలీసులు ఎట్టకేలకు గంజాయి రవాణ చేస్తున్నా వ్యక్తులను అదుపులోకి తీసుకోని కేసునమోదుచేసి రిమాండ్‌కు తరలించారు. మహేశ్వరం మండలంలో విదులు నిర్వహిస్తున్నా స్థానిక పోలీసు అధికారులు తనిఖీలో భారీగా ఆంధ్ర నుంచి గంజాయిని నగరానికి తరలిస్తున్నా మూటను మహేశ్వరం పోలీసుల తనిఖీలో పట్టుబడింది. డీసిపి సునితారెడ్డి, మహేశ్వరం పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అక్రమంగా గంజాయి రవాణ చేస్తున్న ఆటోతోపాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారు. 109.88 కిలోల గంజాయి విలువ దాదాపుగా 30 లక్షలు వరకు ఉంటుందని మహేశ్వరం జోన్ డీసిపి సునితారెడ్డి తెలిపారు. సోమవారం మహేశ్వరం పట్టణ కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమే మాట్లాడుతూ ఈ వివరాలు తెలిపారు. తూర్పు గోదవరి జిల్లా చిత్తూరు మండలం ఇంతలూర్ గ్రామం నుంచి నేరుగా తెలంగాణలోని మేదక్ జిల్లా నారాయణ్‌ఖేడ్ మండలం ఇరికేపల్లి గ్రామానికి చేందిన ఖానావత్‌రాహుల్‌అలియాస్ రాజు అనే వ్యక్తికి తరలిస్తు మార్గ మధ్యలోని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీసు స్టేషన్ పరిధిలోని శ్రీశైలం, హైదరాబాద్ మార్గంలోని మహేశ్వరం గేటు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండా ఈ గంజాయిని తరలిస్తున్న అటో నెంబర్ ఎపి టివి1796 టాటా మ్యాజిక్‌ను స్వాదీనం చేసుకున్నారు. ఈ అటో ఇంజన్ కింది బాగంతో పాటు సీటు కింది బాగంలో గంజాయి ప్యాకేట్లు దొరికాయని ఆమే తెలిపారు. ఈ అక్రమ గంజాయి రవాణ చేస్తు పట్టుబడిన వ్యక్తులు తెలంగాణభద్రాది కోత్తగూడెం జిల్లా అశ్వపురం మండలం చంతుమ్మల గ్రామానికి చెందిన సోమరాజేశ్, తాటి చంటిబాబు లు తమ స్వంత ఆటోతోనే ఆంధ్ర నుంచి ఈ అక్రమ గంజాయి రావాణ చేస్తు పట్టు బడినట్లు డిసిపి తెలిపారు.

# 14నుండి మల్లేశ్వర స్వామి దేవాలయ పునఃప్రారంభం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 12, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో వేంచేసి యున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం పునఃనిర్మాణం ఈనెల 14నుండి 18 వరకు నిర్వహించనున్నామని ఆలయ ఇఓ కెఎస్ రామారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధ్వజస్థంబ ప్రతిష్ట, స్వర్ణ శిఖర ప్రాణ ప్రతిష్ట, కుంభాభిషేకం తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

**- వసంత పంచమిన శ్రీ సరస్వతి దేవిగా దుర్గమ్మ:** ఈనెల 14వ తేదీన శ్రీ పంచమి సందర్భంగా వాగ్దేవి అయిన సరస్వతి దేవి అలంకారంలో దుర్గమ్మ భక్తులను అభయ ప్రధానం చేస్తుందని ఇఓ ఒక ప్రకటనలో తెలిపారు. మూలమూర్తితో ఉత్సవ మూర్తికి కూడా శ్రీ సరస్వతి మాత అలంకారం చేస్తామన్నారు. చిన్నరాజగోపురం వద్ద శ్రీ లక్ష్మిగణపతి స్వామివారి ఆలయం వద్ద శ్రీ పంచమి సందర్భంగా సరస్వతి మంత్ర హవనము నిర్వర్తిస్తామని, భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఇఓ పేర్కొన్నారు. శ్రీ పంచమి రోజున స్కూల్, కాలేజి యూనిఫాంలో వచ్చిన విద్యార్థులకు వారి గుర్తింపు కార్డును చూసి దుర్గమ్మ దర్శనం అర్జున వీధిగుండా అనుమతి స్తామ న్నారు. దర్శనం అనంతరం శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారి ఆలయం వద్ద శ్రీ సరస్వతి అమ్మవారి రక్షా కంకణధారణ చేసు కోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు అందజేయ బోయే పెన్ను లను అందించే దాతలు 14వ తేదీ సాయం త్రం 5 గంటలలోపు ఆలయ కార్యా లయం నందు సంప్రదిం చాలన్నారు.



దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**- నిత్యాన్నదానానికి విరాళాలు:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం దాతలు విరాళాలు అందజేశారు. విజయవాడకు చెందిన కోదూరు సురేంద్రనాధ బెనర్జి పేరిట వారి కుటుంబ సభ్యులు కె సరోజిని రు.1లక్ష ను విరాళంగా సోమవారం అందించారు. దాతలకు ఆలయ అధికారులు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. తదుపరి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.

# సముద్రంలో బోటు దగ్ధం - రూ.20లక్షలు నష్టం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** సముద్రంలో వేటాడుతున్న బోటులో ప్రమాదవశాత్తు అకస్మాత్తుగా ఇంజన్‌లో మంటలు చెలరేగి బోటు దగ్ధమైన ఘటన సోమవారం ఉప్పాడ తీర ప్రాంతంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పాడ శివారు సూరాడపేటకు చెందిన సూరాడ రమణ బోటుపై సోమవారం తెల్లవారుజామున 11 మంది మత్స్యకారులు అమినాబాదు హార్బర్ నుంచి వేటకు వెళ్లారు. సముద్రంలో వేటాడుతుండగా సాయంత్రం 4గంటల సమయంలో బోటులోని ఇంజను నుండి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో మత్స్యకారులు భయభ్రాంతులకు గురయ్యారు. సమీపంలోనే వేటాడుతున్న సూరాడ కృష్ణకు చెందిన బోటుపై కోస్ట్ గార్డు సిబ్బంది సహాయంతో సురక్షితంగా చేరుకున్నారు.

# తిరుమల సమాచారం

## 14నుండి తిరుపతి మహతిలో దక్షిణ భారత సంగీత నృత్యోత్సవం




**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం అనుబంధంగా ఉన్న తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర సంగీతనృత్య కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 14వతేదీ నుండి 16వరకు మూడురోజులు మహతి ఆడిటోరియంలో కళావైభవం పేరున దక్షిణ భారత సంగీత నృత్యోత్సవం నిర్వహిం చనున్నారు. 14వతేదీ బుధవారం ఉదయం 10గంటలకు శక్తి పీఠాదీశ్వరి మాతా రమ్యానంద భారతి ఆశీస్సులతో కార్యక్రమం ప్రారంభమవుతుంది. 16వతేదీ శుక్రవారం సాయంత్రం 6.45 గంటలకు ముగియనుంది. పద్మశ్రీ డాక్టర్ ఎల్లా వెంకటేశ్వరరావు, పసుమర్తి రామలింగశాస్త్రి ప్రముఖ కళాకారులు ఉపన్యసిస్తారు. పలు రాష్ట్రాల విద్యార్థులు సంగీత, వాయిద్య, నృత్య ప్రదర్శనలతో అలరించనున్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణలీలా విలాసం, శ్రీరామ కథాసారం. భక్తప్రహ్లాద యక్షగానం తదితర నృత్య ప్రదర్శనలు ఇవ్వనున్నారు. పూర్వ ప్రిన్సిపాళ్ళను , అధ్యాపకులను సన్మానిస్తారు. టిటిడి డిఇఒ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమాముద్దుబాల ఏర్పాట్లు పర్యవేక్షిస్తారు.

## సంయమనంతో భక్తులకు సేవలందించాలి :డాక్టర్ పట్టాభిరామ్



**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ విచ్చేసే భక్తులకు ఉద్యోగులు సహనం, సంయమనంతో సేవలందించాలని ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, వ్యక్తిత్వవికాస నిపుణుడు డాక్టర్ బివి పట్టాభిరామ్ సూచించారు. ధార్మికసంస్థ టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగులు ఒత్తిడిని అధిగమించేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతరులు చేసే తప్పిదాలు, మనం చేసిన పనులకు ఫలితం ఆశించడం లాంటి మన ఆధీనంలో లేని కొన్ని పనుల వల్ల ఒత్తిడి పెరుగుతుందన్నారు. తిరుపతిలోని శ్వేత భవనంలో సోమవారం టిటిడి ఉద్యోగులకు "విధి నిర్వహణలో"ఒత్తిడిని అధిగమించడం ఎలా అనే అంశంపై డాక్టర్ పట్టాభిరామ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ మన ఆలోచనలను, పని విధానాన్ని మార్చుకోవడం, ఇతరులతో గౌరవప్రదంగా మాట్లాడటం, గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకోవడం, ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం తదితర అంశాలు మన ఆధీనంలోనే ఉంటాయన్నారు. వీటిని చక్కగా ప్రణాళిక రూపొందించుకోవడం ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చని వివరించారు. ఉద్యోగులకు నైతిక ప్రవర్తన చాలా ముఖ్యమన్నారు. కొత్త విషయాలను నేర్చుకోవాలని, నిరంతరం వాటిని మెరుగుపరచుకుంటూ ఉండాలని సూచించారు. కుటుంబానికి మార్గదర్శకంగా ఉండాలన్నారు. ఇతరులతో పోల్చుకుని తక్కువ అంచనా వేసుకోరాదని సూచించారు. శ్వేత సంచాలకుడు భూమన్, ఎస్వీబిసి చైర్మన్ సాయికృష్ణయాచేంద్ర, ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, కేటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రథసప్తమికి సర్వాంగసుందరంగా తిరుమల



**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** సూర్య జయంతి(రథసప్తమి)పర్వదినం పురస్కరించుకుని కలియుగవైకుంఠం తిరుమల ముస్తాబవుతోంది. 16వతేదీ శుక్రవారం ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు కటాక్షించనున్నారు. ఈ సందర్భంగా వాహనసేవలకు విచ్చేసే అశేష భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడంతో బాటు ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు నిర్మాణం, జర్మన్‌షెడ్లు ఏర్పాట్లు, రంగరంగుల రంగవల్లులు తీర్చిదిద్దడం వంటి పనులు పూర్తికావస్తున్నాయి. నిరంతరయంగా భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు అల్పాహారం, అన్నప్రసాదాలు, టీ,కాఫీ, మజ్జిగ, తాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్దం చేశారు. భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో భద్రత పరంగా కూడా చర్యలు తీసుకుంటున్నారు.

# వేధింపులు తాళలేక.. తల్లి, కొడుకు ఆత్మహత్యాయత్నం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** యానం నియోజకవర్గం యానంలో అప్పులు బాధలు తాళలేక తల్లి, కొడుకులు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఘటన యానంలో సంచలనం సృష్టించింది. ఆ వివరాల్లోకి వెళితే.. యానాంలోని కొత్తపేట అగ్రహారంకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన తల్లి దేగల సునీత, కుమారులు దేగల శ్రీరాజ్, దేగల శ్రీతేజ్ వారి స్వగృహంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టారు. విషమస్థితిలో పడి ఉన్న వీరిని స్థానికులు గమనించి హుటాహుటీన యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా వారికి వైద్యులు చికిత్స ను అందిస్తున్నారు. ఈ సందర్భంగా పెద్ద కుమారుడు దేగల శ్రీరాజ్ మాట్లాడుతూ తమ తండ్రి దేగల శ్రీనివాసరావుకు కొత్తపేట అగ్రహారంకు చెందిన మల్లాడి పోసిరావు అనే వ్యక్తి వద్ద రూ.15 వేలు తీసుకున్నారని అదేవిధంగా దానికి అతనికి వడ్డీ కలిపి రూ.25వేలు కట్టారని మిగిలిన రూ.5వేలు త్వరలో చెల్లిస్తానని చెప్పాడన్నారు. ఇదికాకుండా కోర్టు నుంచి రూ.5వేలు కాదు రూర.30వేలు కట్టాలంటూ లాయరు నోటీసు ఇచ్చాడన్నారు. మళ్లీ రూ.లక్షా 50వేలు కట్టాలని మరో నోటీసు పంపారన్నారు. తమ బ్యాంకు అకౌంట్ సైతం బ్లాక్ చేయించాడన్నారు. ఈ విధంగా పోసిరావు వేధింపులు తాళలేక తండ్రి ఆసుపత్రిపాలై అనారోగ్యంతో మృతి చెందాడన్నారు. చేపల వేటే ఆధారంగా చేసుకుని జీవిస్తున్న తమ సమస్య గూర్చి పెద్దల వద్దకు వెళ్లినప్పటికీ పరిష్కరించలేదన్నారు. ఆయన చనిపోయిన తర్వాత సైతం ఆ అప్పు అంతా తమనే కట్టాలని అంటూ తమ తల్లిని తమను వేధిస్తున్నాడని బోరున విలపిస్తూ చెప్పాడు. దీంతో తాము ముగ్గురుం పురుగుల మందు తాగామన్నారు. శ్రీరాజ్ ఐటిఐ చదువుతుండగా శ్రీతేజ్ 9వ తరగతి చదువుతున్నాడు. పోసిరావును అరెస్టు చేయాలని బాధిత కుటుంబాలు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. తక్కువ మొత్తంలో అప్పు ఇచ్చి ఎక్కువ మొత్తం ఇచ్చానంటూ మల్లాడి పోసిరావు తమను మోసం చేశాడని పలువురు బాధితులు ఆసుపత్రి వద్ద తమ గోడును వెళ్లబోసుకున్నారు. మోహనస్వామి, సత్యనారాయణ తదితరులు తాము మోసపోయిన విధానాన్ని తెలిపారు. ఎన్ఆర్కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లాడి శామ్యూల్, డిఎంకె నేత అరదాడి పోసియ్య, పాలెపు సూరిబాబు, తదితరులు చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

గుర్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మండలంలోని తెట్టంగి గ్రామంలో సోమవారం జరిగిన ఉచిత నేత్ర వైద్యశిబి రానికి విశేష స్పందన లబించింది. కోటగండ్రేడు వీన్సర్స్ సొసైటీ ఆధ్వర్యంలో విజన్ స్ప్రింగ్ పౌండేషన్ సౌజన్యంతో ఉచితనేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు ప్రారంభించారు.సుమారు వంద మంది కంటి రోగులు పరీక్షలు చేయించుకున్నారు.అవసరమైన రోగులకు వెంటనే కళ్లద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. కొంతమంది రోగులను ఆపరేషన్ నిమిత్తం విజయనగరం మహారాజా ఆసుపత్రికి రిఫర్ చేశారు.ఈ మేరకు పాల్గొన్న సిబ్బందిని అబినందించారు.ఈ కార్యక్రమంలో వీనర్స్ సొసైటీ మాజీ సెక్రటరీ తూట నాగరాజు ఐటిడిపి అధ్యక్షుడు నాగులపల్లి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా జిల్లా యూత్ జనరల్ సెక్రటరీగా గొర్లె ప్రవీణ్



సాలూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

సాలూరు పట్టణానికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు గొర్లె జగన్ తనయుడు గొర్లె ప్రవీణ్కుమార్ను వైఎస్సార్ పార్టీ జిల్లా యూత్ జనరల్ సెక్రటరీగా నియమిస్తూ పార్టీ అదిష్ఠానం ప్రకటించిందని పట్టణ అధ్యఒఉడు వంగపండు అప్పలనాయుడు స్థానిక విఏలకర్లకు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు గొర్లె ప్రవీణ్కు దుశ్శాలతో సత్కరించి పూల బోకేలు ఇచ్చి అభినందనలు తెలియజేసి ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీ తన నమ్మకంతో జిల్లా జనరల్ సెక్రటరీగా నిమించడం చాలా ఆనందంగా ఉందని పార్టీకి తనవంతు సేవలు అందించి రాబోయే ఎన్నికల్లో వైకాపా ఘన విజయం విజయం సాధిఒచేందుకు కృషి చేస్తానన్నారు.అంఎతకాకుండా డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొరకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.వైకాపా యూత్ లీడర్ పువ్వల శ్రీను, ఈశ్వరరావు, కౌన్సిలర్లు గొల్లపల్లి ప్రసాద్, మధు కర్రి అప్పలస్వామి, బాల యశోదకృష్ణ, సత్యప్రసాద్, చిన్నా, ఎం.ఎస్.ఎస్పాల్గొన్నారు.

## ఖాదర్వలీ బాబా 65వ సూఫీ సుగంద్ హోత్సవాలు

విజయనగరర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ప్రముఖ ప్రసిద్ది సూఫీ పుణ్యక్షేత్రం, నిత్యాన్నదాన క్షేత్రం అయినటువంటి విజ యనగరంలో ఉన్న బాబామెట్ట హాజరత్ ఖాదర్వలీ బాబా 65వ సూఫీ సుగంధ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు సంస్థ ఎం.డి ఖలీల్ ఉల్లా షరీఫ్ అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా విజయనగరం జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తె, చిన్నశ్రీను సోల్జర్స్ సంస్థ అధ్యక్షురాలు మజ్జి సిరిసహస్రను ఇరువురిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను ఖలీల్ ఉల్లా షరీఫ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలను వారికి తెలియజేస్తూ ప్రతీ సంవత్సరంలాగా ఈ సంవత్సరం కూడా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం బాబావారికి గ్రంధం, చదర్ సమర్పణ, పరం ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి తండ్రితో పాటు తనయురాలిని కూడా రమ్మని ఆహ్వానించామన్నారు. వీరివురు తప్పనిసరిగా హాజరవుతారని మాట ఇచ్చారని ఖలీల్లా షరీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సంస్థ సభ్యులు కూడా పాల్గొన్నారు.

## బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ



విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం విజయ నగరం పట్టణం 30వ డివిజన్ దర్మ పురిలోని నియోజకవర్గ ఇన్చార్జి పూసపాటి అదితి గజపతిరాజు ఇంటింట ప్రచారాలు నిర్వహించారు.నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు.రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం ఏర్పాడాలని అందుకు ప్రజలందరూ సహకరించాలనిక కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని పాదయాత్రలో హామీలు ఇచ్చి మడమ తిప్పిన జగన్ చెప్పి లక్షలాది పింఛన్లను తొలగించి వారికి అన్యాయం చేశారని వీటితో పాటు నిత్యావసర సరుకుల ధరలు,విద్యుత్ చార్జీలు, పెట్రలో,గ్యాస్ వంటి చార్జీలు చివరకు చెత్తపైకి పన్నువేసి పేదవారి నడ్డివిరిచిన ప్రభుత్వమన్నారు. ఎల్లప్పుడూ బడుగు,బలహీనవర్గాల వారు గెలిపించి ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింహాచలం కొండపై ఉన్న గిరిజనులకు న్యాయం చేయాలి

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా చిన్నగదిలి మండలం సింహాచలం కొండపై నివసిస్తున్న గిరిజనులు, ప్రజాసంఘ నాయకులు ఎస్.టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావును సోమవారం విజయనగరంలో గల ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి వారి జీవన స్థితిగతులపై వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు తమకు ఆ ప్రాంతంలో జరుగుతున్న కష్ట సుఖాలను ఎస్.సి, ఎస్.టి చైర్మన్ డి.వి.జి శంకరరావుకు తెలియజేశారు.సింహాచలం దేవస్థానం అధికారులు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఎలాంటి పథకాలను అందేయడంలేదన్నారు.తాము నివాసం ఉంటున్న ప్రాంతంలో విద్యుత్ బిల్లులను ఇవ్వకుండా చేస్తున్నారని విన్నవించారు.తాము ఎన్నోఏళ్ళుగా ఇక్కడే నివాసం ఉంటున్నప్పటికీ తమ ఇళ్ల పాడైపోయిన సందర్భంగా మరమ్మతులు చేపట్టేందుకు అనుమతించడం లేదని ఎస్.సి, ఎస్టి చైర్మన్ ముందు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డివిజి శంకరరావు మాట్లాడుతూ ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి గిరిజనుల కుటుంబాలకు ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## రూ.70 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి నీ అందజేసిన ఎమ్మెల్యే జోగారావు



బలిజిపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండలంలో సోమవారం వెంగపురం గ్రామానికి చెందిన మరడాన యళ్లం నాయుడు, రేష్మ దంపతుల కుమారుడుకి ఇటీవల అనారోగ్య కారణంగా వైద్యం చేయించి ఆర్ధికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ఆసరాగా నిలిచేందుకు స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫార్సు చేయగా ఇటీవల వారి కుటుంబానికి మంజూరైన రూ.70 వేలు విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నేడు క్యాంప్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. కష్టంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన, సీఎం వై.ఎస్.జగన్ గర్తుపెట్టుకుని అండగా నిలవాలని ఎమ్మెల్యే పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిన్ను గ్రామం ఎంపిటిసి సభ్యుడు గులిపిల్లి మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా సభను విజయంతం చేసినందుకు కృతజ్ఞతలు

దత్తిరాజేరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



వైఎస్సార్ ఆసరా నాలుగో విడత పంపిణీ కార్యక్రమ సభను విజయోత్సవ సభగా గుర్తింపు ఉండేలా విజయవంతం చేసిన అధికారులుక ప్రజాప్రతినిధులకు వెలుగు సిబ్బందకి ఎంపిపి కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దత్తిరాజేరు మండలంలో ఆసరా సభకు ఎక్కువ మంది మహిళలను తీసుకొచ్చి వారికి దగ్గరుండి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసినందుకు సచివాలయ సిబ్బందికి ఫీల్డ్ అసిస్టెంట్లకు వాలంటీర్లకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ సీఎం జగన్మోహన్రెడ్డి మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం రుణ మాఫీ చేశారని ఏ ప్రభుత్వం చేయని విధంగా మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేసిన సీఎంను మరచి పోకూడదని సంకల్పంతో పెద్ద ఎత్తున మహిళల సభకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రైతు రాజేశ్వరి, జిల్లా బీసీ సెల్ అధ్యఒఉడు మంత్రి అప్పలనాయుడు, మండల సచివాలయం కన్వీనర్ మహదేవ ఫణీంద్ర పార్టీ కన్వీనర్ రాపాక కృష్ణార్జున, మండల యూత్ అధ్యక్షుడు దత్తి చిరంజీవి, సర్పంచ్ వంపండు లక్ష్మునాయుడు,ఎంపిటిసి కృష్ణ,పెదకాద సచివాలయ కన్వీనర్ సామిరెడ్డి ఈశ్వరరావు, మహేష్ నరసింగరావు పాల్గొన్నారు.

## సమావేశానికి హాజరు కాని అధికారులకు నోటీసులు



కురుపాం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండల సర్వసభ్యసమావేశానికి మండల స్థాయి అధికారులు వస్తేనే సమావేశంలో ఉండాలని ద్వితీయ శ్రేణి సిబ్బంది వస్తే వెళ్ళి పోవాలని సమావేశానికి రాని అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపిపి శెట్టి పద్మావతి ఎంపిడివోకి సూచించారు.సోమవారం వైఎస్సార్ క్రాంతి పథక కార్యాలయం వద్ద ఎంపిడివో ఎస్.అప్పారావు ఆధ్వర్యంలో ఎంపిపి శెట్టి పద్మావతి అధ్యక్షతన సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైద్యశాఖకు పిలువగా మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దైద్య అధికారికి బదులుగా వైద్య అధికారి రాకుండా ఎంపిఈహెచ్ఓ పంపించడంతో ఎంపిపి కలుగజేసుకుని మీ దగ్గర ఏ సమాచారం ఉంటాదని జనరల్ బడీ సమావేశానికి వచ్చారని పిహెచ్సి పరిధిలో పూర్తి సమాచారం నీ దగ్గర ఎలా ఉంటాదని నువ్వు ఏం మాట్లాడకుకుంటా వెళ్ళిపోమని అన్నారు. వ్యవసాయశాఖ ఏవో నాగేశ్వరరావు మాట్లాడేటప్పుడు ఎంపిపి కలుజేసుకుని వ్యవసాయశాఖకు సంబందించి కనీస సమాచారంక ఊడా ప్రజాప్రతినిధులకు మండలస్థాయిలో గాని గ్రామస్థాయిలోగాని సమాచారం ఇవ్వడం లేదని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామస్థాయిలో రైతులకు అన్ని రకాల సేవలు అందించాలని ఆర్.బి.కె పెట్టిందని కానీ దానికి విరుద్దంగా వ్యవసాయశాఖ పని చేయడం సమంజసం కాదని పని మార్చుకోనీ ప్రజ్వారతినిధులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. వ్యవసాయ యాంరతీకరణ సేవా పథకం కింద ఆరు నెలలుగా డబ్బులు కట్టాం కానీ ఇంతవరకు పరికరాలు రాలేదని పరికాలైన ఇవ్వాలి లేదా డబ్బులు అయినా ఇవ్వాలని గుజ్జువాయి సర్పంచ్ హెచ్.నాగేశ్వరరావు అడగ్గా పై అధికారులతో మాట్లాడి పూర్తి సమాచారం ఇస్తానని అన్నారు. మండల విద్యాశాఖాధికారి ఎస్.సత్యనారాయణకి కురుపాం ఎంపిటిసి వి.బంగారునాయుడు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల భవనం నిర్మించి చాలా రోజులు గడుస్తున్న ఇంతవరకు బిల్లు కాలేదని అధికారులకు తెలియజేసి త్వరగా బిల్లు అయ్యేటట్లు చూడాలని కోరారు. మిగతా శాఖలు వారి శాఖకు చేసినవి రానునన రోజుల్లో చేస్తున్న కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులకు సమాచారం అందించారు. మహిళా ప్రజాప్రతినిధులకు బదులుగా వారి భర్తలు అధికారులకు ప్రశ్నించిన అధికారులు మండల ప్రజాప్రతినిధులు చూసి చూడనుల వ్యవహరించడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యరకమానికి ఉపాధి హామీ, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, పశువైద్యశాఖ, ఆర్డబ్ల్యుఎస్, వైఎస్సార్క్రాంతి పథకం ఐసిడిఎస్ హౌసింగ్ పంచాయతీరాజ్ మండల అధికారులు తప్ప మిగతా శాఖాధికారులు ఎవరూ సమావేశానికి హాజరు కాలేదు.ఈ కార్యక్రమంలోజడ్పీటీసీ జి.సుజాత,వైస్ఎంపిపిలు అన్నా జీరావు ,రంగరావు,మండల కోఅప్షన్ సభ్యుడు షేక్ జిలాని,మండలంలో గల ఎంపిటిసిలు సర్పంచ్లు పాల్గొన్నారు.

## శంఖారావం సభను విజయవంతం చేయండి

పార్వతీపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



శంకరావం సభను విజయవంతం చేసేందు తెలుగుదేశ కుటుంబ సభ్యులతో పాటు ప్రతి కార్యకర్త తరలిరావాలని నియోజకవర్గ ఇన్చార్జి బోనెల విజయ్చంద్ర, మాజీ ఎమ్మెల్సీ ద్వాం పురెడ్డి జగదీష్ పిలుపునిచ్చారు. ఈ నెల 13వ తేదీన లోకేష్ పర్యటన నియోజకవర్గంలో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13వ తేదీ రాత్రి నియోజకవర్గంలో బస చేసి 14వ తేదీన కార్యకర్తలు నాయకులతో లోకేష్బాబు ముఖాముఖి నిర్వహిస్తారని ఈ కార్యక్ర మానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు చురు కుగా జరుగుతుండగా పోలీస్శాఖ నుంచి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుస్తు అనుమతులు కోరారు.అలాగే ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుంగా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని పోలీస్శాఖకు కోరారు.

## టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



గరివిడి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండలంలోని కాపుశంభాం ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యా ర్థులకు యుటిఎఫ్ రూపొందించిన స్టడీ మోటీరియల్ని సోమవారం గ్రామానికి చెందిన పిన్నింటి శ్రీనివాసరావు,పద్మ దంపతులు పంపిణీ చేశారు.స్టడీ మెటీ రియల్ని వినియోగించుకుని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని పిన్నింటి దంపతులు కోరారు.కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు డి.రాము,ఉపాధ్యాయులుచల్ల సింహాచలం,పి.ప్రకాష్ తదితరులుపాల్గొన్నారు.

## తోంద్రంగి మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన కిమిడి

గరివిడి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మండలంలోని తోంద్రంగి మాజీ సర్పంచ్ మిత్తిరెడ్డి తవిటినాయుడు కుటుంబాన్ని సోమవారం చీపురుపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి కిమిడి నాగార్జున పరామర్శించారు.మిత్తిరెడ్డి తవిటినాయుడు ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా నాగార్జున సోమవారం తోంద్రంగి మృతుని ఇంటికి చేరుకుని కుటుంబీకులను ఓదార్చారు.తవిటినాయుడు మృతి చెందడం బాధాకరమని నాగార్జున అన్నారు. విటినాయుడు కుటుంబీలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈయన వెంట మాజీ వైస్ ఎంపిపి బలంగ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు



కురుపాం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మండలంలో సచివా లయం పరిధిలో గల గ్రామాల్లో కంటి వెలుగు వైద్య శిబిరంలో నేత్ర పరీక్షలు నిర్వహించిన వారిలో కేటారాక్ట్, టేరిజియం లోపం ఉన్న వారిని గుర్తించిన వారికి ఉచితంగా శస్త్ర చికత్సలు కోసం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం నుంచి ఎన్ఆర్ఐ కంటి ఆసుపత్రి తగరపు వలస సోమవారం తరలించినట్లు జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్యాధికారి జీరు నగేష్రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరందరికీ కంటి చికిత్సలు చేసి ఉచిత రవాణా,వసతి,భోజనం,కళ్ల జోల్లు,మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.ఈ కార్యకమంలో కటి వైద్య సహాయకులు మాలిక, రోజా,ఆశాకార్యకర్తలు,పాల్గొన్నారు.

## హాతవిధీ! ఏమిటీ విచిత్రం

మెంటాడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మండలంలోని జయతి రెవెన్యూ భూమి అక్రమణకు చెందిన రహదారిపై టేకు మొక్కలు, వరిపొ లానికిసిద్ద మవుతున్నారు.ఈ రహదారి లక్ష్మీపురంనుంచి పుల్లేటి వలసకు,పొలాలకు దారి వెళ్ళాల్సిన రహదారిని కొంతమంది భూ అక్రమణదారులు రోడ్డున అక్రమించుకుని టేకు మొక్కలు వరి పొలానికి సిద్దమవుతునాన్నరు.ఈ రహదారి సుమారు 40 సంవత్సరాలు నుంచి లక్ష్మీపురం నుంచి పుల్లేటి వలసకు ట్రాక్టర్లు మనుషులు ఎడ్ల బండ్లు తదితర వాహనాలు వెళుతూనే ఉన్నాయి.ఓ ఆక్రమణ దారుడు వచ్చి రహదారిని కబ్జా చేసి టేకు మొక్కలను మరోపక్క వరి పొలాలకు సిద్దమవుతంటే చుట్టు పక్కల భూమున్న రైతులు ఆందోళన చెందుతున్నారు.బి.ఫారం భూములు కూడా వారి సాధ్వఈనం చేఉకున్నారని రైతులతో విడిచి పెట్టకుండా తన ఇష్టానుసారంగా భూ ఆక్రమణ చేస్తూ హల్చల్ చేస్తునానరని రైతులు అంటున్నారు. రెవెన్యూ సిబ్బంది కలుగుజేసుకుని కొంత వరకు ఉన్న రహదారిని పరిశీలన చేసి మిగతాది కూడా రహదారి ఏర్పాటు చేస్తారని కోరుకుంటున్నారు.

## డయోబిటిక్ వైద్య శిబిరం విజయవంతం

గజపతినగరం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త




ప్రముఖ వైద్యుడు స్వర్గీయ డాక్టర్ బి.ఎస్.ఆర్ మూర్తి జయంతి సందర్భంగా స్థానిక శ్రీనివాస నర్సింగ్హోంలో నిర్వ హించిన ఉచిత మెగా డయోబెటిక్ క్యాంప్ విజయ వంతమైంది.ఈ శిబింన్ని లయన్స్ పూర్వ గవర్నర్ పి.టి కుమార్ ప్రారంభించారు. 130 మంది ఈ శిబిరంలో పాల్గొనగా, వారికి సుగర్ పరీక్షలు చేపట్టారు. వీరిలో 65 మందికి సుగరు ఉన్నట్లు నిర్ధారణ అయింది. సుగర్ వ్యాధిగ్రస్తులకు ఈ సందర్భంగా వైద్యులు పలు సూచనలు చేశారు. ఆహార నియమాలు పాటిస్తూ శారీరక వ్యాయామం, యోగ చేయాలని వైద్య నిపుణులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లాన ఆసుపత్రి హాస్పటల్స్ అదినేత బెల్లాన లక్ష్మి నరేంద్ర, లయన్స్ మాజీ అధ్యక్షుడు గేలె జగదీశ్వరరావు, లయన్ పి.టి కుమార్, లయన్స్ బంగాౄరాజు తదితరులు ఆపల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## సిఐటియు నేత రమణ ఉచ్చులో పడవద్దు

### ఉద్యోగులకు మిమ్స్ యాజమాన్యం సూచన

నెల్లిమర్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మిమ్స్ వైద్య కళాశాల ఉద్యోగులు సిఐటియు నాయకుడు టి.వి.రమణ ఉచ్చులో పడవద్దని మిమ్స్ యాజమాన్యం పిలుపునిచ్చింది.ఈ మేరకు యాజమాన్యం సోమవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఉద్యోగుల సంక్షేమ కోసం అహర్నిశలు యాజమాన్యం బాధ్యతాయుతంగా కృషి చేస్తుంటే సిఐటియు నాయకుడు టి.వి రమణ తన స్వలాభాపేక్షతో ఉద్యోగులకు మోసపూరిత వాగ్దానాలతో తప్పు త్రోవ పట్టించి సమ్మె చేయించడం అతనికి అలవాటుగా మారిందని యాజమాన్యం ఆ ప్రకటనలో ఆరోపించింది. గతంలో కరోనా సమయంలో కూడా జిల్లా కలెక్టర్ ఆదేశాలను ధిక్కరించి టి.వి రమణ మిమ్స్ ఉద్యోగులతో సమ్మె చేయించారని,ఫలితంగా కొంత మంది ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోవాల్సి వచ్చిందని యాజమాన్యం గుర్తు చేసింది.వారు ఉద్యోగాలు కోల్పోవడానికి టివి రమణే కారణమని గతంలో ఉద్యోగులే బాధపడిన సంఘటనలు ఉన్నాయని యాజమాన్యం గుర్తు చేసింది. మళ్లీ తాజాగా అదే తరహాలో రమణ మళ్లీ ఉద్యోగులను తప్పు త్రోవ పట్టించి ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి చట్టవ్యతిరేకంగా సమ్మె చేయిస్తూ పబ్బం గడుపుకుంటున్నారని యాజమాన్యం విమర్శించింది. ఉద్యోగులకు 2020 నుంచి ఇప్పటి వరకు చట్టప్రకారం డి.ఎలను చెల్లిస్తూ అన్ని సదుపాయాలను కల్పిస్తు వారి సంక్షేమమే పరమావధిగా ముందుకు వెళ్తున్నదని యాజమాన్యం ఆ ప్రకటనలోస్పష్టం చేసింది. గత మూడేళ్ల కాలంగా ప్రశాంతంగా నడుస్తున్న మిమ్స్లో మళ్లీ అరంగేట్రం చేసేందుకు టి.వి రమణ అలజడులు రేకెత్తిస్తున్న విషయాన్ని ఉద్యోగులు, నాయకులు,ప్రజలు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. తాము వేసే ప్రశ్నలకు సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు గాని, టి.వి రమణ గాని సమాధానం చెప్పగలరా అని యాజమాన్యం సవాల్ చేసింది. తాజాగా ఆరోపిస్తున్న విధంగా 2020 నుంచి ఉద్యోగులకు డి.ఎ చెల్లించడం లేదని రుజువు చేయగలరా అని ప్రశ్నించింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఉద్యోగులతో టివి రమణ సమ్మె చేయించడం వెనుక ఆంతర్యం ఏమిటని యాజమాన్యం ప్రశ్నించింది.కీలక కరోనా సమయంలో విధులకు గైర్హాజరై ఉద్యోగాలను పోగొట్టుకోవడానికి రమణ కారణం కాదని చెప్పగలరా అని యాజమాన్యం ప్రశ్నించింది. ఉద్యోగులకు వేతనాలు ప్రతి నెలా 5వ తేదీ లోపే చెల్లిస్తున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించింది.మిమ్స్లో యూనియన్లు,ఉద్యోగులు యాజమాన్యంతో 2021 సెప్టెంబర్ 7న యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించింది.టివి రమణ దుందుడుకు చర్యల కారణంగా జిల్లాలో పలు పరిశ్రమలు మూత పడి వేలాది కార్మికులు,వారి కుటుంబీకులు రోడ్డున పడ్డ విషయం ఉద్యోగులు తెలుసుకోలేరా అని ప్రశ్నించారు. ఉద్యోగులతో రమణ బలవంతంగా, చట్ట వ్యతిరేక సమ్మె చేపడుతతూ అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్యశ్రీ సేవలు, ఒపి సేవావలకు అవరోధం కల్పిస్తున్న రమణ కుటిల ఎత్తుగడలను ఉద్యోగులు తెలుసుకుని అప్రమత్తం కావాలని యాజమాన్యం సూచించింది. సమ్మెలో ఉన్న ఉద్యోగులు టివి రమణ కబంధ హస్తాల నంచి బయట పడి ఆయన చేపడుతున్న చట్ట వ్యతిరేక చర్యలను అడ్డుకోవాలని,విధులకు తక్షణమే హాజరై ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వర్తించుకోవాలని యాజమాన్యం ఆ ప్రకటనలో కోరింది.

## రక్తహీనతను నివారించే దిశగా చర్యలు

గరుగుబిల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

రక్తహీనతను నివారించే దిశగా చర్యలు చేపట్టాలని డిఎంఅ డాక్టర్ జగన్మోహనరావు అన్నారు. ఉద్దవోలు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ పొగ్రాంను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వైద్య సేవలు వినియోగించుకుంటున్న వారి వివరాలు రికార్డులో పరిశీలించి వారి ఆరోగ్య సమస్యలు అందజేసిన చికిత్సను తెలుసుకున్నారు. రోగులకు తెలిప ఆరోగ్య సమస్యలను రికార్డుల్లో స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కొత్తగా గుర్తించిన దీర్ఘకాలిక రోగులను పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజారోగ్య దృష్ట్యా ఎక్కువగా రక్తహీనతపై దృష్టి సారించాలని గరి ్భణీలకు, బాలింతలకు చిన్నారులకు కిశోర్ బాలికల్లో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా గుర్తించిన వారికి నిర్ధేవించిన చికిత్స అందజేస్తూ రక్తశాతం వృద్ధి చెందే వరకు పర్యవేక్షణ ఏయాలని డాక్టర జగన్మోహనరావు స్పష్టం చేశారు. 104 వాహనంలో మందులు, వైద్య పరికరాలు తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో మంచానికి పరిమితమైన వృద్దురాలి గృహ సందర్శన చేసి ఆరోగ్య పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారిడాక్టర కె.కె సాగర్వర్మ, హెల్త్ సూపర్వైజర్ ఉదయ్కుమార్, వైద్య సిబ్బంది మౌనిక, తదితరులు ఉన్నారు.

## ఘనంగా రామ మందిరం ప్రథమ వార్షికోత్సవం



గరుగుబిల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మంల కేంద్రంలో రామమందిరం ప్రథమవార్షికోత్సవంను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ మందిరం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహించారు.కల్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. అదేవిధంగా శ్రీ సీతారాముల కల్యాణం గ్రామ పురోహితులు, సరిపల్లి రవిశ్రాస్తి ఆధ్వర్యంలో జరగింది. రామమందిరం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బారీ అన్న సమారాధాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించారు.

## రాష్ట్ర ప్రభుత్వ పింఛన్దారుల సంఘం

పార్వతీపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వ పింఛన్దారుల సంఘం ప్రతి నెల జరుపుకునే సంఘ సమావేశానికి పార్వతీపురం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ సొండి సంజీవి మాస్టార్ రిటైర్డ్ ఉద్యోగ స్తుండగా,సంఘ నాయకులు ఆహ్వానం మేరకు హాజం య్యారు .విశ్రాంత మేధావుల సమావేశంలో పాల్గొన్న మా స్టార్ బిజెపి సిన్సియారిటీని,భారత ప్రదాని మోడీ చిత్తుశుద్ధిని, పరిపాలన దక్షతను,బాల రామప్రాణప్రతిష్ట కార్యక్రమం,ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రగామీగా ఉంచడానికి యోగి నరేంద్ర మోడీ చేస్తున్న కృషిని సంజీవి మాస్టర్ ఈ మేధావుల సంఘంలో మాట్లాడుతూ సందర్భంగా ప్రదాని నరేంద్ర మోడీ నిలువెత్తు చిత్రట క్యాలెండర్ను విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులకు బహూకరించారు.

## టీడీపీ శంఖరావం సభను బారీగా విజయవంతం చేయండ



లక్కవరపుకోట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ఎస్.కోట నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ కార్యాలయం ఎల.కోట మండల కేంద్రంలో ఉన్న ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి కోళ్ళ లలితకుమారి, రాష్ట్ర వేపాడ మండల ప్రదాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి,ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ సారథ్యంలో తెలు గుదేశంపార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ ఫిబ్రవరి 17 శనివారం సోంపురం జంన్ లేఅవుట్లో జరగబోయే శంఖరావం సభకు విచ్చేస్తున్నారని ఈ సభను విజయవంతం చేయాని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. సోమవారం ఎల్.కోట పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకులతో లలితకుమారి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీకి ఎస్.కోట నియోజవర్గం కంచుకోటగా ప్రసిద్ధి చెందినది కాబట్టి నియోజకవర్గలో ఉన్న ఐదు మండలాల్లో రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు అందరూ కష్టపడి టీడీపీ పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వేపాడ మండల ప్రదాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ, విశాఖ టీడీపీ పార్లమెంటు వెలమ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జునరావు, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారి ఆలయ పూజల్లో పాల్గొన్న బంగారాజు దంపతులు

భోగాపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మండలంలోని పోలిపల్లి గ్రామంలోని పైడితల్లి అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమాల్లో టిడిపి నియోజక వర్గ ఇన్చార్జ్, మాజీ ఎంపీపీ కర్రోతు బంగారాజు, మంగమ్మ దంపతులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అర్చకుల నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'బిహైండ్ వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమర్స్ 2023' అవార్డులు



ప్రతిష్టాత్మక 'బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమర్స్' ఈవెంట్ అనేక మంది ప్రముఖ స్టార్స్ సమక్షంలో చాలా గ్రాండ్‌గా జరిగింది. విమర్శకుల శ్రంసలు, కమర్షియల్ హిట్ అందుకున్న నాచురల్ స్టార్ నాని 'హాయ్‌నాన్న' చిత్రం 3 అవార్డులను గెలుచుకుంది.. హాయ్ నాన్నలో తన పాత్రకు ప్రశంసలు అందుకున్న నాని, ఇపుడు 'బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమ్ యాక్టర్ ఇన్ ఎ లీడ్ రోల్ 2023 అవార్డును అందుకున్నారు. మృణాల్‌ఠాకూర్, హాయ్ నాన్నలో తన అద్భుతమైన నటనకు గానూ 'బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమ్' ఉత్తమ నటి అవార్డును అందుకుంది.. తన అద్భుతమైన విజన్ హాయ్‌నాన్నను డైరెక్టు చేసిన దర్శకుడు శౌర్యవ్ 2023 'బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమ్ ఫిల్మ్ మేకర్' అవార్డును అందుకున్నారు. హాయ్ నాన్న చిత్రం థియేటర్లలో విడుదలైన తర్వాత యునానిమస్‌గా పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది.. ఓటిటి విడుదలైన తర్వాత ఈచిత్రం అద్భుతమైన స్పందనతో టాప్‌ట్రెండ్‌లో ఉంది.. మనసుని హత్తుకునే కంటెంట్, ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫామెన్స్, బ్రిలియంట్ టెక్నికాలిటీస్, హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందిన ఈచిత్రం అనేక ఇతర అవార్డును గెలుచుకోబోతోంది.. హాయ్ నాన్న చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించింది.




## 'గామి' కోసం వెయిట్ చేస్తున్నా: నాగ్‌అశ్విన్




మాస్కా దాస్ విశ్వక్‌సేన్ అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 'గామి'.. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈచిత్రం ఆసక్తికరమైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో అందరి ప్రశంసలు అందుకుంది.. క్రౌడ్‌ఫండ్‌తో తెరకెక్కిన ఈచిత్రం మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న విడుదలకు సిద్ధమవుతోంది.. రిలీజ్‌డేట్ పోస్టర్ కూడా ప్రేక్షకుల్లోచాలా క్యూరియాసిటీని క్రియేట్ చేసింది.. పోస్టర్లను ఇష్టపడిన స్టార్ డైరెక్టర్ నాగ్‌అశ్విన్, మానవ స్పర్శను అనుభవించలేని అరుదైన వ్యాధితో బాధపడుతున్న విశ్వక్‌సేన్‌ను అఘోరాగా చూపించాలనే ఆలోచనని అభినందిస్తూ ఈసినిమాను చూడాలని కోరికను వ్యక్తం చేశారు.. చాలా ఓపికగా చాలా ప్రేమతో ఎంతోకాలం శ్రమించి, సాధించారు.. సినిమా కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను..అని పేర్కొన్నారు.గామి మార్చి8న థియేటర్లలోఅని ఇన్‌స్టాగ్రామ్‌లో నాగ్‌అశ్విన్ పోస్ట్‌పెట్టారు.

## 'రజాకర్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

బాబీ సింహా, వేదిక, అనుస్యత్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్‌పాండే నటీనటులుగా సమర్‌వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మించినచిత్రం 'రజాకర్'.. ఈ చిత్రం నుంచి అల్‌రెడీ భారతి భారతి ఉయ్యాలోఅనే పాటను రిలీజ్ చేశారు. టీజర్‌ను కూడా విడుదలచేశారన్న విషయం తెలిసిందే. మార్చి 1న ఈ చిత్రాన్ని దక్షిణాది భాషలైన తెలుగు,తమిల, కన్నడ, మలయాళంతోపాటు మరాఠీ, హిందీ భాషల్లో సినిమాను విడుదలచేస్తు న్నారు. తాజాగా



ఈచిత్రానికి సంబం ధించి ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. దర్శ కేంద్రుడు కె.రాఘవేం ద్రరావు మాట్లా డుతూ, రజాకార్ లాంటి చిత్రాన్ని నిర్మించిన గూడూరు సత్యనారాయణరెడ్డి గారికి థాంక్స్ అన్నారు. చరిత్ర గురించి యువతకు చెప్పా లని ఈచిత్రాన్ని తీశారన్నారు.. ఎంతో మంది త్యాగాలు చేస్తే ఈరోజు మనం ప్రశాం తంగా ఉన్నామని తెలిపారు. చరిత్రను ఇలా దృశ్యరూపంలో చూపిస్తే మరింతగా అర్థం అవుతుందన్నారు. ట్రైలర్‌నుచూస్తే రోమాలు నిక్కబొడుచుకుంటున్నాయని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రాన్ని విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో కథా రచయిత భారవి, రాధా మనోహర్‌దాస్, దర్శకుడు యాటా సత్యనారాయణ, నిర్మాత గూడూరు నారాయణరెడ్డి, సుద్దాల అశోక్‌తేజ, అనసూయ, కెమెరామెన్ రమేష్ తదితరులు మాట్లాడారు.

## అందాల 'నిధి'

నిధి అగర్వాల్...అందానికి అందం,, వేడెక్కించే చూపుల హొయలు ఆమె సొంత మని అంటుంటారు.. గ్లామర్‌ప్రపంచంలో ఎలా ఫోకస్‌అవ్వాలో , టెక్నిక్ పట్టుకుని కెరీర్‌లో దూసుకుపోతోంది.. చిట్టి పొట్టి దుస్తుల్లో , బికినీ అందాల్లో స్కిన్‌షోతో యూత్ ఇట్టే ఆకట్టుకుం టోంది భామ.. అంతేకదు వేడిపుట్టించే ఫొటోషూట్లతో ఇన్‌స్టాను నింపే స్తోంది..అందుకోసం కొత్తతరహా ట్రీట్ ఇస్తోంది.. తాజాగా ఈ బ్యూటీ కిల్లర్‌న లుక్‌కు యూత్ ఫిదా అయ్యింది. గిరిజన బ్యూటీగా ముస్తాబై ఫొటోషూట్ చేసింది.. ముక్కుకు పుడక, చెవులకు బుట్టలు, చేతికి కడియాలు నెక్‌పై డిజైనర్ చెయిన్ ఇవన్నీ నిధిఅగార్వల్‌ను నిజంగా గిరిజన యువతిగా కన్పించేలా చేశాయి.. నుదుటిన నల్లటి బొట్టు, కళ్లకు కాటుక పెదాలకు రాసిన ఎరుపు రంగు లిప్‌స్టిక్ చూస్తుంటే అసలు 'నిధి' అందం కుర్రాళ్లను మత్తెక్కిం చటం ఖాయం ..అనే కామెంట్లు విన్పిస్తున్నాయి. కెరీర్ పరంగా చూస్తే అమ్మడు 'హరిహర వీరమల్లు' ఉంది.. అదేవిధంగా ప్రభాస్ సరసన 'రాజాసాబ్'లో అవకాశం అందుకుంది.

## యూత్ ఎంజాయ్ బాగా చేస్తారు.

**సందీప్ కిషన్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరుపేరు భైరవ కోన'.. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. కావ్యథాపర్, వర్షబొల్లమ్మ హీరోయిన్లుగా నటించారు.. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా లావిస్ స్కేల్‌లో నిర్మించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈచిత్రానికి సహనిర్మాత.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌ప్రేక్షకుల్లో హ్యూజ్ బజ్‌క్రియేట్ చేసింది.. ఈ చిత్రం ఫిబ్రవరి 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు విఐ ఆనంద్ మీడియాతో మాట్లాడారు.**

**ఊరు పేరు భైరవ కోన ప్రాజెక్టుఎలా మొదలైంది?**

టైగర్‌తర్వాత నేను సందీప్ కలిసి మరో సినిమా చేయాలని ఎప్పటినుంచో అనుకున్నాం.. డిస్కో రాజా తర్వాత ఈకథ రాసుకునే సమయం దొరికింది.దీంతోపాటు మరో కథ కూడ ఉంది.. ఈ రెండు ఐడియాలను సందీప్‌కి చెప్పినపుడు ఊరుపేరు భైరవకోన కథ బాగుందన్నాడు.. నాకు కూడ ఈ కథ చేస్తు కొత్తగా ఉంటుందని అన్పించింది. ఒక ట్రెండ్ సెట్ చేసేలా ఉంటుందని ఫిక్స్ చేశాం. సందీప్ ఇప్పటిదాకా సూపర్ నాచురల్ ఫాంటసీ జోనర్ చేయలేదు.ఆయనకు కూడ కొత్తగా ఉంటుంది.. నిజానికి హాస్య మూవీస్‌లో ప్రొడక్షన్ నెం1 ఊరుపేరు భైరవకోన ..మా మంచి కోరే వ్యక్తి అనిల్‌గారు. ఆయన ఈప్రాజెక్టులోకి వస్తే బాగుంటుందని కోరుకున్నాం.. అలా అనిల్ గారు జాయిన్ అవ్వటంతో జర్నీ స్టార్ట్ అయ్యింది.



**ఇందులో కర్మసిద్ధాంతం, గరుడ పురాణం నేపథ్యం ఎలా ఉండబోతోంది?**

కథ రాసిన తర్వాత డైలాగులు రైటింగ్ టైంలో కొన్ని టైటిల్స్ అనుకున్నాం.. అందులో ఊరుపేరు భైరవకో.. యాప్ట్ అన్పించి ఫిక్స్‌చేశాం. టైటిల్ మైథాలజీ టచ్ ఉంది.. ఈ కథలో కూడ కర్మ సిద్ధాంతం, గరుడపురాణం, శివదండం లాంటి నేపథ్యాలు ఉన్నాయి కాబట్టి ఈ టైటిల్‌సరిగ్గా సరిపోతుంది.. కర్మసిద్ధాంతం నియమంలోనేఈ కథ ఉంటుందఇ.. మనం చేసిన కర్మ వేరే విధంగా తిరిగివస్తుంది.. స్టోరీలైన్‌లోనే ఈ ఫిలాసఫీ ఉంటుంది.. లైఫ్, డెత్ గురించి నాకుచాలా ఆసక్తి.. చనిపోయిన తర్వాత ఆత్మ ప్రయాణం గరుడ పురాణంలో వివరంగా ఉంది.. ఈ జర్నీచాలా ఆసక్తిని కల్గించింది.

**మేకింగ్ సమయంలో ఏమైనా ఒత్తిడికి గురయ్యారా?**

ఒత్తిడిఅయితే ఉంది.. ఎంత గొప్ప కథ చెప్పినా, ఎంత పేరువచ్చినా ఫైనలనగా కమర్షియల్ సక్సెస్ కావాలి.. ఊరు పేరు భైరవకోన పెద్ద కమర్షియల్ సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉంది.. నా కెరీర్ లోనే బిగ్గర్‌ఓపెనింగ్ భైరవకోనకు రావటం చాలా ఆనందంగా ఉంది.

**ఈసినిమాలోఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారు?**

ఈసినిమాకు ప్రొడక్షన్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేవు.. ఎక్కడా రాజీపడకుండా చాలా గ్రాండ్‌గా రూపొందించాం.. అలాగే ఎక్కడా కూడా వృధా చేయకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం.. అనిల్,రాజేష్‌గార్లు కథను చాలా బలంగా నమ్మి కావాల్సిన ప్రతిదీ అందించారు. ఇది యూత్, ఫ్యామిలీతోపాటు అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా.

**ఫన్‌ఎంటర్‌టైన్‌మెంట్ ఎలా ఉంటుంది?**

ఇందులో వెన్నెల కిశోర్ ట్రాక్ భలే వర్కవుట్ అయ్యింది. డాక్టర్ నారప్ప అనే హిలేరియస్ క్యారెక్టర్ చేస్తున్నారు. అలాగే వైవా హర్ష పాత్రలో కూడా ఫన్ ఎలిమెంట్ భలేకుదిరింది..

**మీరు పరిశ్రమకు వచ్చి పదేళ్లు అవుతుంది.. ఈ ప్రయాణం ఎలా అన్పించింది?**

జర్నీ ఆనందంగా ఉంది.. అయితే ఇంకోమూడు ఫిల్మోగ్రఫీలో యాడ్ అయివుంటే బావుండేదని పిస్తుంటుంది.. నాచేతిలో లేని పలుకారణాల వలనే కొన్ని ప్రాజెక్టులు ఆలస్యమయ్యాయి..

**కొత్త ప్రాజెక్టుల గురించి?**

నిఖిల్‌తో ఓ సినిమా చర్చల్లోఉంది.. కథ రాస్తున్నాను. అలాగే ఓపెద్ద హీరోకి కథరాస్తున్నాను.. వాటి వివరాలు త్వరలోనే తెలియజేస్తాను.

## 'అక్కడ వారు ఇక్కడ ఉన్నారు'



త్రివిక్రమరావు కుందుర్తి నిర్మిస్తూ, దర్శకత్వం వహించిన చిత్రం 'అక్కడ వారు ఇక్కడ ఉన్నారు'. మూవీ పోస్టర్ లాంచ్‌ను సోమవారం ఘనంగా నిర్వహించారు.. టిఎఫ్‌సిసి చైర్మన్ ప్రతానిరామకృష్ణగౌడ్, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఉపాధ్యక్షుడు గురురాజ్. నిర్మాత, దర్శకుడు త్రివిక్రమరావు కుందుర్తి, నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. ప్రతాని మాట్లాడుతూ, టైటిల్ పోస్టర్ ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు. త్రివిక్రమరావుగారికి ఇది మొదటి సినిమా అయినా ఇంతమంది ఆర్టిస్టులతో పనిచేయించుకోవటం గొప్ప విషయం అన్నారు. దర్శకుడు త్రివిక్రమరావు మాట్లాడుతూ, ఈసినిమా సక్సెస్ అయి ప్రేక్షకుల ఆశీస్సులు ఎపుడూ మా టైంపైఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## తండ్రి, కొడుకుల మధ్య బంధం

మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రై.లి, అన్నపరెడ్డి స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న సరికొత్త చిత్రం లవ్ యువర్ ఫాదర్.. మనిషా ఆర్ట్స్ ఆండ్ మీడియా ప్రై.లి. గతంలో శుభలగ్నం, యమలీల, మాయలోడు, వినోదం లాంటి హిట్ సినిమాలు తీసింది.. ఇపుడు ఈసంస్థ శ్రీ హర్ష , కషిక కపూర్ హీరో హీరోయిన్లుగా పవన్‌కేతరాజు దర్శకత్వంలో కిశోర్ రాఠీ, మహేష్‌రాఠీ ప్రొడ్యూసర్లుగా నిర్మిస్తున్నారు.. ఈ మూవీ పూజాకార్యక్రమాలు మల్లారెడ్డి కాలేజీఓల చాలా ఘనం గా జరిగాయి.. కళాశాల మెంబర్ కామకూర శాలిని, సిఎంఆర్ గ్రూప్ చైర్మన్ గోపాలరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీశైలంరెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొనాననరు.. ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి కాలేజీ, హాస్పిటల్ చైర్మన్‌డాక్టర్ భద్రరెడ్డి, మల్లారెడ్డి హెల్త్‌సిటీ ఎండి సిహెచ్ ప్రీతిరెడ్డి, ఏ.రామస్వామి, హీరో శ్రీహర్ష రియా, దర్శకుడుపవన్ కేతరాజు, నిర్మాతలతోపాటు అన్నపురెడ్డి సామ్రాజ్యలక్ష్మి, ఎస్‌పి చరణ్, మణీంద్ర కుమార్, పలు వురు ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు. నిర్మాత మహేష్ రాఠీ మాట్లాడుతూ, 1983 నుంచి ఇప్పటి వరకు మా మనిషా యాక్షన్ మీడియా ప్రై.లి. సంస్థ విజయవంతంగా రన్‌అవుతూ ఉందన్నారు.. ఈ చిత్రం ఒక మంచి తండ్రి కొడుకుల మధ్యనున్న ఎమోషన్స్, బాండింగ్‌ను చూపించేలా ఉంటుం దన్నారు. 8 నెలలుగా స్క్రిప్టును డెవలప్‌చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో హీరో శ్రీహర్ష, రియా, ఏ రామస్వామిరెడ్డి, దర్శకుడు పవన్ కేతరాజు, డిఓపి మణీంద్రకుమార్ తదితరులు మాట్లాడారు.



## 'ఆపరేషన్ వాలెంటైన్'లో తాన్యశర్మగా రుహాని శర్మ

మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ మేడిన్ బాలీవుడ్ ప్రాజెక్టు 'ఆపరేషన్ వాలెంటైన్'.. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన ప్రమోషన్‌కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రంలో వరుణ్‌తేజ్ ఐఎఎఫ్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు.. మానుషి చిల్లర్ రాడార్‌అధికారిగా నటిస్తోంది.. టాలెంటెడ్ యాక్ట్రెస్ రుహాని శర్మ కూడ ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తోంది.. తాజాగా మేకర్స్ రుహాని శర్మను తాన్యశర్మగా పరిచయం చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఎయిర్‌ఫోర్స్ పైలెట్ యూనిఫాంలో డైనమిక్‌గా కన్పించింది . ఈచిత్రం దేశంలోని వైమానిక దళవీరుల అలుపెరుగని పోరాటాన్ని, దేశాన్ని రక్షించటంలో వారు ఎదుర్కొనే సవాళ్లను అద్భుతంగా చూపించబోతోంది.. శక్తిప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహిస్తున్నారు. సోనీ పిక్చర్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మిస్తున్నాయి. గాడ్ బ్లెసన ఎంటర్‌టైన్‌మెంట్ (వకీల్ ఖాన్), నంద కుమార్ అబ్బినేని సహ నిర్మాతలు. ఈచిత్రం మార్చి1న తెలుగు, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.




## సీరియస్ ఆపరేషన్‌ను కామెడీ చేసిన 'చారి 111'

చారి,..బ్రహ్మచారి. రుద్ర నేత సీక్రెట్ సర్వీస్ ఏంజెంట్ సైలెంట్‌గా హ్యాండిల్ చేయాల్సిన కేసును వయలెంట్‌గా హ్యాండిల్‌చేయటం అతని నైజం. అతడిని ఏజెంట్ 111 అని పిలుస్తారు. బాండ్. జేమ్స్‌బాండ్ టైపులో తనను తాను చారి బ్రహ్మచారి అనిపరిచయం చేసుకోవటం చారికి అలవాటు. ఒక సీరియస్ ఆపరేషన్‌నుకామెడీగా మార్చేస్తాడు అతడు..ఆ తర్వాత ఏమైందనేది సిల్వర్‌స్క్రీన్ మీద చూడాలి.. వెన్నెల కిశోర్ హీరోగా నటించిన ఈచిత్రం చారి 111. సంయుక్తా మూవీస్ విశ్వనాథన్ హీరోయిన్, టీజీ కీరినతకుమార్ దర్శకత్వం వహించారు. సుమంత్ హీరోగా మళ్లీ మొదలైంది. వంటి ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్ తీసిన తర్వాత ఆయన దర్శకత్వం వహించిన చిత్రమిది.. బర్కత్ స్టూడియోస్ పతాకంపై ఆదితి సోనీ నిర్మిస్తున్నారు.. మురళీ శర్మ ప్రధాన పాత్రధారి,, మార్చి 1న థియేటర్లలో విడుదల కానుంది.. సోమవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఎలాంటి కెమికల్, బయోలా జికల్ వెపన్స్ తయారుచేయకూడదని 1992లో ఇండియా పాకిస్థాన్ జాయింట్‌అగ్రిమెంట్ చేసుకు న్నారని మురళీ శర్మ చెప్పే డైలాగులతో ట్రైలర్ ప్రారంభమైంది.. సీరియస్‌గా కన్పిస్తూ నవ్వించే గూఢచారిగా వెన్నెల కిశోర్‌నవ్వించనున్నారు..



ఈ చారి 111 ట్రైలర్ చివరలో వయలెన్స్, వయ లెన్స్ ఐ లైక్‌ఇట్ ఐ డోంట్ అవాయిడ్ బట్ వయలెన్స్ డజెంట్ లైక్ మి.. అంందుకే అవాయిడ్ చేస్తున్నా ..అంటూ కేజీఎఫ్‌లో రాకీబాయ్ టైపులో వెన్నెల కిశోర్ చెప్పిన డైలాగ్ థియటర్లలో విజిల్స్ వేయించటం గ్యారెంటీ అని మేకర్స్ అంఉటనాననరు. సంయుక్తా మీనన్ చాలా అందంగా కన్పించింది.. ట్రైలర్ జస్ట్ శాంపిల్ మాత్రమే అని, సినిమాలో దీనికి మరింత వినోదం ఉంటుందని దర్శకుడు టీజీ కీర్తికుమార్ , నిర్మాత ఆదితి సోనీ తెలిపారు.. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుందని అన్నారు.

## అందుకే 'డ్రిల్' పేరు పెట్టాం...

**డ్రీమ్ టీమ్ బ్యానర్స్‌పై దర్శక,నిర్మాత, కథానాయకుడు హరనాథ్ పొలిచెర్ల చేసిన క్రైమ్ థ్రిల్లర్ మూవీ 'డ్రిల్'. కారుణ్య చౌదరి హీరోయిన్‌గా , భవ్య, నిషిగంధ ప్రధానపాత్రల్లో తనికెళ్లభరణి, రఘుబాబు,జెమినీ సురేష్, కోటేశ్వరరావు, సత్తన్న, విశ్వ జబర్దస్త్ ఫణి ప్రధాన తారాగణంగా చేసిన డ్రిల్‌మూవీ అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి 16న గ్రాండ్‌గా విడుదల కానుందఇ.. ఈసందర్భంగా హరనాథ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

చిన్నతనం నుంచి సినిమాలంటే ఇష్టం. ఆ ఇష్టంతోనే 8వ తరగతి నుంచే నాటకాలు వేయటం ప్రారం భించా... ఆ తర్వాత పలు పరిషత్ ప్రదర్శనలుకూడా ఇచ్చాను.. అమెరికాలో డాక్టర్‌గా బిజీగా ఉన్నపుడు ఒకరోజు అసలు మన లక్ష్యం ఏంటి? మనం వెళ్తున్న దారేమిటీ అని ఆలోచించా.. మళ్లీ నటనవైపు మళ్లాను.. కన్నడలో కూడ కొన్ని సినిమాల్లో చేశాను.. తెలుగులోకెప్టెన్ రాజా ప్రతాప్, టిక్‌టిక్, చంద్రహాస్, తదితర ఎనిమిది సినిమాలు తీశాను... హోప్‌సినిమాకు జాతీయ అవార్డు వచ్చింది.. అమెరికాలో డాక్టర్ వృత్తిలో ఎంతో బిజీగా ఉన్నా, ఎప్పటికపుడుసినిమా అప్‌డేట్స్ తెలుసుకుంటాను.. ఈసినిమా విషయానికొస్తే ఇదొక క్రైవమ్‌బేస్డ్ మూవీ.. ఇందులో లవ్ జిహాదీ అనేది కొంతభాగం మాత్రమే.నేను పోలీసు ఆఫీసర్ పాత్ర చేశాను.. నా వృత్తిలోభాగంగా చేధించే కేసుల్లో ఈ లవ్ జీహాదీ అనేది ఒక కేసు.. నా ప్రతిసినిమాలో కమర్షియల్ కంటెంట్‌తోపాటు మెసేజ్ ఉండేలా చూసుకుంటాను.. అయితే గొప్పగొప్ప మెసేజ్‌లు చెప్పేస్థాయి కాదు నాది... కానీ సమాజం పట్ల కళాకారుడిగా నాకు బాధ్యత ఉంటుంది. దాన్నిమాత్రం ప్రతి క్షణం గుర్తుపెట్టుకుంటాను. ఈసినిమా కోసం చాలా కష్టపడ్డాం.. ఫస్ట్‌కాపీ చూశాక అన్నీ మర్చిపోయాం.. డ్రిల్ అనేది ఒక ఆయుధం.. హత్యలుచేసే మనస్తత్వం ఉన్నవారు ఒక్కోసారి స్పెసిఫిక్‌గా కొన్ని ఆయు ధాలను వాడతారు. అలాగే ఈసినిమాలో హంతకుడు కూడ డ్రిల్లింగ్ మిషన్‌ను వాడి అందరినీ చంపుతుంటాడు.. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచటం కోసం డ్రిల్ అని పెట్టాం.. ఈ సినిమా అందరికీ నచ్చేలా ఉంటుంది.. ఇలాంటి క్రైమ్ థ్రిల్లర్ సినిమాకు కెమెరా చాలా కీలకం. మా సంగీత దర్శకుడు డిఎస్ఎస్‌కె అటు సాంగ్స్ పరంగా, ఇటు సిట్యువేషన్ పరంగా బ్యాగ్రౌండ్ పరంగా అద్భుతమైన సంగీతం అందించారు.. ఈనెల 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదలచేస్తున్నాం. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం ఉంది.



# సీఎం జగన్ పనైపోయిందని వైకాపా ఎమ్మెల్యేలే అంటున్నారు





నరసన్నపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

సీఎం జగన్ పనైపోయిందని వైకాపా ఎమ్మెల్యే అంటున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా నరసన్నపేట బహిరంగసభలో సోమవారం నారా లోకేష్ శంఖారావం పూరించారు. ఆద్యంతం తెలుగు తమ్ముళ్లలో ఉత్సాహం నింపే రీతిలో ప్రసంగాన్ని కొనసాగించారు. రాష్ట్రంలో 25 మంది ఎంపీలను గెలిపిస్తే ప్రత్యేక హోదా తీసుకు వస్తామన్న జగన్ 31 మంది ఎంపీలు ఉన్నా ఏం చేశారని, తనపై ఉన్న కేసుల మాఫీ కోసం కేంద్రం ముందు మెడలు వంచారని ఆరోపించారు. జగన్‌రెడ్డికి వైకాపా ఎంపీలే ముఖం చాటేస్తున్నారన్నారు. జగన్ ఢిల్లీ వెళితే 31 మందిలో ఆరుగురు మాత్రమే ఆయన వెంట వెళ్లారని, వారంతా బైబై జగన్ అని చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పి ఉద్యోగులను మాయ చేసి జిపిఎస్ తెచ్చిన ఘనుడు జగన్ అని అందుకు ఉద్యోగులు కూడా బైబై జగన్ అంటున్నారన్నారు. జగన్ ఇప్పుడు రాష్ట్రంలో కొత్త పథకం తెచ్చారని, ఆ పథకంపేరు ఎమ్మెల్యేల ట్రాన్స్‌ఫర్ అన్నారు. బాబాయ్‌ని చంపింది ఎవరు? పిన్ని తాళిబొట్టు తెంపింది ఎవరు? ఇది జగనాసుర రక్తచరిత్ర కాదా అని లోకేష్ ప్రశ్నించారు. జగన్ తాగేది ప్రజల రక్తమని, మద్యం క్వార్టర్ బాటిల్‌పై రూ.25లు జెట్యాక్స్ కట్టించుకుంటున్నారని, ఇది నేరుగా జగన్ జేబులోకి వెళ్తుందని నారా లోకేష్ విమర్శించారు. మద్యం ద్వారా ఏడాదికి 9వేల కోట్లు చొప్పున ఐదేళ్లలో 45 వేల కోట్లు మింగేసిన ఘనుడు జగనేనన్నారు. అవకాశమిస్తే గాలిపైన కూడా పన్ను వేసేవ్యక్తి జగన్‌రెడ్డి అని లోకేష్ విమర్శించారు. తాను 3,132 కిలోమీటర్లు పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్నానని, రానున్నది టీడీపీ, జనసేన ప్రభుత్వమే అన్నారు. వచ్చే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు, ఉద్యోగాలు వచ్చే వరకు నిరుద్యోగులకు 3వేలు రూపాయలు నిరుద్యోగ భృతి, 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు 1500 ఇస్తామని, ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం, ఇంటిలో ఎంత మంది పాఠశాలలకు వెళితే అంత మంది పిల్లలకు ఏడాదికి రూ.15వేలు ఇస్తామని లోకేష్ స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రలో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటుందన్నారు. ధర్మాన కృష్ణదాస్‌ను నరసన్నపేట ప్రజలు గెలిపిస్తే ఆధర్మంగా వ్యవహరిస్తున్నారని, అంగన్వాడీ పోస్టులు, షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులుకూడా అడ్డగోలుగా అమ్ముకుంటున్నారని అన్నారు. సొంత పార్టీ కార్యకర్తలపైనే తిరిగి కేసులు పెడుతున్నారని లోకేష్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు కబ్జా చేయాలనే ఆలోచన తప్ప ఏనాడు నియోజకవర్గం గురించి ఆలోచించలేదని, పట్టణంలో ఎర్రన్నాయుడు పేరుతో పార్కు నిర్మిస్తే జేసీబీ తీసుకెళ్లి కృష్ణదాస్ ధ్వంసం చేయించారని, టీడీపీ కార్యకర్తకు చెందిన వెంకటేశ్వరరావు షాపింగ్ కాంప్లెక్స్‌ను ఏకపక్షంగా తొలగించారన్నారు. గతంలో డిప్యూటీ సీఎంగా పని చేసిన కృష్ణదాస్ ఆ స్థాయిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారని లోకేష్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, జనసేన జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, నియోజకవర్గ సమన్వయకర్త మెండ ప్రవీణ్, టీడీపీ జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

## 'సైకో సీఎం జగన్‌ను ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధమయ్యారు'

### శ్రీకాకుళం శంఖారావంలో ఎంపీ రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త




రాబోయే కాలంలో టీడీపీ జనసేన విజయానికి నాంది పలుకుతూ యువనేత శంఖారావం ప్రారంభించారు. యువగళం మా ప్రాంతానికి వస్తుందని ఎంతో ఆశతో మేమంతా ఎదురు చూశాం. భీమిలిలో నిలిచిపోవడంతో నిరాశ చెందాం, మాట మీద నిలబడి ఈ రోజు మా నియోజకవర్గానికి వచ్చినందుకు లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. సైకో పాలనలో బాధితులుగా మారిన ప్రజలకు భరోసా ఇచ్చేందుకు యువనేత లోకేష్ పాదయాత్ర చేశారు. మరో రెండునెలల్లో రానున్న ఎన్నికల్లో సైకోల చర్యలను తిప్పి కొట్టేందుకు టీడీపీ జనసేన కార్యకర్తలు నడుం బిగించారు. పేరుకే శ్రీకాకుళం జిల్లా కేంద్రం. ఒక్క రోడ్డు కూడా నియోజకవర్గంలో సక్రమంగా లేదు, ఈ రోడ్లపై తిరిగితే నరకానికి వెళ్లడం ఖాయమన్నారు. స్థానికంగా ఉద్యోగావకాశాలు లేక ఇక్కడ యువత బాధ పడుతున్నారని, రాబోయే ప్రభుత్వంలో వలసలను నివారించడానికి ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ జోన్, సెజ్‌లు ఏర్పాటు చేయాలి. ఐదేళ్లయినా ఇక్కడ స్టేడియంలో ఒక్క ఇటుక వేయలేదు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను గాలికొదిలేశారు. రానున్న కాలంలో శ్రీకాకుళం జిల్లా రూపురేఖలు మార్చడానికి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని అన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తేనే అదంతా సాధ్యమవుతుందని, పసుపు కండువా సత్తా ఏమిటో వైసీపీ సైకోలకు తెలియజేయాలని, జనసేన సోదరులను కూడా కలుపుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలకు కేడర్‌ను సిద్ధం చేసేందుకే లోకేషన్న శంఖారావం యాత్రం ప్రారంభించారన్నారు. రెడ్‌బుక్‌లో పేర్లున్న అధికారులకు శిక్ష తప్పదు. దీంతోపాటు గ్రీన్‌బుక్ కూడా లోకేషన్న వద్ద ఉంది. కార్యకర్తలంతా ఐకమత్యంతో ముందుకు సాగి టీడీపీ జనసేన ప్రభుత్వం ఏర్పాటుకు కృషిచేయాలి. మీ బిడ్డని అని చెబుతూ మన ఆస్తులు కొట్టేయడానికి ప్లాన్ చేశారని తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. జగన్‌కు దొంగ బుద్ధి పోదు పది రూపాయలు ఇచ్చి వంద లాగేసుకుంటున్నారని అన్నారు. మద్య నిషేదం చేస్తానని చెప్పి ఓట్లు వేయించుకున్న వ్యక్తి ఈ రోజు మందుపై వేలకోట్లు దోచుకుంటున్నారు. చైతన్యవంతులైన ప్రజలు జగన్ దోపిడీని తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో ఇంటికి పంపాలని చెప్పారు. జగన్ లాంటి నాయకులు భవిష్యత్తులో రాష్ట్రంలో అడుగు పెట్టాలంటే భయపడేలా రాబోయే ఎన్నికల్లో ప్రజల తీర్పు ఉండాలి. ఒక బండికి ఉండే రెండు చక్రాల మాదిరిగా టీడీపీ జనసేన కార్యకర్తలు పని చేయాలి.

# తాడేపల్లి గేట్లు బద్దలు కొడదాం : నారా లోకేష్










శ్రీకాకుళం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర అంటే విప్లవం, తాడేపల్లి కొంప బద్దలయ్యే రోజు దగ్గర్లోనే ఉంది. సిక్కోలు సింహాల్లా ఇక్కడ జనం కనిపిస్తున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ అన్నారు. అరసవిల్లి, సూర్యదేవాలయం ఉన్న పుణ్యభూమి ఈ శ్రీకాకుళం భూమి. ఇంత పవిత్రమైన భూమిపై ఇక్కడ నేను మాట్లాడడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఎన్నికల ముందు కోడి కత్తి డ్రామా ఆడి మనపై నెట్టారు. వివేకానంద రెడ్డి హత్య చేయించి మనపై నెట్టారు. వివేకానంద హత్య కేసులో వైఎస్ అవినాష్ నిందితుడిగా ఉన్నాడు. రేపో మాపో జగన్‌పేరు కూడా చార్జిషీటులోకి రాబోతుంది. రెండు నెలలు ఓపిక పట్టండి, టీడీపీ జనసేన ప్రభుత్వం వచ్చాక ఇసుక ధరలు తగ్గిస్తామని అన్నారు. జగన్‌రెడ్డి కటింగ్, ఫిటింగ్ మాస్టర్. బ్లూ బటన్‌తో రూ.10లు ఇచ్చి రెడ్ బటన్‌తో వంద నొక్కేస్తున్నారని అన్నారు. కరెంట్ చార్జీలు 9సార్లు పెంచారని, బస్ చార్జీలు 3సార్లు పెంచారు. చెత్తపైనా పన్ను వేశారు. రేపు పీల్చే గాలిపైనా పన్ను వేస్తారు. ఏపీకి సంక్షేమం పరిచయం చేసిన వ్యక్తి స్వర్గీయ అన్న ఎన్టీఆర్. కేజీ రూ.2లకే బియ్యం అందించారని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని తెలిపారు. చంద్రబాబు ఉచితంగా దీపం కనెక్షన్లు ఇచ్చారని, డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారని, చంద్రన్న బీమా, అన్న క్యాంటీన్లు, పెళ్లికానుక, విదేశీ విద్య వంటి వంద కార్యక్రమాలు తీసుకు వచ్చారని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇస్తామని అప్పటి వరకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామని తెలిపారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం కల్పిస్తామని అన్నారు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మంది పాఠశాలలకు వెళ్లే పిల్లలకు ఏడాదికి 15వేలు ఇస్తామని, రైతులకు ఏడాదికి రూ.20వేలు ఆర్థికసాయం చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్ మూడు రాజధానులతో మూడు ముక్కలాట ఆడుతున్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. కనీసం ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని అన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, రోడ్లు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, ఉద్దానంలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటుచేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. మేం ఏం అభివృద్ధి చేశామో వైట్ పేపర్ రిలీజ్ చేస్తాం. మీరు రిలీజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారా? టైం, డేట్ చెప్పండి బహిరంగంగా చర్చకు సిద్ధం అన్నారు. మేం ఎమ్మెల్యేగా ఉంటేనే ఇన్ని చేశాం. మరి మంత్రి ఉంటే నియోజకవర్గ రూపురేఖలు మారాలి కదా కనీసం రోడ్లుపై గుంతలు పూడ్చలేదు. 2024లో టీడీపీని గెలిపిస్తే అనంతలో కియా మాదిరిగా ఇక్కడ పరిశ్రమలు తీసుకువస్తాం. చట్టాలు ఉల్లంఘించిన వారి పేర్లు రెడ్ బుక్‌లో రాశాం. దీనికి డిమాండ్ బాగా పెరిగిపోయింది. దీనిపై కేసు కూడా పెట్టారు. నాన్ బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేయాలన్నారు. మా తాత, మానాన్న గారిలా మంచిపేరు వస్తుందో లేదో నాకు తెలియదు, చెడ్డపేరైతే తీసుకురానని అన్నారు. సూపర్ సిక్స్ కిట్లును క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లు ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి. వైకాపాకు వాలంటీర్లు ఉంటే టీడీపీకి 60లక్షల మంది కార్యకర్తలు ఉన్నారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో పవన్ వస్తున్నప్పుడు రాష్ట్రానికి కూడా రానివ్వలేదు. బోర్డర్‌లో 3 గంటలు సేపు నిలిపి వేస్తే అక్కడే పడుకున్నారు. ఫ్లైట్‌కు పర్మిషన్ కూడా ఇవ్వలేదు. టీడీపీ–జనసేన మధ్య చిచ్చు పెట్టడానికి వైకాపా పేటిఎం బ్యాచ్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సైకో పోవాలి, టీడీపీ–జనసేన ప్రభుత్వం రావాలి, సొండి కులస్తులను ఓబీసీలో చేర్చాలని నాకు అర్జీ ఇచ్చారు. ఓబిసి విషయం కేంద్రంతో పోరాడాలి. ఎంపీని గెలిపించాలి. మనం అనుకున్న ప్రభుత్వమే కేంద్రంలో వస్తుంది. టీడీపీ పోరాడుతుంది.

## దోపిడీ సర్కారు గద్దె దిగడం ఖాయం

### ఆముదాలవలస శంఖారావంలో లోకేష్



ఆముదాలవలస, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ప్రజలను దోపిడీ చేయడమే పాలనగా మార్చుకున్న జగన్ సర్కారు గద్దె దిగడం ఖాయమని, ఈ విషయాన్ని వైకాపా ఎమ్మెల్యే చెబుతున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. సోమవారం ఆముదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు కూన రవికుమార్ అధ్యక్షతన జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ అధికారం ఇస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తామన్న జగన్ చివరికి కేంద్రం ముందు సాగిలపడ్డారని విమర్శించారు. మద్య నిషేదం అమలు చేస్తామని చెప్పిన పెద్ద మనిషి ఇప్పుడు ప్రతి క్వార్టర్‌పై రూ.25 జె ట్యాక్స్ వసూలు చేసి తన జేబులో వేసుకుంటున్నారని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్, డ్రిప్ ఇరిగేషన్, చంద్రన్న బీమా వంటి వంద సంక్షేమ కార్యక్రమాలను జగన్‌రెడ్డి రద్దు చేశారని విమర్శించారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలు భవిష్యత్తుకు భరోసా గురించి వివరించారు. ఉత్తరాంధ్రకు జగన్ శనిలా దాపురించారని మూడు రాజధానుల పేరుతో విశాఖను నాశనం చేశారని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు కబ్జా చేయాలనే ఆలోచన తప్ప ఏనాడు నియోజకవర్గం గురించి ఆలోచించలేదన్నారు. ఎక్కువ మంది ఎంపీలను ఢిల్లీలో తాకట్టు పెట్టి కేసులు మాఫీ చేసుకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్యేలను పక్క నియోజకవర్గాలకు ట్రాన్స్‌ఫర్ చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత 9సార్లు కరెంట్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు ఇంటిపన్ను, చెత్తపన్ను వేసిన జగన్‌ను రానున్న ఎన్నికల్లో గద్దె దింపాలని అన్నారు. తెలుగుదేశం అప్పట్లో పెట్టిన 100 సంక్షేమ పథకాలను కట్‌చేసిన ఘనత జగన్‌దేనని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు అన్నం తింటుంటే ముఖ్యమంత్రి జగన్ ఇసుక తింటున్నారని, ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్ అని అన్నారు. నియోజకవర్గంలో డమాబుసుల సీతారాం గెలిపించి ప్రజలు పెద్ద తప్పు చేశారని అన్నారు. ఆయన శాసనసభాపతి అయిన తర్వాత ఆస్తులు పెంచుకోవడానికే తప్పా నియోజకవర్గ అభివృద్ధి పట్టడం లేదు. శాసనసభాపతి కుటుంబం మొత్తం ఉద్యోగాలు, అంగన్వాడీలు, షిఫ్ట్ ఆపరేటర్లు, పలుపాఠశాల్లో ఉన్న ఖాళీ పోస్టులను వైకాపా కార్యకర్తలకు కాకుండా ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వాళ్లకి ఇచ్చి తమ ఆస్తులు కూడబెట్టారని అన్నారు. సీతారాం అతని కుమారుడు ఇసుక మాఫియా, భూదందాలు, సెటిల్‌మెంట్లు తప్పా ఈ పనికో రేటు పెట్టుకుని దోచుకుంటున్నారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వారిమీద ఎంక్వైరీ కమిషన్ వేస్తానని అన్నారు. అదే విధంగా టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వైకాపా కార్యకర్తలను, అధికారులను విడిచిపెట్టేది లేదన్నారు. అంతకు ముందు టీడీపీ జిల్లాపార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జనసేన నియోజకవర్గం నాయకుడు పేడాడ రామ్మోహన్‌రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, పిసిని చంద్రమోహన్, బూర్జ, సరుబుజ్జిలి, నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులపై సోషల్ ఆడిట్

సంతకవిటి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలో టెక్నికల్ అసిస్టెంట్లకి, ఫీల్డ్ అసిస్టెంట్లకి 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి 31 వరకు దాదాపు 13.40 కోట్లు ఉపాధిహామీ పనులు నిర్వహించడం జరిగింది. పనులు సక్రమంగా జరిగాయా లేక అవకతవకలు జరిగాయా ఉపాధి కూలీలకు పనికి తగ్గ వేతనం అందించడం జరిగిందా, ఏమైనా లోపాలు ఉన్నాయా దానిపై సోషల్ ఆడిట్ జరుగుతుంది. కాబట్టి పనికి సంబంధించిన అన్ని రికార్డులు, మస్టర్ సీట్లు ఉండాలని ఎంపీడీఓ చెప్పడం జరిగింది. మస్టర్లు వెరిఫికేషన్ చేయడం జరుగుతుందని అలాగే చెరువుపై చేసే పని క్వాంటిటీ సరిపోయిందో లేదో చెక్ చేయడం జరుగుతుందని సూచించారు. పంచాయతీల్లోవచ్చిన వారికి గౌరవించి ఆడిట్ సక్రమంగా జరిగేటట్లు చూడాలని చెప్పడం జరిగింది. శాఖలను కోఆర్డినేట్ చేస్తూ అందరికీ తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌పి నరేంద్ర ప్రసాద్, ఎపిఓ, ఎఓ రఘునాథ్ ఆచారి, ఏఈపిఆర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ ఆఫీసర్లు హాజరయ్యారు.

## వైకాపాను వీడి తెదేపాలోకి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలోని పలు పంచాయతీలకు చెందిన వైకాపా కార్యకర్తలు టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో తెదేపాలో చేరారు. ఈ మేరకు తాళ్లవలస నుంచి దాసరి వాసు, లింగూరు పంచాయతీ నుంచి బొంగు అప్పారావు, బింగి సత్యం, పరపటి దానయ్య, జీరు సత్యం, మోస గురుమూర్తి, గిన్ని శ్రీరాములు, మోస శ్రీరాములు, అలాగే ఉమిలాడ నుంచి డి.దుర్గారావు, డి.లక్ష్మి, కె.లక్ష్మణ, డి.లక్ష్మణ, దానేషు, ఎల్.మాధవరావు, ఎం.లక్ష్మినారాయణ, కె.రాంబాబు, డి.చిన్నారావు, ఈ.శంకర్, ఈ.రాహుల్, బి.కాళిదాసు, సిహెచ్.లక్ష్మణరావు, ఎం.అప్పలస్వామి, ఎస్.కేశవరావు, సుమారు 27 కుటుంబాలు పార్టీలో చేరాయి. వీరితో పాటు మండల పార్టీ అధ్యక్షులు జీరు భీమారావు, ఆయా పంచాయతీల టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నవారిలో ఉన్నారు. వీరందరికి పార్టీ కండువా వేసి అచ్చెన్నాయుడు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## నరసన్నపేటలో కదం తొక్కిన టీడీపీ సేనలు

### లోకేష్ పూరించిన శంఖారావం... ఆకట్టుకున్న ఎంపీ ప్రసంగం

నరసన్నపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



నరసన్నపేట శంఖారావం సభలో శ్రీకాకుళం ఎంపి రామ్మోహన్‌నాయుడు ప్రసంగిస్తూ కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే నరసన్నపేటలో పసుపు జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ప్రతి కార్యకర్తకు భరోసా ఇచ్చేందుకు శంఖారావం సభతో యువనేత లోకేష్ మన ముందుకు వచ్చారు. శంఖారావంతో రాష్ట్రానికి పట్టిన తుప్పు, పీడ, శని వదిలివాలి. టీడీపీ–జనసేన కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. యువనేత నారా లోకేష్ ప్రసంగిస్తూ ఎత్తిన జెండా దించకుండా కాపు కాస్తున్న పసుపు సైన్యానికి నా నమస్కారాలు తెలుపుతూ ఉత్తరాంధ్ర అంటే విప్లవం, శ్రీకాకుళం అంటే సింహం, మీరంతా సింహాల్లా కన్పిస్తున్నారన్నారు. రెండు నెలల్లో తాడేపల్లి గేట్లు పగలగొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అర్థమవుతుందని అన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేయాలని ఇది తెలుగుదేశం ప్రభుత్వమే అని అన్నారు. ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంను నాయకుల వైఫల్యాలను దుయ్యబట్టారు. తెదేపాను అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ జాతర





నరసన్నపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

నరసన్నపేట మండలం నడగాం గ్రామంలో రూ.21.80 లక్షలతో నూతనంగా నిర్మాణం చేపట్టిన రైతుభరోసా కేంద్రం మరియు రూ.40లక్షలు నిధులతో నిర్మాణం చేపట్టిన సచివాలయం భవనం ప్రారంభించారు. మరియు అలాగే జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా 98.10 ఇంటింటి కొళాయిలకు శంకుస్థాపన, శివరాంపురం గ్రామంలో రూ.24.59 జలజీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటి కొళాయి పథకాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్తా, పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి, ఉపాధ్యక్షులు బగ్గు రమణయ్య, అటవీశాఖ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, నరసన్నపేట మేజర్‌పంచాయతీ సర్పంచ్ బురెల్ల శంకర్‌తో పాటు స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

13-2pg10exHJR.qxd:13-2pg10exHJR.qxd 1/1/02 6:04 AM Page 1





## షెమార్‌జోసెఫ్‌ను వరించిన ఐపిఎల్ ఛాన్స్!

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ సిరీస్‌లో అంచనాలకు మించి రాణిస్తున్న షెమారుజోసెఫ్‌పై ఐపిఎల్‌ఫ్రాంచైజీల ఫోకస్ పెరిగింది. మిస్ అయిందని భావిస్తున్న ఆతడికి ఐపిఎల్ ఛాన్స్ హటాత్తుగా రావడంతో ఆతడి ఆటతీరుపై అందరికీ ఆసక్తిపెరిగింది. విండీస్ గబ్బాలో జరిగిన రెండో టెస్టులో ఆ జట్టు విశేష విజయం సాధించడం వెనుక షెమారు జోసెఫ్ కీలకం అయ్యాడు. ఆసీస్ పతనాన్ని షెమార్‌జోసెఫ్ శాసించాడు. ముందురోజు బ్యాటింగ్‌లో స్టార్క్ వేసిన యార్కర్ బలంగా తాకి బొటనవేలు విరిగినా చివరిరోజు బౌలింగ్‌కు వచ్చి ఏడు వికెట్లప్రదర్శనతో విండీస్‌ను గెలిపించాడు. దీనితో ఆతడిపేరుప్రపంచ క్రికెట్‌లో మారుమోగింది. 28 ఏళ్ల విరామం తర్వాత ఆస్ట్రేలియాలో వెస్టిండీస్ ఓటెస్టుమ్యాచ్ నెగ్గడంతో ఆదేశ దిగ్గజాలు భావోద్వేగానికి గురయ్యాయి. షెమార్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. స్టీవ్ వా అయితే టెస్టుక్రికెట్‌ను రక్షించేందుకు వచ్చిన సేవియర్ అంటూ షెమార్‌ను కొనియాడాడు. గయానా దీవుఏలన్లని మారుమూలగ్రామంలోపుట్టిన షమార్ 2018 ముందువరకూ ఆగ్రామానికిఫోన్లు ఇంటర్నెట్‌కూడా లేదు. చిన్నతనంలో మొద్దులు నరికేపనికివెళ్లేవాడు. సెక్యూరిటీ గార్డుగా, నిర్మాణకంపెనీ సూపర్‌వైజర్‌గాచేస్తూనే క్రికెట్‌సాధనచేసాడు. రొమారియో షెపర్‌నడ ఆతడి ట్యాలెంట్‌చూసి జట్టుకు రిఫర్‌చేసాడు. దేశవాళీక్రికెట్‌లోకి వచ్చిన షమార్ వేగంగా ఎదిగాడు. విండీస్ జాతీయ జట్టులోకి వచ్చేసాడు. ఇపుడు ఎల్ఎస్జీ జట్టు ఆతడికి ఛాన్స్ ఇచ్చింది. తొలిసీజన్‌కోసం ఆతడికి మూడుకోట్లతో ఒప్పందంచేసుకుంది.

## ఆట: టీమిండియాకు రాజ్‌కోట్‌లో రాజభోగాలు



**రాజ్‌కోట్:** టీమిండియా ఇంగ్లండ్‌మధ్య మూడో టెస్టుమ్యాచ్ గుజరాత లోని రాజ్‌కోట్‌లో జరుగుతున్నందున సౌరాష్ట్ర క్రికెట్‌స్టేడియం కిటకిట లాడుతుందని అభిమానులు ధీమాగా ఉన్నారు. ఇప్పటికే ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు జట్లు సమంగా ఉన్నాయి. ఈనెల 15నుంచి టీమిండియా ఇంగ్లండ్ మధ్య మొదలుకానున్న మూడో టెస్టు ఇరుజట్లకు ప్రతిష్టాత్మకంగా మారింది. సిరీస్‌లో మరో ముందడుగువేయాలంటే ఈమ్యాచ్‌లో తప్పక గెలవాలని రోహిత్‌సేన స్టోక్స్‌బృందం పట్టుదలగా ఉన్నాయి. ఇప్పటికే పలువురు ఆటగాళ్లరాజ్‌కోట్‌కు చేరారు. క్రికెటర్లు బసచేసిన సయాజీ హోటల్‌లో వారికోసం ప్రత్యే కంగా తయారుచేయిస్తున్న వంటకాలకు సంబం ధించిన వివరాలు నెట్‌లో వైరల్ అవుతున్నాయి. క్రికెటర్ల మెనులో సాంప్రదాయ వంటకాలు ఫఫ్డా, జిలేబి, ఖాక్రా,గతియా, తెప్లా, ఖమన్‌లతోపాటు కతియావాడి భోజనంలోభాగంగా దహీ తికరీ, వఘేరెలా రోట్లో(పెరుగు వెల్లుల్లి కలిపి బజ్రా రోటీని ఫ్రైచేస్తారు) వంటి వాటినిచేర్చారు. సయాజీ హోటల్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్‌వర్మ, వికెట్‌కీపర్‌బ్యాటర్ కెఎల్‌రాహుల్ బసకోసం ప్రత్యేకంగా రాయల్‌సూట్లు కేటాయిం చినట్లు తెలుస్తోంది. ఇతర క్రికెటర్లకు కూడా అధునాతన వసతులున్న గదులు కేటాయించారు. ఇంగ్లండ్‌తో మిగిలిన మూడు టెస్టులకు బిసిసిఐ ఇటీవలే జట్టునుప్రకటించింది.





## సీఎస్కేకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఖత్రినా!

**చెన్నై:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్ ఫ్రాంచైజీ చెన్నై సూపర్‌కింగ్స్‌కు బాలివుడ్ బ్యూటీ ఖత్రినాఖైఫ్ ప్రచారకర్తగా వ్యవహరించనున్నది. ఇప్పటికే ఎతిహాద్ ఎయిర్‌వేస్‌తో చెన్నై తమ యజెర్సీ స్పాన్సర్‌షిప్ ఒప్పందంచేసుకోగా అదే ఎతిహాద్ ఎయిర్‌వేస్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న కైఫ్ సీఎస్కేకు సైతం ప్రచారం నిర్వహించనున్నది. అయితే ఈ అంశాన్ని సిఎస్కే మేనేజ్‌మెంట్ ధృవీకరించాల్సి ఉంది. ధూమ్ టైగర్ జిందాహై, బాంగ్ బాంగ్ సింగ్ ఈజ్ కింగ్ వంటిసినిమాలతో పాపులర్ అయిన కత్రినా బాలివుడ్ హీరో ఉరిఫేమ్ విక్కీకౌశల్‌ను 2021లో పెళ్లిచేసుకుంది. కాగా ఐపిఎల్ 17వ సీజన్‌ను మార్చి 23నప్రారంభించేందుకు బిసిసిఐ సన్నాహకాలుచేస్తోంది. ఈసారి ,చెన్నై డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది అహ్మదాబాద్‌లోజరిగిన ఫైనల్‌లో ధోనీ సేన గుజరాత్ టైటాన్స్‌పై ఐదు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఐదోసారి ఛాంపియన్‌గా అవతరించి ముంబయి ఇండియన్స్ రికార్డును సమంచేసింది. చెన్నైకు రికార్డుట్రోఫీలు అందించిన కెప్టెన్ మహేంద్రసింగ్‌దోనీ కెరీర్‌లో చివరిసీజన్‌కు సిద్ధమవుతున్నాడు. 41 ఏళ్ల ధోనీ 2024 ఎడిషన్‌తో ఐపిఎల్‌కు గుడ్‌బై చెపుతాడన్న వార్తలు పెరిగాయి.

## పిడుగుపాటుకు మైదానంలోనే ఫుట్‌బాలర్ మృతి



**జకార్తా:** మైదానంలో ఫుట్‌బాల్ ఆడు తున్న క్రీడాకారుడిపై హటాత్తుగా పిడుగు పడటంతో అక్కడికక్కడే చనిపోయాడు. ఇండోనేసియాలోని ఎఫ్‌బిఐ సబంగ, బాడుంగ్‌ఫుట్‌బాల్ క్లబ్‌జట్లమధ్య ఇటీవలే ఫ్రెండ్లీమ్యాచ్ ఝరిగింది. గోల్ కొట్టేం దుకు ఇరుజట్ల ఆటగాళ్లు తీవ్రంగా ప్రయ త్నిస్తున్నారు. పోటాపోటీగా ఎటాక్‌చేస్తు న్నారు. ఈ క్రమంలోనేమైదానంలో ఉన్న సబంగ్ ఆటగాడిపై పిడుగు పడింది. దీనితో అప్పటివరకూ ఉత్సాహంగా మైదానంలో కదిలిన సదరు ఆటగాడు అచేతనంగా పడిపోయాడు. ఇది గమనించిన తోటిప్లేయర్లు ఆతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే సదరు ఫుట్‌బాలర్ ప్రాణాలు కోల్పోయాడని వైద్యులు తెలిపారు. ఈప్రమాదానికిసంబంధించిన విడియో ఫుటేజిలు నెట్టింట వైరల్ అయ్యాయి. బాధాకరమైన వీడియో అంటూ పలువురు నెటిజన్లు సంతాపం తెలిపారు

## వికెట్‌కీపర్ భరత్‌ఔట్.. ధృవ్‌జురైల్‌కు ఛాన్స్

**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో తెలుగు కుర్రాడు శ్రీకర్‌భరత్ పేలవమైన ఫామ్‌తో నిరాశపరుస్తున్నాడు. రిషబ్ పంత్ లోటును భర్తీచేయలేక విమర్శలు ఎదుర్కొం టున్నాడు. దక్షిణాఫ్రికా పరనయటనలో భారీ స్కోరుచేయని



భరత్ సొంతగడ్డపైక ఊడా తేలిపోతున్నాడు. దాంతో ఆతడిపై వేటువేసేందుకు సిద్ధం అవుతున్నారు. సిరీస్‌లో కీలకమైన రాజ్‌కోట్ టెస్టులో భరత్‌స్థానంలో యంగ్‌స్టర్ ధ్రువ్‌జురైల్‌ను ఆడిస్తారన్న వాదన ఉంది. ఈ సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ లయన్స్‌పై 116 పరుగులుతో చెలరేగిన భరత్‌సీనియర్‌జట్టుపై మాత్రం చతికిలపడుతున్నాడు. అదే ధ్రువ్‌జుఏరైల్‌మాత్రం పరుగులు వరదపారిస్తున్నాడు. ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లో 15 మానయచ్‌ల్లో 790 పరుగులు చేసాడు. దాంతో మూడో టెస్టులో జురెల్‌కు ఛాన్స్ ఇవ్వాలనికెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్‌రాహుల్‌ద్రవిడ్‌లు భావిస్తున్నట్లు బిసిసిఐ వర్గాలుచెపుతునానయి. 15న రాజ్‌కోట్‌లోమూడో టెస్టుజరగనుంది. సిరీస్‌లో సమంగా ఉన్న రెండు జట్లు ఈమ్యాచ్ ప్రతిష్టాత్మకంగా తీసుకోనున్నా యి. రెగ్యులర్‌కీపర్ రిషబ్‌పంత్ గాయపడటంతో భరత్‌కు బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆడేఛాన్స్‌వచ్చింది. అయితే ఆరు ఇన్నింగ్స్‌లో 101 పరుగులుమాత్రమే చేసినా వికెట్‌కీపింగ్‌తో ఆకట్టుకున్నాడు. కానీ ప్రపంచ టెస్టు ఛాంపియ న్‌షిప్ ఫైనల్‌లో ఐదు, 23 పరుగులతో నిరాశపరిచాడు. ఉప్పల్‌టెస్టులో 41 పరుగులుచేసినా వైజాగ్ టెస్టులో విఫలం అయ్యాడు. ఏడు టెస్టులు ఆడినభరత్ 12 ఇన్నింగ్స్‌లో 221 పరుగులుచేసాడు.



## రోడ్డుప్రమాదంలో స్టార్ అథ్లెట్ మృతి

**నైరోబి:** కెన్యాకు చెందిన మారథాన్ స్టార్ అథ్లెట్ కెల్విన్ కిప్టమ్ రోడ్డుప్రమాదంలో మృతిచెందాడు. ఆతడితోపాటు కోచ్ గెర్వైస్ హకిజిమానాకూడా ప్రాణాలు వదిలాడు. 24 ఏళ్ల కెల్విన్ కెన్యాలోని కప్తగట్‌నుంచి ఎల్డొరెట్‌కు కారులో బయలుదేరాడు. ఆతడుప ప్రయాణిస్తున్న వాహనంలో మొత్తం ముగ్గురున్నారు. అందులో ఇద్దరు సంఘటనా స్థలంలోనే మృతిచెందారు. మరొక మహిళాప్రయాణీకురాలు తీవ్రంగా గాయపడ్డారు. ఆమెను సమీప ఆసుపత్రికి తరలించినట్లు పోలీస్‌కమాండర్ పీటర్‌ములింగే తెలిపారు. ప్రమాదసమయంలో కిప్టమ్ స్వయంగా కారుడ్రైవింగ్‌చేస్తున్నట్లు తేలింది. అతివేగం కారణంగానే వాహనం అదుపుతప్పి బోల్తాకొట్టిందని ఆయన తెలిపాడు. గత ఏడాది అక్టోబరులోనే మారథాన్‌లో కెల్విన్‌ప్రపంచ రికారునడ సృష్టించాడు. షికాగోలో జరిగిన ఆ పోటీల్లో రెండుగంటల 35 సెకన్లతో వరల్డ్‌రికార్డు సాధించాడు. కెన్యాకే చెందిన ఎలియడ్ కిప్చోగే పేరిట ఉన్న రికార్డును 34 సెకన్లముందే అధిగమించాడు. మూడో పోటీలోనే ఈఘనత సాధించడం విశేషం. అప్పటికి ఆతడి వయసు 23 ఏళ్లే పారిస్ ఒలింపిక్స్‌లోను కెల్విన్ హాట్‌ఫేవరేట్. ఈలోపే ఆతడినిరోడ్డుప్రమాదం కబళించింది.

## పేటిఎం పేమెంట్స్ బ్యాంకు డైరెక్టర్ గుడ్‌బై

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్ నుంచి స్వతంత్ర డైరెక్టర్ మంజూ అగర్వాల్ రాజీనామా చేశారు. గతకొన్ని రోజులుగా వస్తున్న వార్తలను సోమవారం పేటిఎం బ్రాండ్ మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ ధ్రువీకరిం చింది. వ్యక్తిగత కారణాల వల్ల ఫిబ్రవరి 1 నుంచి ఆయన వైదొలిగినట్లు పేర్కొంది. అంతకుముందు ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో ఆయన బాధ్యతల నుంచి తప్పుకొన్నట్లు తెలి సింది. మరోవైపు నియంత్రణాపరమైన అంశాలు, నిబంధనలను కంపెనీ అమలు చేసేలా ఓ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు పేటిఎం శుక్రవారం వెల్లడించింది. దీంతో ఐసిఎఐ మాజీ అధ్యక్షుడు ఎం.ఎం.చితలే, ఆర్‌బిఐ ఎంపిక చేసిన బ్యాంకింగ్ కోడ్స్ అండ్ స్టాండర్డ్స్ బోర్డ్ గవర్నింగ్ కౌన్సిల్ మాజీ సభ్యుడు ఉంటారని తెలిపింది. బ్యాంకింగ్ నిపుణులు ఆర్.రామచంద్రన్ వంటి వారు కూడా సభ్యులుగా ఉంటారని వెల్లడించింది. పిపిబిఎల్‌పై ఆర్‌బిఐ ఆంక్షలు విధించిన విషయం విదితమే. 2024 ఫిబ్రవరి 29 నుంచి డిపాజిట్లను స్వీకరించొద్దని ఆదేశించింది.



వినియోగదార్ల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రు మెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ (ఎన్‌సిఎంసి) కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు కూడా చేయొద్దని తెలిపింది. పిపిబిఎల్ కార్యకలాపాలపై బయటి ఆడిటర్లు పూర్తిస్థాయిలో ఆడిట్ చేసిఇచ్చిన నివేదిక ఆధారంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. సంస్థ కొన్ని నిబంధనలు ఉల్లంఘించిందని, లోపాలు ఉన్నాయని ఆడిట్‌లో తేలినందునే సంస్థపై మరింతగా పర్యవేక్షణ చర్యలు చేపట్టాల్సి వస్తోందని వెల్లడించింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 12:** ఉదయం ఒడుదుడుల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు ముగింపు సమయానికి భారీగా నష్టపోయాయి. ఈ క్రమంలో కీలక సూచీలు నష్టాల బాట పట్టగా, ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకింగ్ షేర్లు భారీగానే క్షీణతను నమోదు చేశాయి. చివరికి సెన్సెక్స్ 523 పాయింట్లు క్షీణించి 71,072.49 పాయింట్ల వద్ద నిలవగా, మరో కీలక సూచీ నిఫ్టీ 166 పాయింట్ల ను కోల్పోయి 21,616 పాయింట్ల వద్ద నిలిచింది. ఒక దశలో 70,922.57 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 753 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 1213 పాయింట్లను కోల్పోయింది. ముఖ్యంగా



దేశీయ స్టాక్ మార్కెట్లలో ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకింగ్ షేర్లు సెన్సెక్స్, నిఫ్టీ సూచీలను కిందకు లాగాయి. ఎన్ఎస్ఇలో డాక్టర్ రెడ్డీస్, అపోలో హాస్పి టల్స్, దివీస్ ల్యాబ్, విప్రో, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, ఎల్‌టిఐఎమ్, బజాజ్ ఆటో, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, యుపిఎల్, బ్రిటానియా, అల్ట్రాటెక్ సిమెంట్స్ కంపెనీల షేర్లు లాభాల్లో టాప్ గెయినర్లుగా తమ ప్రయాణాన్ని కొనసాగించి ముగించాయి. ఇదే క్రమంలో కోల్ ఇండియా, హీరో మోటార్స్, బిపిసిఎల్, ఒఎన్‌జిసి, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, అదానీ పోర్ట్స్, ఐసిఐసిఐ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, అదానీ ఎంటర్ ప్రైజెస్, గ్రాసిమ్ ఇండియా, హిండాల్కో, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.7పైసలు పెరిగి 83 రూపాయలుగా ఉంది.

## శ్రీలంక, మారిషస్‌కూ యుపిఐ సేవలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** అంతర్జాతీయ ప్రయాణికుల సౌల భ్యం కోసం యుపిఐ సేవలను ప్రభుత్వం క్రమంగా విదేశాల్లోనూ ప్రారంభిస్తోంది. ఇటీవలే ఫ్రాన్స్‌లో మొదలైన వీటిని తాజాగా శ్రీలంక, మారిషస్‌కూ విస్తరించింది. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన వర్చువల్ సమావేశంలో మారిషస్ ప్రధాని ప్రవింద్‌కుమార్ జగన్నాథ్, శ్రీలంక అధ్య క్షుడు రణిల్ విక్రమ సింఘేతో కలిసి ప్రధానమంత్రి మోడీ పాల్గొన్నారు. మారిషస్ లో రూపే కార్డులను సైతం ప్రారంభించడంవిశేషం. శ్రీలకం, మారి షస్ ప్రజలతో భారత్‌కున్న ప్రత్యేక సంబంధాల దృష్ట్యా ప్రారంభిస్తున్న యుపిఐ సేవలు చాలా మందికి ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఎలాంటి అడ్డం కులులేని డిజి టల్ లావాదేవీలకు ఇది దోహదంచేస్తుందని పేర్కొంది. తద్వారా డిజిటల్ అనుసంధానం సైతం మెరుగవుతుం దని చెప్పింది. ఇకపై భారత్‌నుంచి శ్రీలంక, మారిషస్ కు వెళ్లేవారు యుపిఐతో చెల్లింపులు చేయొచ్చు. మారి షస్ నుంచి భారత్‌కు వచ్చేవాళ్లూ ఈ సేవలను ఉపయో గించు కోవచ్చు. త్వరలో మారి షస్ బ్యాంకులు రూపే కార్డులనూ జారీ చేయొచ్చు. వాటిని ఆ దేశంతో పాటు భారత్‌లోనూ ఉపయోగించుకునే వెసులుబాటు ఉంటుంది. ఫ్రాన్స్ లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌ను సందర్శించే పర్యాట కులు యుపిఐ ద్వారా రుసుము చెల్లించే సౌలభ్యా న్ని భారత్ ఫిబ్రవరి 2న ప్రారంభించింది. ఈ సంద ర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఫ్రాన్స్ మంత్రి ప్రిస్కా డెవెనో హాజరయ్యారు. యుపిఐని ప్రపంచ మంతటా వ్యాపింపచేయాలన్న మోడీ స్వప్నం సాకారమవుతోందని ఫ్రాన్స్‌లోని భారత రాయ బార కార్యాలయం 'ఎక్స్'లో పేర్కొంది. ఫ్రాన్స్‌తో పాటు ఐరోపాలోని మరిన్ని దేశాల్లోనూ పర్యాటక, రిటైల్ రంగాలకు ఈ చెల్లింపుల విధానాన్ని విస్తరించనున్నట్లు తెలిపింది.

## స్పైస్‌జెట్‌లో 15% ఉద్యోగుల తొలగింపు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయిన దేశీయ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ ఉద్యో గుల తొలగింపునకు సిద్ధమైంది. దాదా పు 1,350 మందిని తీసివేయనున్న ట్లు తెలిసింది. కంపెనీలో పనిచేస్తున్న సిబ్బందిలో ఇది 15శాతానికి సమానం. వ్యయ నియంత్రణలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. సిబ్బంది వేతనాలు భారంగా మారాయ ని, గత కొన్ని నెలలుగా వాటి చెల్లింపు ల్లోనూ ఆలస్యమవుతోందని తెలిసింది. జనవరి నెల వేతనం ఇప్పటికీ కొంత మందికి అందలేదని తెలుస్తోంది. ఉద్యో గుల తొలగింపుపై కంపెనీ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. స్పైస్‌జెట్‌లో ప్రస్తుతం 9వేల మంది పని చేస్తున్నారు. వీరిలో దాదాపు 10-15 శాతం మందిని తొలగించే యోచనలో కంపెనీ ఉన్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఓ అధికారి వెల్లడించారు. దీనిపై ఈ వారం జరగబోయే సమావేశంలో తుది నిర్ణయం తీసుకుం టారని తెలిపారు. ప్రస్తుతం సర్వీసుల్లో ఉన్న విమానాలతో పోలిస్తే సిబ్బంది సంఖ్య అదనంగా ఉందని చెప్పారు. వీరిని తొలగించడం వల్ల సంస్థకు యేటా రూ.100 కోట్ల వరకు ఆదా అవుతుందని అంచనా. ఉద్యోగుల తొలగిం పుల నిమిత్తం ఇప్పటికే ఆయా విభాగాలకు సమాచారం అందించిన స్పైస్‌జెట్ వారి వివరాలు తెప్పించుకుందని మరో అధికారి వెల్లడించారు. 'రీజినల్ కనెక్టి విటీ స్కీమ్ (ఆర్‌సిఎస్)' కింద ఉన్న కొన్ని మార్గాల్లో కంపెనీ సేవలను నిలిపివేసిందని, అక్కడ ఉన్న సిబ్బందిని బదిలా చేయడం సాధ్యం కావటం లేదని తెలిపారు. ప్రస్తుతం స్పైస్‌జెట్ 40 విమానాలను నడుపుతోంది. వీటిలో పదింటిని లీజు కింద తీసుకుంది. నిధులను పొదుపుగా వాడుకోవాలని, ఖర్చు లను తానే స్వయంగా పర్యవేక్షిస్తానని సంస్థ చైర్మన్, ఎండి అజయ్ సింగ్ గత నెల సీనియర్ అధికారులతో జరిపిన సమావేశం లో నొక్కి చెప్పారు. ఆర్థిక కష్టాలు, న్యాయ పరమైన చిక్కులు ఎదుర్కొంటున్న స్పైస్‌జెట్ నిధుల సమీకరణ పనిలో పడింది.



## ప్రధాన రంగాల్లో మెప్పించని పిఎల్ఐ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకం కింద ఇప్పటికే పలు రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. దేశీయ తయారీని ప్రోత్సహించేందుకు ప్రారంభించిన ఈ పథకం విజయవంతంగా కొనసాగుతున్న ప్పటికీ కీలక రంగాల్లో ఆశించిన స్థాయిలో ఉండట్లేదని తెలుస్తోంది. ప్రధాన రంగాల్లో పెట్టుబడులు గతేడాది స్థాయిలో రావట్లేదని తాజా నివేదిక తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో టెక్స్‌టైల్స్, ఐటి హార్డ్‌వేర్, స్పెషాలిటీ స్టీల్‌లో పెట్టుబడులు గణ నీయంగా తగ్గాయని ఇంటర్ మినిస్టీరియల్ ప్యానెల్ చేపట్టిన సమీక్షలో తేలింది. 2023-24 ముగిసేలోపు రూ.49,682కోట్ల పెట్టుబడులుపిఎల్ఐ పథకంకింద వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటివరకు అంటే మొదటి తొమ్మిది నెలలకాలంలో మొత్తం 14 రంగాల్లో రూ.30,695 కోట్లకుపైగా వచ్చాయి. ఇది మొత్తం లక్ష్యంలో 61.8 శాతానికి సమానం. పైన పేర్కొన్న మూడు రంగాలు కాకుండా వైద్య పరికరాలు, ఆటోమొబైల్, ఆటో విడిభాగాలు, ఎసిసి బ్యాటరీ లు, వైట్ గూడ్స్ వంటి ప్రధాన రంగాల్లో పిఎల్ఐ పథకం కింద పెట్టుబడులు నెమ్మదిస్తున్నాయి. మిగిలిన మొబైల్ ఫోన్, బల్క్‌డ్రగ్స్, ఫార్మా, టెలికం, డ్రోన్, ఫుడ్‌ప్రాసెసింగ్ వంటి రంగాల్లో మెరుగ్గాఉన్నాయి. ఈ రంగాల్లో పెట్టుబడులు, ఉత్పత్తి, అమ్మకాలు, ఉపాధిలక్ష్యాలు సరైన దిశలోనే కొనసాగుతున్నాయని నివే దిక పేర్కొంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడులు ప్రభుత్వం అంచనాలను మించి వచ్చినప్పటికీ, అన్ని రంగాల్లో ఈపురోగతి ఒకేలా లేదు.

## వాణిజ్యం

### అమెజాన్ షేర్లు అమ్మనున్న బెజోస్..

**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** అమెజాన్ సంస్థ ఎగ్జి క్యూటివ్ చైర్మన్ జెఫ్ బెజోస్ 1.2 కోట్ల అమె జాన్ షేర్లను విక్రయించారు. వీటి విలువ దాదాపు 2.04 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. ఈ విషయాన్ని ఆయన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించారు. ఈ మేరకు 7, 8 తేదీల్లోనే 1.19 కోట్ల షేర్లను బెజోస్ విక్రయిం చారు. 10 లక్షల నుంచి 32 లక్షల షేర్ల బ్లాకు లుగా వీటిని అమ్మినట్లు తెలిసింది. ఇంతటిలో బెజోస్ షేర్ల అమ్మకాలు అయిపోయినట్లు కాదని సమాచారం. మొత్తంగా 8.4 బిలియన్ డాలర్ల కు పైగా విలువైన 5 కోట్ల అమెజాన్ షేర్లను విక్రయించాలన్నది బెజోస్ ప్రతిపాదనగా తెలి సింది. 2021లో సిఇఒ బాధ్యతల నుంచి వైదొలగిన తర్వాత షేర్లను అమ్మడం ఇదే తొలిసారి. 2025 జనవరి నాటికి ఐదు కోట్ల షేర్లను విక్రయించనున్నట్లు గత యేడాది నవంబర్‌లోనే వెల్లడించారు. తాజా 1.2 కోట్ల షేర్లను బుధ, గురువారాల్లో విక్రయించినట్లు బెజోస్ వెల్లడించారు. 169.71-171.02 డాలర్ల మధ్య వివిధ ధరల వద్ద వీటిని అమ్మి నట్లు తెలిపారు. శుక్రవారం అమెజాన్ షేర్లు 174.45 వద్ద స్థిరపడింది. గత యేడాదిలో దీని విలువ 78శాతం పుంజుకుంది. 2023 ఫిబ్రవరి నాటికి బెజోస్‌కు కంపెనీలో 12.3



శాతం వాటాఉంది. ప్రణాళికలో భాగంగా ఐదు కోట్ల స్టాక్స్‌ను విక్రయించినా, ఇంకా ఆయన 11.8 శాతం వాటా కలిగి ఉంటారని అంచనా. తన నివాసాన్ని సియాటెల్ నుంచి మియామీకి మారుస్తున్నట్లు గత నవంబర్‌లో బెజోస్ వెల్ల డించారు. షేర్లు, బాండ్ల విక్రయం ద్వారా వచ్చిన లాభాలు 2,50,000 డాలర్లు దాటితే సియాటెల్‌లో ఏడు శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. తాజాగా మియామీకి మారడం వల్ల ఐదు కోట్ల షేర్ల విక్రయంపై ఆయనకు 600 మిలియన్ డాలర్ల పన్ను ఆదా అవుతుందని అంచనా. పర్యావరణ సమస్యలపై పోరాటానికి 2020లో 10 బిలియన్ డాలర్లతో బెజోస్ ఎర్త్ ఫండ్‌ను ఆయన ప్రారంభించారు. ఇళ్లులేని కుటుంబాలు, ప్రాథమిక పాఠశాలల కోసం 2018లో రెండు బిలియన్ డాలర్ల బెజోస్ డే వన్ ఫండ్‌ను ఏర్పాటు చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.